సాక్షి 24|7

వికారాబాద్

గురువారం 4-1-2018

స్వచ్ఛతపై సర్వే

మున్సిపాలిటీల్లో స్వచ్ఛ భారత్ కింద చేపడుతున్న కార్యక్రమాల ఆధారంగా ర్యాంకులు ఇచ్చేందుకు కేంద్రం నిర్ణయించింది. మెరుగైన ర్యాంకు సాధిస్తే కేంద్రం చేపట్టిన 'స్వచ్ఛ సర్వేక్షణ్ పథకం'లో చోటు కల్పిస్తారు. జనవరి 4వ తేదీ నుంచి దేశంలోని అన్ని మున్సిపాలిటీలను కేంద్ర బృందాలు పరిశీలించి ర్యాంకులివ్వనున్నాయి. తెలంగాణలో పర్యటించనున్న బృందం 73 మున్సిపాలిటీల్లో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించనుంది. -వికారాబాద్

వివరాలు 7లో ▶



ఆటాపాట అదుర్స్

రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యాన జిల్లాస్థాయి సాంస్కృతిక పోటీలు వికారాబాద్‌లోని అంబేడ్కర్ భవనంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే సంజీవరావు ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. అన్ని మండలాల నుంచి సుమారు 320 మంది కళాకారులు ఇందులో పాల్గొన్నారు. తెలంగాణ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రదర్శనలు అలరించాయి. 12 విభాగాల్లో సాంస్కృతిక పోటీలు నిర్వహించారు.

వివరాలు 9లో ▶

పింఛన్లు మేశిండ్రు రికార్డులు దాశిండ్రు

దివ్యాంగులు, విధివంచితులు, పండుటాకులకు పంపిణీ చేయాల్సిన పింఛన్లను మున్సిపల్ అధికారులు మింగేశారు. దీనిపై విచారణ చేసేందుకు వచ్చిన జిల్లా ఆడిట్ అధికారి.. లబ్ధిదారుల రికార్డులు ఇవ్వాలని స్థానిక అధికారులను కోరారు. అయితే ఆఫీసులో రికార్డులేవీ లేవని చెప్పడం సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచింది. తాండూరులో మూడేళ్ల క్రితం పెన్షన్లకు సంబంధించిన రూ.1.41 కోట్లు దుర్వినియోగం అయ్యాయి. ప్రస్తుతం కూడా 6,390 మంది లబ్ధిదారుల్లో 800 మంది వివరాలు లభించడం లేదు. దీంతో పట్టణంలో మరో భారీ అవినీతి వెలుగుచూడనుందని విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తోంది.



మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడుతున్న జిల్లా ఆడిట్ అధికారి రేవతి

తాండూరులో ఆసరా లబ్ధిదారుల ఫైళ్లు మాయం | మున్సిపల్ సిబ్బంది పని తీరుపై ఆడిట్ అధికారి అసహనం

తాండూరు: తాండూరు మున్సిపాలిటీలో పింఛన్లకు సంబంధించిన రికార్డులను అధికారులు మాయం చేశారు. ఆసరా పింఛన్ల పంపిణీలో మూడేళ్ల క్రితం ఇక్కడ కోట్ల రూపాయల అవినీతి జరిగింది. దీనికి బాధ్యులైన ఇద్దరు మున్సిపల్ అధికారులపై కేసు నమోదైంది. ఇప్పటికీ వీరు పరారీలో ఉన్నారు. పెన్షన్ల గోల్‌మాల్‌పై పూర్తి స్థాయిలో విచారణ చేసేందుకు రెండు నెలల క్రితం ఉన్నతాధికారులు తనిఖీ బృందాన్ని తాండూరు పంపించారు. అయితే స్థానిక మున్సిపల్ అధికారులు వీరికి సహకరించడం లేదు. పింఛన్ల పంపిణీకి సంబంధించిన రికార్డులు అప్పగించడం లేదు. దీంతో జిల్లా ఆడిట్ అధికారి రేవతి బుధవారం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. పింఛన్లకు సంబంధించిన రికార్డులు అప్పగించాలని కమిషనర్ భోగేశ్వర్లును కోరారు. దీనిపై స్పందించిన ఆయన రికార్డులు ఇవ్వాల్సిందిగా సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు. అయితే ఆఫీసులో

మిగతా 2వ పేజీలో ▶



చెక్కు అందజేస్తున్న డిప్యూటీ సీఎం మహమూద్‌అలీ, మహేందర్‌రెడ్డి

దళితులతో సమానంగా రిజర్వేషన్లకు కృషి

- మైనార్టీల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం
- 40 ఏళ్లలో సాధ్యంకాని అభివృద్ధిని మూడేళ్లలో చేసి చూపించాం
- డిప్యూటీ సీఎం మహమూద్‌అలీ

కొడంగల్: ఎస్సీ, ఎస్టీలతో సమానంగా ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడానికి కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం మహమూద్‌అలీ అన్నారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్‌లో ముస్లిం మతపెద్దలకు బుధవారం ఆయన నెలసరి వేతనాల చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమం టీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్, టీడీపీలు ముస్లింలను పట్టించుకోలేదన్నారు. 40 ఏళ్లలో సాధ్యం కాని అభివృద్ధిని

మిగతా 2వ పేజీలో ▶

నేను సైతం..

సామాజిక భద్రతలో పోలీసులు | సీసీ కెమెరాల ఏర్పాటుకు శ్రీకారం



కెమెరాల ఏర్పాటుకు చెక్కు అందజేస్తున్న ప్రైవేటు స్కూళ్ల నిర్వాహకులు

సామాజిక భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా ఆధునిక టెక్నాలజీని వినియోగించుకోవడానికి జిల్లా పోలీసు యంత్రాంగం శ్రీకారం చుట్టింది. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజలు, అసోసియేషన్లను ఇందులో భాగస్వాములను చేయాలని నిర్ణయించింది. ఎస్పీ అన్నపూర్ణ సూచనతో ఆశాఖ అధికారులు ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమానికి 'నేను సైతం' అని నామకరణం చేసి సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతల సాయం కోరుతున్నారు. – సాక్షి, వికారాబాద్

వివరాలు 2లో ▶

దళితులతో సమానంగా రిజర్వేషన్లకు కృషి

▶ మొదటి పేజీ తరువాయి

మూడేళ్లలో చేసి చూపించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. మైనార్టీ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ప్రత్యేక గురుకుల పాఠశాలలు ప్రారంభించనున్నట్లు చెప్పారు. షాదీముబారక్, మసీదుల పునరుద్ధరణ కార్యక్రమాలను ముమ్మరం చేసినట్లు వివరించారు. మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. 40 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నారన్నారు. కాంగ్రెస్ టీడీపీ, బీజేపీలను మైనార్టీలు తిరస్కరిస్తున్నారని స్పష్టంచేశారు. సీఎం కేసీఆర్ పాలన దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో ఉందని తెలిపారు. 24 గంటల విద్యుత్ సరఫరా, రుణమాఫీ పథకాలు రాష్ట్ర గౌరవాన్ని పెంచాయని వెల్లడించారు. ఆసరా పింఛన్లు, షాదీముబారక్, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయతో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తోందని తెలిపారు. రంజాన్ పండుగ రోజున ముస్లింలకు సరైన ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ రూ.15 కోట్లు మంజూరు చేశారని గుర్తుచేశారు. అనంతరం కొడంగల్‌లో రూ.25 లక్షలతో చేపట్టిన కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలోని 102 మంది ముస్లిం మత పెద్దలు, ఇమాంలు, మౌజంలకు మంజూరైన నెలసరి వేతనాల చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు చైర్మన్ సలీం, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, ఎంపీపీ దయాకర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సీఐ శంకర్, తహసీల్దార్ వెంకటేశ్, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, పట్టణ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు కృష్ణ, పున్నంచంద్, శ్యాసం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు కార్యదర్శిగా పదోన్నతి



సాక్షి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావుకు కార్యదర్శిగా పదోన్నతి లభించింది. 2002 బ్యాచ్‌కు చెందిన ఆయ నకు కార్యదర్శి హోదా కట్టబెడుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పీ సింగ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2015 జనవరి 12న రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రఘునందన్‌రావు.. ఇప్పటివరకు ఈ జిల్లాలో అత్యధిక కాలం పనిచేసిన కలెక్టర్‌గా రికార్డు సృష్టించారు. ముక్కుసూటిగా వ్యవహరిస్తారనే పేరున్న ఆయన వివాదరహితుడిగా గుర్తింపు పొందారు. పదోన్నతి నేపథ్యంలో ఆయనను బదిలీ చేస్తారా? మరికొన్నాళ్లు ఆయన సేవలను జిల్లాలో ఉపయోగించుకుంటారా? అనే అంశంపై త్వర లోనే స్పష్టత రానుంది.

భూములు కొంటాం

- ఎకరాకు రూ.7 లక్షలు చెల్లిస్తాం
- విక్రయదారులకు ఆదాయపన్ను మినహాయింపు
- జిల్లాలో భూ పంపిణీ లక్ష్యం 381 ఎకరాలు
- ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబుమోజెస్
- బషీరాబాద్, యాలాల మండలాల్లో భూముల పరిశీలన

బషీరాబాద్(తాండూరు): జిల్లాలోని నిరుపేద, అర్హులైన దళితులకు పంపిణీ చేసేందుకు భూములు కొనుగోలు చేస్తున్నామని, విక్రయానికి సుముఖంగా ఉన్న భూస్వాములు, రైతులు ముందుకు రావాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబుమోజెస్ కోరారు. జనవరి 26న జిల్లా వ్యాప్తంగా 127 మంది అర్హులైన దళితులకు పట్టాలు అందజేయలనే లక్ష్యంతో భూములు కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. బషీరాబాద్, యాలాల మండలాల్లో దళితులకు అందజేయనున్న భూములను బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. 2017– 18 సంవత్సరానికి గాను 381 ఎకరాల భూ పంపిణీ లక్ష్యంగా రూ.26.67 కోట్లతో భూములు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో భూ పంపిణీ కోసం ఇప్పటి వరకు 69.32 ఎకరాలు సేకరించామని తెలిపారు. అయితే భూములు అమ్మకానికి పెద్ద రైతులు ముందుకు రాకపోవడంతో కొనుగోలులో ఆలస్యం జరుగుతోందని చెప్పారు. రెవెన్యూ ప్రక్షాళన కారణంగా కొనుగోలు ప్రక్రియకు ఇబ్బంది కలుగుతోందని వెల్లడించారు. అయినప్పటికీ ప్రైవేటు వ్యక్తుల నుంచి కొనుగోలు చేసిన భూముల్లో లబ్ధిదారులకు కబ్జా ఇప్పిస్తామని, తర్వాత నిబంధనల ప్రకారం వారికి పట్టాలు అందజేస్తామని స్పష్టంచేశారు. వికారాబాద్, పూడూరు, పరిగి, కొడంగల్, దౌల్తాబాద్ మండలాల్లో భూములు అమ్మేందుకు రైతులు, భూస్వాములు ముందుకు రావడంలేదన్నారు.

సామాజిక స్పృహతో ప్రభుత్వానికి భూములు విక్రయిస్తే ఆ గ్రామంలోని నిరుపేద దళితులకు పంపిణీ చేస్తామని చెప్పారు. జిల్లాలో భూములు అమ్మదలిచిన పట్టాదారులు నేరుగా ఈడీ ఎస్సీ కార్పొరేషన్ వికారాబాద్ లేదా, జిల్లా కలెక్టర్‌కు రూ.10 స్టాంపు పేపర్‌పై భూముల వివరాలు రాసి ఇవ్వాలని సూచించారు. భూములను పరిశీలించిన తర్వాత మార్కెట్ ధర ఆధారంగా గరిష్టంగా ఎకరాకు రూ.7 లక్షల వరకు చెల్లిస్తామని, అలాగే ప్రభుత్వం నుంచి ఆదాయపు పన్ను చెల్లింపులోనూ మినాయింపు ఇస్తామని తెలిపారు. భూములు అమ్ముదలిచిన వారు ఫోన్ నంబర్స్ 9701532666, 9866316867లో సంప్రదించాలని సూచించారు.

నేను సైతం..

సామాజిక భద్రతలో పోలీసులు

సాక్షి, వికారాబాద్: భద్రత పరంగానే కాకుండా నేర పరిశోధన, నేరాల ట్రేసింగ్ వంటి పనుల్లో ఈ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఎక్కడైనా నేరాలు జరిగితే త్వరితగతిన కేసును ఛేదించడానికి, నిందితులను గుర్తించడానికి ఇవి ఎంతగానో తోడ్పడుతున్నాయి. ఇందుకోసం స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న దాతలు తమ వంతు ఆర్థిక సాయం అందజేస్తున్నారు. కమ్యూనిటీ స్పాన్సర్డ్ సీసీ కెమెరాలు– మిత్రమా.. కెమెరాపై మీరు వెచ్చించే ప్రతి పైసా మీ భద్రతకే ఉపయోగపడుతుంది' శీర్షికతో బుధవారం వికారాబాద్ పోలీస్‌స్టేషన్లో నిర్వహించిన సమావేశానికి విశేష స్పందన లభించింది. పోలీసుశాఖ చేస్తున్న బృహత్తర కార్యక్రమానికి తాము సైతం అండగా ఉంటామంటూ దాతలు ముందుకొస్తున్నారు.

జిల్లా కేంద్రంలో మొదటగా

ఆధునిక టెక్నాలజీని వాడుకోవడంలో తెలంగాణ రాష్ట్ర పోలీసులు దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. హైదరాబాద్ నగరంలోనే కాకుండా జిల్లాల్లో కూడా టెక్నాలజీని అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఇందుకు ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారం తీసుకోవాలని నిర్ణయించారు. జిల్లాలో జనాభా, ట్రాఫిక్ పెరుగుతుండడంతో పట్టణంలో జనం అధికంగా సంచరించే కూడళ్లు, కళాశాలలు, సినిమా టాకీస్‌లు, మార్కెట్లు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, తదితర జనసమ్మర్థ ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటుచేయాలని సంకల్పించారు. ఇప్పటికే వికారాబాద్ పట్టణంలో 30 సీసీ కెమెరాలను ఏర్పాటుచేశారు. విస్తీర్ణం పెద్దదిగా ఉండడం, వ్యాపార, విద్యాపరంగా పలు సంస్థలు ఏర్పడుతుండడంతో ఇవి ఏమూలలకూ చాలడంలేదు. దీంతో ప్రభుత్వం నుంచి ఏర్పాటుచేసిన కెమెరాలే కాకుండా ప్రైవేటుగా దుకాణాలు, సంస్థల యజమానులే స్వయంగా ఏర్పాటుచేయాలని ఇప్పటికే పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శిరీష, సీఐ వెంకట్రామయ్య, ఎస్‌ఐ సురేష్ పాల్గొన్నారు.

మంచి స్పందన..

సీసీ కెమెరాల ఏర్పాటునకు ఆర్థిక సహకారం అందించేందుకు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. బుధవారం ఒక్కరోజే 50 కెమెరాల ఏర్పాటునకు దాతలు ఆర్థిక సాయం అందజేశారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, ఫిల్లింగ్ స్టేషన్ యజమానులు, కిరాణా మర్చంట్, గ్రేన్ మర్చంట్, మెడికల్ అసోసియేషన్, క్లాత్ మర్చంట్స్ తదితర అసోసియేషన్లు ముందుకు వచ్చాయి. కెమెరాలు బిగించే కంపెనీ ప్రతినిధులకు ఈ డబ్బు అందజేయనున్నారు.

ఇతర ప్రాంతాలకు విస్తరించే అవకాశం..

వికారాబాద్ పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటునకు చేస్తున్న నేనుసైతం కార్యక్రమం విజయవంతమైతే జిల్లాలోని మిగతా ప్రాంతాలకు విస్తరించాలని పోలీసు అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. జిల్లా కేంద్రం వికారాబాద్‌తో పాటు తాండూరు, పరిగి, కొడంగల్‌లో ఇందుకోసం దాతల సహకారం తీసుకోనున్నారు.

రికార్డులు దాశింద్రు!

▶ మొదటి పేజీ తరువాయి

రికార్డులు లేవని సిబ్బంది తెలిపారు. దీనిపై అసహనం వ్యక్తంచేసిన ఆడిట్ అధికారి అదే విషయాన్ని రాత పూర్వకంగా ఇవ్వాలని కోరారు. మున్సిపల్ కార్యాలయంలో భద్రంగా ఉంచాల్సిన రికార్డులు మాయం కావడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. మున్సిపల్ కార్యాలయంలో జరిగే ప్రతీ పనిని ఆన్‌లైన్‌లో పొందుపర్చాల్సిన అధికారులు అలసత్వం వహించడంపై ప్రజలు మండిపడుతున్నారు.

బయటపడుతున్న అక్రమాలు..

తాండూరు మున్సిపల్ పరిధిలో ఆసరా పింఛన్ల పంపిణీలో అక్రమాలు రోజురోజుకూ బయటపడుతున్నాయి. 2015లో లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన రూ.1.41 కోట్లను అప్పటి మున్సిపల్ కమిషనర్ గోపయ్య, అకౌంటెంట్ సుధానత్‌బాబులు స్వాహా చేశారని అధికారులు తేల్చడంతో వీరిద్దరిపై తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇదిలా ఉండగా ప్రస్తుతం మున్సిపల్ కార్యాలయంలో పాత రికార్డులు అందుబాటులో లేకపోవడం అధికారులు చేసిన అవినీతి, అక్రమాలను బహిర్గతం చేస్తోంది. పాత రికార్డులు మాయంకావడంపై మరింత లోతుగా విచారిస్తే మరిన్ని ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తాయని అధికారులు, మున్సిపల్ పరిధిలోని ప్రజలు భావిస్తున్నారు.

800 మంది వివరాలు గల్లంతు..

తాండూరు మున్సిపల్ పరిధిలో ఇటీవల ప్రభుత్వం ఆసరా పింఛన్ల పంపిణీపై సామాజిక తనిఖీ నిర్వహించింది. తాండూరు మున్సిపల్ పరిధిలో మొత్తం 6,390 మంది లబ్ధిదారులు ఉండగా వీరిలో 800 మంది వివరాలు గల్లంతయ్యాయి. డీఆర్డీఏ అధికారుల బృందం ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారుల వివరాలు సేకరించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండాపోయింది. దీంతో రెండోసారి సైతం భారీ అవినీతే జరిగి ఉంటుందనే అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

గ్రౌండింగ్.. పెండింగ్!

- నత్తనడకన ఆర్థిక చేయూత పథకాలు
- మూడేళ్లుగా అన్ని యూనిట్లదీ ఇదే దుస్థితి
- పక్షం రోజుల్లో గ్రౌండింగ్ చేయాలని జేసీ ఆదేశాలు

సాక్షి, హైదరాబాద్: నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూత అందించే అభివృద్ధి పథకాల లక్ష్యాలు ఆమడదూరంగా మారాయి. మూడేళ్లుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల ద్వారా మంజూరు చేస్తున్న యూనిట్లు గ్రౌండింగ్‌లు కాక పెండింగ్‌లో పడిపోతున్నాయి. ప్రభుత్వం ఆర్భా టంగా నిధులు కేటాయిస్తున్నా.. విడుదలలో నిర్లక్ష్యం నిరుద్యోగుల పాలిట శాపంగా తయారైంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. అధికార యంత్రాంగం కేవలం సమీక్షలు నిర్వహించి గాలికి వదిలేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మూ డేళ్లుగా ప్రభుత్వ శాఖలు పూర్తిస్థాయి లక్ష్యాలను సాధించిన దాఖలాలు మాత్రం కానరావడం లేదు. దీంతో లబ్ధిదారులు సంక్షేమ శాఖల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. బుధవారం జాయింట్ కలెక్టర్ నిఖిల ఆర్థిక చేయూత పథకాలపై సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించగా పలు ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి. కొత్త లక్ష్యాలను పక్కకు పెడితే పాత లక్ష్యాల పూర్తి కాలేదు. 2014–15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లక్ష్యాలు పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ జరగనట్లు బయటపడింది. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2014–15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 19 యూనిట్లు గ్రౌండింగ్‌లు కాక పెండింగ్ పడిపోయాయి. బీసీ కార్పొరేషన్ ద్వారా 8 యూనిట్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సనికి 236 యూనట్లు లక్ష్యం కాగా, 629 దరఖాస్తుల వచ్చాయి. ఒక యూనిట్ కూడా గ్రౌడింగ్ పూర్తి కాలేదు.

మైనారిటీలకు మాటలే సబ్సిడీ

మైనారిటీ వర్గాలకు ఆర్థిక చేయూతపై సబ్సిడీ కేవలం మాటలకే పరిమితమైంది. గత రెండేళ్లు యూనిట్‌ను బట్టి సబ్సిడీ 80 నుంచి 50 శాతం వరకు కేటాయింల్సింది ఉన్నా అది కాస్త కాగితాలకే పరిమితమైంది. తాజాగా ప్రభుత్వం రెండున్నర లక్షల వరకు వంద శాతం స బ్సిడీ ప్రకటించింది. గత మూడేళ్ల క్రితం మంజూరైన పథకాలకే ఆర్థిక చేయూత అగమ్యగోచరంగా తయారైంది.

వివరాలు వెంటనే అందజేయండి..

ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఆర్థిక చేయూత లక్ష్యాలను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ నిఖిల ఆదేశాలు జారీ చేశారు. 2014–15 సంవత్సరానికి సంబంధించిన యూనిట్లు వారం రోజుల్లో, 205–16 ఆర్థిక సంవత్సర యూనిట్లు పక్షం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. మైనారిటీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన యూనిట్లు, సబ్సిడీ విడుదల చేసిన యూనిట్ల పూర్తి వివరాలను వెంటనే అందజేయాలని సూచించారు. సమావేశంలో ఎల్డీఎం నాగేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హన్మంత్ నాయక్, బీసీ అభివృద్ధి శాఖ డీడీ మంజుల తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ ముఠా అరెస్ట్

నిర్మాణంలో ఉన్న భవనాల వద్ద రాత్రి పూట రెక్కీ
- సామగ్రి అపహరిస్తున్న నిందితులు


నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ అశోక్


పోలీసులు స్వాధీనం చేసుకున్న ఇంటి సామగ్రి

అత్తాపూర్: నిర్మాణంలో ఉన్న భవనాల వద్ద నిర్మాణ సామగ్రిని దొంగి లిస్తున్న ఐదు మంది ముఠా సభ్యులను రాజేంద్రనగర్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. వీరి వద్ద నుంచి రూ. ఏడు లక్షలు విలువ చేసే నిర్మాణ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్ ఏసీపీ అశోక్ బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిందితుల వివరాలు వెల్లడించారు. మెహిదీపట్నం ప్రాం తానికి చెందిన మహ్మద్ జహీర్(24), షేక్ వాయిద్‌పాషా(23), లంగర్‌హౌజ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ అఫ్రోజ్‌ఖాన్(22), విజయ్‌నగర్ కాలనీకి చెందిన మహ్మద్ ఫరీజుద్దీన్(27), పసుపుల సాయికుమార్(19) స్నేహితులు. సులువుగా డబ్బు సంపాదించాలని గత రెండు సంవత్సరాలుగా దొంగతనాలకు పాల్పడుతున్నారు. రాత్రి సమయాల్లో నిర్మాణంలో పెద్ద పెద్ద భవనా వద్దకు వెళ్లి నిర్మాణ సామగ్రిని అపహరిస్తున్నారు.

పలు చోట్ల కేసులు..

రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నాలుగు, మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక కేసు, గోల్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు, నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక ఇంట్లో నిర్మాణ సామగ్రిని దొంగిలించారు. ఈ మధ్య కాలంలో రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్మాణ సామాగ్రి దొంగతనాలు ఎక్కువగా జరుగుతుండటంతో పోలీసులు కేసు నమోదు చేసి నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం రాజేంద్రనగర్ పోలీసులు పక్కా సమాచారంతో ఈ దోపిడీ ముఠాను అదుపులోకి తీసుకున్నారు. తమదైన శైలిలో విచారించగా చేసిన దొంగతనాలను అంగీకరిం చారు. పలు కేసులలో ఈ ఐదు మంది నిందితులు జైలుకెళ్లి వచ్చినట్లు ఏసీపీ తెలిపారు. వీరి వద్ద నుంచి రూ. 7 లక్షల విలువ చేసే భవన నిర్మాణ సామగ్రి, ఒక టాటా గూడ్స్ వాహనం, టీవీఎస్ విక్టర్, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. విలేకరుల సమావేశంలో రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ ఉమేందర్, డీఐ నాగయ్య, ఎస్సై శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

శిశుగృహకు.. తప్పిపోయిన బాలుడు


బాలుడిని చేరదీస్తున్న రైల్వే పోలీసులు

తాండూరుటౌన్: కర్నాటక రాష్ట్రానికి చెందిన ఆరేళ్ల బాలుడు ఇంట్లో నుంచి తప్పిపోయి వచ్చి తాండూరు రైల్వే పోలీసులకు బుధవారం దొరికాడు. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం.. కర్నాటక రాష్ట్రం బళ్లారి జిల్లా హొస్పేట్ పట్టణానికి చెందిన రఘు అనే ఆరేళ్ల బాలుడు రెండు రోజుల క్రితం ఇంట్లో నుంచి పారిపోయి సికింద్రాబాద్‌కు చేరుకున్నాడు. బుధవారం సికింద్రాబాద్ నుంచి తాండూరు వైపునకు వచ్చిన ఎలీటీ రైలులో తాండూరులో దిగాడు. ప్లాట్‌ఫాంపై ఏడుస్తున్న బాలుడిని రైల్వే పోలీసు సాయప్ప గమనించి వివరాలు తెలుసుకున్నాడు. తండ్రి పేరు మల్లిఖార్జున్, తల్లి పేరు సునీత అని.. హొస్పేట్ గ్రామం అని చెప్పాడు. ఈ విషయాన్ని కర్నాటక చైల్డ్‌లైన్‌కు సమాచారం అందజేశామని, బాలుడిని తాండూరులోని శిశు గృహకు తరలించినట్లు ఆయన తెలిపారు.

ప్రమాదవశాత్తు చెరుకు పంట దగ్ధం


పాషాపూర్‌లో దగ్ధమైన చెరుకు పంట

పెద్దేముల్: ప్రమాదవశాత్తు చెరుకు పంట దగ్ధమైంది. ఈ సంఘటన పెద్దేముల్ మండలం కర్నాటక సరిహద్దులోని పాషాపూర్‌లో బుధవారం చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం... పాషాపూర్‌కు చెందిన రెడ్యానాయక్ తనకు న్న రెండున్నర ఎకరాల పొలంలో చెరుకు పంటను సాగు చేశాడు. ప్రస్తుతం చెరుకు కోత దశకు వచ్చింది. ఈ నేపథ్యంలో బుధవారం ప్రమాదవశాత్తు చెరుకు పంట దగ్ధమైంది. గమనించిన రెడ్యా నాయక్ తోటి రైతులతో కలిసి మంటలను ఆర్పేశాడు. చెరుకు పంట దగ్ధం కావడంతో సుమారు రూ.1 లక్ష నష్టం వాటిల్లిందని.. ప్రభుత్వం తనను ఆదుకోవాలని రెడ్యానాయక్ కోరారు.


పతంగుల దుకాణం దగ్ధం


దగ్ధమైన పతంగుల దుకాణం

అనంతగిరి: వికారాబాద్ పట్టణంలోని మహాశక్తి చౌరస్తాలో ఓ పతంగుల దుకాణం బుధవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు దగ్ధమైందని ఎస్సై సురేష్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ పట్టణంలోని శివరాంనగర్‌కు చెందిన శశికళ జీవనోపాధి కోసం సంక్రాంతి పండుగ సమీపిస్తుండటంతో పతంగుల దుకాణం ఏర్పాటు చేశారు. ఉదయం ఘటనను గమనించేలోపే అందులో ఉన్న పంతంగులు, మాంజా పూర్తిగా దగ్ధమయ్యాయి. ఘటన స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, సీఐ వెంకట్రామయ్యలు సంఘటన స్థలాన్ని సందర్శించారు. కాగా జీవనోపాధి కోసం ఏర్పాటు చేసిన పతంగుల దుకాణం దగ్ధం కావడంతో ప్రభుత్వం బాధితురాలిని ఆర్థికంగా ఆదుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

కుక్కల దాడిలో 18 గొర్రె పిల్లలు మృతి


కుక్కల దాడిలో మృతిచెందిన గొర్రెపిల్లలు


పాపిరెడ్డిగూడలో మృతిచెందిన లేగదూడ

చేవెళ్ల: మండలంలోని దామరగిద్ద గ్రామంలో ఓ గొర్రెల మందపై కుక్కలు దాడి చేసి 18 గొర్రె పిల్లలను చంపేశాయి. ఈ సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... చేవెళ్ల మండలంలోని దామరగిద్ద గ్రామానికి చెందిన బ్యాగరి దుర్గయ్యకు గొర్రెల మంద ఉంది. ఎప్పటిలాగే గొర్రెల మంద వద్దనే గొర్రె పిల్లలకు వేరుగా జాలీతో ప్రత్యేక ఏర్పాటు చేసి అందులో ఉంచారు. అయితే రాత్రి కుక్కలు మంద వద్దకు వచ్చి గొర్రె పిల్లలు ఉన్న మందలోకి చొరబడి అందులో ఉన్న 18 గొర్రెపిల్లలను కొరికి చంపేశాయి. గొర్రెల అరుపులకు లేచి చూసేసరికి కుక్కలు పారిపోయాయి. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. చనిపోయిన గొర్రెపిల్లలతో దాదాపు రూ. లక్ష ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు. గొర్రెపిల్ల ల మృతి విషయాన్ని పశువైద్యాధికారికి, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

కుక్కల దాడిలో లేగదూడ..

కేశంపేట: మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో కుక్కలు దాడి చేయడంతో ఒక లేగ దూడ మృతిచెందగా మరొక దానికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన సత్తయ్య అనే వ్యక్తి తన పొలం వద్ద లేగదూడలను కట్టివేయగా కుక్కల గుంపు వాటిపై దాడి చేశాయి. దీంతో ఒక లేగ దూడ అక్కడికక్కడే మృతిచెందగా మరొక దానికి తీవ్ర గాయాలయ్యాయి.

పద్నాలుగు నెలలకే నూరేళ్లు నిండాయి..


యశ్వంత్ మృతదేహం

శంషాబాద్ రూరల్(రాజేంద్రనగర్): అప్పటి వరకు తన చిట్టిపొట్టి అడుగులతో ఇళ్లంతా సందడి చేశాడు. ముద్దులొలికే చిలిపి చేష్టలతో సరదాగా ఆడుకుంటున్న ఆ బాలుడు అంతలోనే తిరిగిరాని లోకానికి వెళ్లి తల్లిదండ్రులకు శోకాన్ని మిగిల్చాడు. ఈ హృదయ విదారక ఘటన మండలంలోని మల్కారంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన శ్రీకాంత్, లత దంపతులకు ఇద్దరు కొడుకులు ఉన్నారు. పెద్దకొడుకు భానును ఉదయం అంగన్‌వాడీ కేంద్రానికి పంపించారు. 14 నెలల వయసున్న రెండో కొడుకు యశ్వంత్ ఇంట్లో ఆడుకుంటుండగా.. తల్లి లత వీధిలోకి వెళ్లింది. ఈ సమయంలో ఇంట్లో వారి బంధువుల అమ్మాయి ఉండగా.. యశ్వంత్ ఆడుకుంటూ బయటకు వచ్చాడు. ఇంటి ఆవరణలో ఉన్న బాత్రూం వద్దకు చేరుకుని అక్కడ నీళ్లతో నిండి ఉన్న బకెట్ వద్దకు వెళ్లాడు. నీళ్లతో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు బకెట్‌లో పడిపోయాడు. తల నీళ్లల్లో మునిగిపోవడంతో ఊపిరాడక మృతి చెందాడు. కొద్దిసేపటికి బయట నుంచి ఇంట్లోకి వచ్చిన తల్లి కొడుకు కోసం వెతుకుతుండగా.. బకెట్‌లో పడి ఉండడాన్ని గమనించింది. వెంటనే బయటకు తీసి ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించింది. కానీ అప్పటికే బాలుడు ఊపిరి వదిలాడు. ఈ సంఘటనలో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

గుండెపోటుతో ఉద్యోగి మృతి

పొలంలో కుప్పకూలిన సహకార సంఘం సీనియర్ ఇన్‌స్పెక్టర్


ఆటోలో ఆస్పత్రికి తరలిస్తున్న కుటుంబ సభ్యులు

బషీరాబాద్(తాండూరు): వికారాబాద్ జిల్లా సహకార సంఘం కార్యాలయంలో సీనియర్ ఇన్‌స్టెక్టర్‌గా పనిచేస్తున్న విజయ్‌ప్రకాష్ బుధవారం గుండె పోటుతో మృతి చెందారు. బషీరాబాద్ గ్రామానికి చెందిన విజయ్‌ప్రకాష్ కంది కల్లం చూడడానికి బుధవారం ఉదయం పొలానికి వెళ్లాడు. అయితే ఛాతీలో తీవ్ర నొప్పి రావడంతో అక్కడికక్కడే కుప్పకూలి పోయాడు. అక్కడే ఉన్నవారు ఆయన్ను ఆస్పత్రికి తరలించేలోపే మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య వెంకటలక్ష్మి, కూతుళ్లు శిరీష, మమత, కొడుకులు వేణు, మల్లిఖార్జున్ శోక సంద్రంలో మునిగి పోయారు. జయప్రకాస్ మృతి వార్త తెలుసుకున్న జిల్లాలోని సహకార సంఘం అధికారులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. వికారాబాద్, తాండూరు, యాలాల, బషీరాబాద్ సహకార సంఘాల అధికారులు, సిబ్బంది జయప్రకాష్ ఇంటికి చేరుకొని ఆయన కుటుంభ సభ్యులను ఓదార్చారు. మరోవైపు తాండూరు పర్యటలో ఉన్న మంత్రి మహేందర్‌రెడ్డికి విషయం తెలియగానే బషీరాబాద్‌కు చేరుకొని జయప్రకాష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం విజయ్‌ప్రకాష్ కుటుంబానికి అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. యాలాల సహకార సంఘం అధ్యక్షుడు సిద్రాల శ్రీనివాస్, నావంద్గి సహకార సంఘం డైరెక్టర్ అజయ్‌ప్రసాద్, తాండూరు మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల రాందాస్, సమకార సంఘం అధికారులు ప్రభులింగం, అజ్మత్, మొగులయ్య, వెంకటయ్య, రమేష్, బీరప్ప, మల్లేష్, శంకర్ పరామర్శించిన వారిలో ఉన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అసోం, పశ్చిమబెంగాల్‌లలో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

వికారాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

29.2°/16.9°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0

బుల్లితెర


W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహత్యం
సా.06.00 బద్ర
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్-2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 దేరింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్



పూత దశే కీలకం

- చివరి దఫా ఎరువులు అప్పడే వేయాలి
- సస్యరక్షణ చర్యలు పాటిస్తే మంచి దిగుబడులు
- మెట్ట ప్రాంత పంటలకు బిందు సేద్యం ఉత్తమం



హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మెట్ట ప్రాంతం కావడంతో ఎక్కువ మంది రైతులు ఆరుతడి పంటలు సాగుచేసేందుకు ఆసక్తి చూపిస్తారు. తక్కువ నీటి వినియోగం వల్ల సకాలంలో దిగుబడులు వచ్చే పంటలు సాగు చేస్తుంటారు. హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో దాదాపు యాసంగిలో 5 వేల ఎకరాలలో మొక్కజొన్న పంట సాగవుతోంది. చేళ్లల్లో నీటితడులు ఆరకుండా ఉండే మొక్కజొన్న కండెల గింజలు గట్టిబడి బరువు వస్తాయని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు.

పెట్టుబడుల భారం

రసాయన ఎరువులను విచ్చలవిడిగా వాడటం వల్ల పెట్టుబడులు పెరిగి.. దిగుబడి తగ్గుతుండటంతో రైతులు దిగాలు పడుతున్నారు. కాబట్టి పంటలకు ఎరువులు వేసేక్రమంలో ముందుగా వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకోవాలి. సేంద్రియ ఎరువులు, పశువుల పేడ ఎక్కువగా వినియోగించడం వల్ల పెట్టుబడుల భారం తగ్గి.. లాభాలు వస్తాయి.

సస్యరక్షణ చర్యలు

నేలలో నత్రజని, పొటాష్ లభ్యతను పరీక్షించుకొని.. మిగితా మోతాదులో రసాయన ఎరువులు వేయాలి. జింకు లోపం ఉన్న నేలలో మూడు పంటలకు ఒకసారి హెక్టార్‌కు 50 కిలో జింక్ సల్ఫేట్ వేసి రసాయన ఎరువులను మోతాదులో వినియోగిస్తే పంటలకు ఉపయోగం. ఎరువుల మోతాదు లోపించడం వల్ల గింజల పరిమాణం తగ్గుతుంది.

పాటించాల్సిన పద్ధతులు

- పూత దశకు ముందే చివరి దఫా వేయాల్సిన ఎరువులను అందించాలి.
- పంట విత్తిన 15–20 రోజుల లోపల కీటకనాశిని వాడితే కాండం తొలుచు పురుగు నశిస్తుంది.
- పంటలో కలుపు తీసి ఎరువులు వేస్తే ప్రయోజనం ఉంటుంది.
- పూతదశకు ముందు ఆకు మాడు తెగులు, పూతదశ నుంచి గింజ గట్టిపడే వరకు కాండం కుళ్లు తెగులు నివారించాలి.
- పూతదశ, గింజ పాలు పోసుకొనే దశ నుంచి గింజ గట్టిపడే వరకు నీటి తడులు అందించాలి.

బిందు సేద్యంతో లాభాలు

మెట్ట ప్రాంత రైతులు నీటి ఎద్దడి నివారణకు బిందు సేద్యం ఎంచుకుంటే సాధారణంగా వచ్చే పంటల దిగుబడుల కంటే 10 నుంచి 15 శాతం అధికంగా పొందవచ్చు. బిందు సేద్యం వల్ల నీరు వృథా కాకుండా.. మొక్కల వద్దకు నీరు చేర్చడం వల్ల నీటి ఎద్దడిని నివారించవచ్చు. పంట చివరి వరకు నీరు అందిచడం వల్ల దిగుబడులు పెరుగుతాయి. అంతేకాకుండా కలుపు నివారణతో పాటు కూలీల భారం తగ్గుతుంది. డ్రిప్ ద్వారా రసాయన ఎరువులు సరఫరా చేయడం వల్ల నేరుగా మొక్కకే చేరి పంటకు ప్రయోజనం చేకూరుతుంది. ఎకరం పంటకు సరిపడే నీటిని.. డ్రిప్ ద్వారా రెండు ఎకరాలకు అందించవచ్చు.

కాండం తొలుచు పురుగు నివారణ



గులాబీ కాండం తొలుచు పురుగు నివారణకు 2 మి.లీ. వేప నూనెను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఆకు మాడు తెగులు నివారణకు సీల్ట్‌ను నీటిలో కలిపి పిచికారీ చేయాలి. క్రమంతప్పకుండా నీటి తడులు అందిస్తే గింజ పరిమాణం పెరిగి ఎకరాకు 35–40 క్వింటాళ్ల దిగుబడులు వస్తాయి. బిందు సేద్యం వల్ల పంట దిగుబడులు 10 నుంచి 15 శాతం పెరిగే అవకాశం ఉంది.

– నాగరాజు, ఏఈఓ



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	170	190

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం:

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	10 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	–	25 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	–	55 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	–	10 ఖాళీ ఉన్నాయి

సేవలు:

సహస్ర దీపాలంకరణ	–	240 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం	–	150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ



మెట్ట సాగుపై అవగాహన అవసరం

రాజేంద్రనగర్ రైతుశిక్షణ కేంద్రం శాస్త్రవేత్త రాఘవయ్య




రైతులకు సూచనలు ఇస్తున్న శాస్త్రవేత్త రాఘవయ్య

మోమిన్‌పేట్(వికారాబాద్): మెట్ట వ్యవసాయం సాగు విధానంపై రైతులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని రాజేంద్రనగర్ రైతుశిక్షణ కేంద్రం శాస్త్రవేత్త రాఘవయ్య తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బూర్గుపల్లిలో ప్రధానమంత్రి కృషి సంచాయ్ యోజన (పీఎంకేఈవై), ఆత్మ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు మెట్టపంటల సాగువిధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బోర్లు, బావులు కలిగిన రైతులు తక్కువ నీటితో ఎక్కువ పంట దిగుబడులు సాధించేందుకు బిందు, తుంపర సేద్యం పరికరాలను అమర్చుకోవాలని సూచించారు. ఖరీఫ్, రబీపంటలు తీయగానే భూములను వాలుకు అడ్డంగా దున్నుకోవాలని చెప్పారు. వీలైనంతవరకు రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రి య సాగు విధానంపై రైతులు మక్కువ చూపాలని సూచించారు. తద్వారా సాగు పెట్టుబడులను తగ్గించుకోవచ్చని చెప్పారు. ఈనేపథ్యంలో పచ్చరొట్ట తయారీ, జీవ ఎరువుల వాడకంపై దృష్టిసారించాల్సిన అవసరం ఉందని అన్నారు. వ్యవసాయ అధికారులు హిమబిందు, మాధవి, మోమిన్‌పేట్ ఏఈఓ రమణి రైతులు పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.



మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు



వికారాబాద్ అర్బన్: పట్టణంలోని ఆలంపల్లి సమీపంలో రోడ్డు గుంతలుగా మారింది. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి గుంతలను పూడ్చి వేయాలని వాహనదారులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

తొలి మహిళా ఉపాధ్యాయురాలి సేవలు కొనియాడిన రాజకీయ, వివిధ సంఘాల నాయకులు

నవాబుపేట: తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయిపూలే చేసిన సేవలు ఎనలేనివని స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు శేఖర్ పేర్కొన్నారు. ఆమె జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కోరారు. సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా నవాబుపేటలోని కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్వేరోస్ జనాయకులు పరమేశ్వర్, రాములు, శివకుమార్, టీజీపీఏ నాయకులు జాన్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ధారూరు: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కుమ్మరి వెంకట్, హెచ్‌ఎం వరలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు బాబాఖాన్, సీఆర్‌పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నెల్లి జనార్దన్, టీమాస్ ఫోరం నాయకులు మహిపాల్, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల నివాళి

అనంతగిరి: సతీసహగమనానికి స్వస్తి పలికిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొళ్ల యాదయ్య కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వికారాబాద్‌లో పూలే చిత్రపటానికి పూలమాలలు ఘనంగా జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు. కార్యక్రమంలో మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు రజిని, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, జిల్లా కార్యదర్శులు రాజునాయక్, రమేశ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వసంత్‌కుమార్, సేవాదళ్ అధ్యక్షుడు మేనాజ్, బంట్వారం మండల అధ్యక్షుడు రాచిరెడ్డి, వికారాబాద్ మండల అధ్యక్షుడు గోవర్దన్‌రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు రవికుమార్, నాయకులు అనిల్, నాగేశ్ ఉన్నారు.



అనంతగిరి: సావిత్రబాపూలేకు వైఎస్సార్‌సీపీ నాయకులు



కోట్‌పల్లిలో.. నాయకుల నివాళి

టీమాస్ ఆధ్వర్యంలో..

వికారాబాద్‌లోని అర్‌అండ్‌బీ అతిథి గృహంలో సావిత్రిబాయి చిత్రపటానికి టీమాస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీమాస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సాధు సత్యనాథన్, కార్యదర్శి మల్లేశం, నాయకులు వెంకట్రాములు, ఆనంద్, అంజయ్య, అశోక్, మైపాల్ పాల్గొన్నారు.

బంట్వారం: సావిత్రిబాయ్ పూలే జయంతి వేడుకలు బుధవారం కోట్‌పల్లి, బంట్వారం మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పలువురు నాయకులు ఘన నివాళులర్పించారు. ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం, నాయకులు కొండయ్య, ప్రభాకర్, పతంగి పాండు, చైల్డ్ ప్రతినిధి శ్రీనివాస్, శ్రీశైలం పాల్గొన్నారు.

మోమిన్‌పేట్: మండల పరిధిలోని ఎన్కతల, మోమిన్‌పేట్ గ్రామాల్లో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. జ్యోతిబా పూలే చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మోమిన్‌పేట్ సర్పంచ్ చంద్రయ్య, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వెంకట్, జై భీం మండల అధ్యక్షుడు నర్సిములు, నాయకులు మంగలి రాజు, లక్ష్మణ్, రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



ధారూరు: పాఠశాలలో మాట్లాడుతున్న హెచ్‌ఎం



మోమిన్‌పేట్: నివాళులర్పిస్తున్న నాయకులు



బంట్వారంలో సావిత్రిబాయ్ చిత్రపటానికి నివాళులు



అనంతగిరి: టీమాస్ నాయకుల నివాళి

న్యూస్ బాక్స్

మందకృష్ణను వెంటనే విడుదల చేయాలి

అనంతగిరి: మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని మాదిగ విద్యార్థి సమాఖ్య (ఎంఎస్‌ఎఫ్) జిల్లా ఇన్‌చార్జి ఆనంద్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ అరెస్టు ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేన్నారు. 23 ఏళ్లుగా ఉద్యమం చేస్తున్న తాము ఏనాడు హింసకు తావులేకుండా శాంతియుతంగా ఉద్యమించామని గుర్తుచేశారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం కుట్రపూరితంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని కోరారు. వెంటనే సీఎం కేసీఆర్ అధ్యక్షతన అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

రూపే కిసాన్ కార్డులు వినియోగించుకోవాలి



రూపే కార్డులపై అవగాహన కల్పిస్తున్న పీఏసీఎస్ చైర్‌పర్సన్

నవాబుపేట: బ్యాంకులు జారీ చేసిన రూపే కిసాన్ కార్డులను రైతులు వినియోగించుకోవాలని పీఏసీఎస్ చైర్ పర్సన్ ప్రమూక సూచించారు. మండల కేంద్రంలోని సహకార బ్యాంకులో బుధవారం రైతులకు గో డిజిటల్ అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు మారాలని చెప్పారు. చేతిలో నగదు లేకపోయినా కార్డుల ద్వారా లావాదేవీలు నిర్వహించవచ్చునని తెలిపారు. రూపే కార్డులతో బహు ప్రయోజనాలు ఉన్నాయని, ఏటీఎంల ద్వారానే చెల్లింపులు జరిగేలా అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏజీఎం సతీశ్‌రెడ్డి, సీఈఓ పర్మారెడ్డి, సిబ్బంది అచ్యుత్, శిరీష తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలను అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్సీ యాదవరెడ్డి

నవాబుపేట: త్వరలోనే మండల కేంద్రంలో గ్రంథాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరి గోడ నిర్మిస్తామని ఎమ్మెల్సీ యాదవరెడ్డి హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయ భవన నిర్మాణం ఏళ్లుగా అసంపూర్తిగా మిగిలిందని, జూనియర్ కళాశాలకు ప్రహరి లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. కళాశాల ఆవరణలో హరితహారంలో పెంచిన మొక్కలు పెరగడం లేదని వాటిని సంరక్షించాలని సూచించారు. కళాశాల మైదానం సక్రమంగా లేదని, అభివృద్ధి పనులకు నిధులు ఇచ్చి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఆయన వెంట డీఈ రాజ్‌మోహన్, ఏఈ లక్ష్మయ్య, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మాణిక్‌రెడ్డి, రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ వెంకటయ్య, ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు ఘన సన్మానం



కొండల్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

మర్పల్లి: జిల్లా గ్రంథాలయం చైర్మన్ కొండల్ రెడ్డిని మర్పల్లి సహకార సంఘం చైర్మన్ ఎస్ ప్రభాకర్‌గుప్తా తన కార్యాలయంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌గుప్తా మాట్లాడుతూ.. మండలానికి చెందిన కొండల్‌రెడ్డి జిల్లా గ్రంథాలయం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి మొదటి సారిగా మర్పల్లి మండలానికి వచ్చారు. కార్యక్రమంలో సహకార సంఘం సీఈఓ రవేందర్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డీనేటర్ రామేశ్వర్, వైస్ ఎంపీపీ అంజయ్యగౌడ్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సురేశ్, టీఆర్‌ఎస్ నాయకులు అనంత్‌రెడ్డి, పాండురంగారెడ్డి, యాదయ్య, అబ్రహం, రవీందర్‌రెడ్డి, రాజిరెడ్డి, జాఫర్, మజార్ ఉన్నారు.

రూ.5కే కిలో టమాటా


మర్పల్లి మార్కెట్ సంతలో టమాటాలు కొంటున్న వినియోగదారులు

మర్పల్లి: రాత్రి పగలు తేడా లేకుండా రైతులు పండించిన టమాటా ధరలు ఒక్కసారిగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. 15 రోజుల క్రితం మర్పల్లి మార్కెట్‌లో కిలో టమాటాలకు రూ. 20 నుంచి రూ.30 పలుకగా మంగళవారం కిలో టమాటాలకు రూ. 5 పలికింది. ధరలు ఒక్కసారిగా పడిపోవడంతో రవాణ చార్జీ కూడా రావడం లేదని రైతులు వాపోయారు. ఇదిలా ఉంటే.. మార్కెట్‌లో రూ. 5కే కిలో టమాటలు రావడంతో వినియోగ దారులు రెట్టింపు కొనుగోలు చేసి తీసుకువెళ్లారు.

సావిత్రిబాయి గొప్ప ఆదర్శవంతురాలు


పరిగిలో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులు

పరిగి: సావిత్రిబాయి పూలేను నేటి స్త్రీలందరు ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్‌రాంలు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మాణిక్యం, లంబాడహక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గోవింద్, టీఆర్‌ఎస్ నాయకులు రవికుమార్, మునీర్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు యాదయ్య, సీపీఎం డివిజన్ కార్యదర్శి వెంకటయ్య, అంబేద్కర్ విజ్ఞాన వేదిక అధ్యక్షుడు టీ. వెంకటయ్య, అన్నారు. బుధవారం పరిగి అమరవీరుల చౌరస్తాలో జేపీసీ, తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీమాస్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు వారి కార్యాలయంలో నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంచారు.

సమస్యలు పరిష్కారమయ్యేనా?

- అక్రమ భవన నిర్మాణాలపై చెక్‌పడేనా?
- మొక్కుబడిగా కౌన్సిల్ సమావేశాలు
- నేడు తాండూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం
- హాజరు కానున్న మంత్రి మహేందర్‌రెడ్డి

తాండూరు:

మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు మొక్కుబడిగా మారుతున్నాయి. ప్రతీసారి జరిగిన కౌన్సిల్ సమావేశంలో సమస్యలు చర్చించడమే తప్ప పరిష్కరించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆసక్తి చూపడం లేదు. దీంతో వార్డులలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. అధికారులు విధులను మొక్కుబడిగా నిర్వహిస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. తాండూరు మున్సిపల్ కార్యాలయంలో గురువారం కౌన్సిల్ సమావేశం జరగనుంది. కౌన్సిల్ ఆమోదం పొందిన పనులను కూడా చేపట్టకపోవడంతో కౌన్సిల్ సభ్యులు సమావేశంలో తమ వాణిని వినిపించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రధానంగా టెంటర్లు ముగిసినా పారిశుద్ధ్య కాంట్రాక్టర్లను ఎంపిక చేయక పోవడంపై కౌన్సిల్‌లో పలువురు కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసుకెళ్లనున్నారు. తాండూరు మున్సిపల్ పరిధిలో గతంలో ఆరు జోన్‌లుగా విభజించి పారిశుద్ధ్య పనులకు సంబంధించి కాంట్రాక్టర్లను ఎంపిక చేశారు. అయితే ఇటీవల నిర్వహించిన టెండర్ ప్రక్రియలో ఆరు నుంచి నాలుగు జోన్లకు కుదించి టెండర్ల ప్రక్రియ నిర్వహించారు. టెండర్ ప్రక్రియ పూర్తయి నెల గడుస్తున్నా ఇప్పటి వరకు కాంట్రాక్టర్లకు పనులు అప్పగించక పోవడం పట్ల అధికారుల తీరుపై కౌన్సిల్ సభ్యులు మండిపడుతున్నారు.



తాండూరు మున్సిపల్ కార్యాలయం

టౌన్ ప్లానింగ్ ఏదీ?

తాండూరు మున్సిపల్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా భవనాలను నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ విషయమై మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతాసంపత్ పలు సార్లు టౌన్ ప్లానింగ్ అధికారులకు హెచ్చరించినా పట్టించుకోవడం లేదు. కాగా టౌన్ ప్లానింగ్ అధికారులు మాముళ్లు తీసుకొని అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్నారని కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. కొంత కాలంగా మున్సిపల్ అధికారులకు ప్రజా ప్రతినిధుల మధ్య సమన్వయం లోపించింది. తాండూరు మున్సిపల్ పరిధిలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదు. రెండేళ్ల క్రితం మంజూరైన నిధులకు సంబంధించి పనులు పూర్తి చేయడంలో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్లాస్టిక్ పేరిట దుకాణా దారులను మున్సిపల్ అధికారులు తీవ్ర స్థాయిలో వేధింపులకు గురి చేసే విషయంలో కౌన్సిల్ సభ్యులు మండిపడుతున్నారు.

ప్రచారానికే పరిమితమైన రూ. 50కోట్లు

తాండూరు మున్సిపల్ అభివృద్ధికి మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు రూ. 50 కోట్ల కేటాయిస్తానని చెప్పి 8 నెలలు గడిచింది. అయినా ఇప్పటి వరకు ఇప్పటి వరకు పనులను ప్రారంభించలేదు. రవాణశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి గతంలో జరిగిన సమావేశాలలో పలు మార్లు ఈ విషయాన్ని ప్రకటించారు. ఈకౌన్సిల్ సమావేశంలోనైన పనులు జరుగూతాయా లేక ప్రకటనలకే పరిమితం చేస్తారా అనే విషయమై స్థానికంగా చర్చనీయాంశమైంది.

నర్సింగ్ అసిస్టెంట్ కోర్సులో ఉచిత శిక్షణ

సాక్షి, హైదరాబాద్: ఈగల్ వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు నర్సింగ్ అసిస్టెంట్ కోర్సులో ఉచిత శిక్షణనిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు కె.కె.ఎడ్విన్ తెలిపారు. ఉచిత హాస్టల్ వసతి సైతం కల్పిస్తున్నామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్రముఖ హాస్పిటల్స్, హోంకేర్ విభాగంలో ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు. పదోతరగతి పాస్/ఫెయిలై 18 నుంచి 30 ఏళ్ల లోపువారు అర్హులన్నారు. ఆసక్తి గలవారు చిలకలగూడ లైఫ్ స్ప్రింగ్ హాస్పిటల్ రోడ్డులోని కార్యాలయంలో అడ్మిషన్ పొందవచ్చన్నారు. వివరాలకు 7995072897ను సంప్రదించవచ్చాన్నారు.

తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగుచేయాలి


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ శివశంకర్

ధారూరు: తక్కువ నీటిని వినియోగించి ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగుచేయాలని రాజేంద్రనగర్ రైతు శిక్షణ కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శివ శంకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మైలారం గ్రామంలో రైతులకు ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు బిందు, తుంపర సేద్యం ద్వారా వ్యవసాయ సాగు చేస్తే తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలను పండించవచ్చని అన్నారు. మెట్ట వ్యవసాయంలో నీరు చాలా కీలకమని, తక్కువ పంటకాలం ఉన్న రకాలను ఎంచుకోవాలని ఆయన రైతులకు సూచించారు. సున్నిత దశలను వివరిస్తూ ఈ దశల్లో బెట్ట పరిస్థితులు ఎదురైతే పంట దిగుబడి తగ్గుతుందని, దీని కోసం రైతులు నీటి సంరక్షణ పద్ధతులను అవలంబించాన్నారు. పంట పొలాల్లో నీటి గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగం, షేడ్‌నెట్ల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ రైతు శిక్షణ కేంద్ర వ్యవసాయ అధికారులు రవినాథ్, లావణ్య, ఏఈఓలు సంజూరాథోడ్, హరిప్రసాద్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

లక్ష్యం పూర్తయ్యేదెన్నడో ?

- నాడెపు గుంతల నిర్మాణం జరిగేనా
- శ్రద్ధ చూపని అధికారులు

టార్గెట్	650
మంజూరైనవి	415
ప్రస్తుతం పూర్తయినవి	194

అనంతగిరి:

ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయం దిశగా అడుగులు వేస్తోంది. అందుకు పొలాల్లో నాడెపు గుంతలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం రైతులకు ఆర్థికంగా సహాయం అందిస్తోంది. లక్ష్యం గడువులోగా పూర్తయ్యేట్లు కన్పించడం లేదు. వికారాబాద్ మండలంలో మొత్తం టార్గెట్ 650 నాడెపు గుంతలున్నాయి. ఇందులో మంజూరైనవి 415 ఉండగా ఇందులో ప్రస్తుతం పూర్తయినవి 194 మాత్రమే ఉన్నాయి. కాగా ఇందులో మొత్తం 167కు బిల్లులు చెల్లింపులు జరిగాయని సంబంధిత అధికారి తెలిపారు. ఒక నాడెపు గుంత కట్టుకోవడానికి రూ11వేలు అందిస్తోంది. ఇవి ఎన్ఆర్‌జీఏస్ పథకం కింద పలువురు రైతులు నిర్మించుకున్నారు. పలు గ్రామాలను ఎంపిక చేసుకుని రైతులు నిర్మాణాలు చేపడుతున్నారు. కాగా ఇందులో ఎంపిక యిన గ్రామాల్లోని గొట్టిముక్కుల, కొంపల్లి, పాతూర్, పీరంపల్లిలలో ఇంకా ఒకటి కూడా ప్రారంభం కాలేవు. ఇవి వెడల్పు 1.8 మీటర్లు, 3 మీటర్ల వెడల్పు ఉండాలి.



ఇందులో రైతులు నిత్యం పశువులు పేడ , చెత్త చెదారం తదితరవాటిని వేసి నింపాలి. అదేవిధంగా నిండుగా అయ్యేంత వరకు నింపడం తదనంతరం మొత్తం కంపోస్టు ఎరువుగా మారుతుంది. ఇలా 45 రోజుల్లో గుంతలో సేంద్రియ ఎరువులా మారుతుంది. దీంతో దిగుబడి పెరుగుతుంది. ఈ పద్ధతి వల్ల రైతులు సేంద్రియం వైపు అడుగులు వేసేందుకు ప్రయత్నిస్తుంది. ఇందులో నాడెపు గుంతలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఇంకా మూడు నెలలే ఉండటంతో మిగితా నాడెపు గుంతలను నిర్మించడం పూర్తవుతుందా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు తగిన శ్రద్ధ వహించి వెంటనే నాడెపు గుంతలను రైతులు నిర్మించుకునేలా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది

గడువులోగా పూర్తి చేసేలా చర్యలు



ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా నాడెపు గుంతల లక్ష్యం పూర్తయ్యే ట్లు చర్యలు తీసుకుంటున్నాం. రైతులు వ్యసాయం పనుల్లో బిజీగా ఉండటం వల్ల ఆలస్యం అయ్యింది. ఇపుడు రైతులకు అవగాహన కల్పించాం. త్వరలో ఎక్కడయితే లక్ష్యం పూర్తి కాలేదో ఆ గ్రామాల్లో పూర్తి చేస్తాం.

– సుధాకర్, ఏపీఓ ఉపాధిహామీ, వికారాబాద్ మండలం

మైనార్టీ కమిషన్ చైర్మన్‌గా ఖమ్రుద్దీన్



సాక్షి, హైదరాబాద్: ఆల్ మైనార్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్‌గా ఉన్న మహ్మద్ ఖమ్రుద్దీన్‌ను ప్రభుత్వం తెలంగాణ మైనార్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించింది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తానన్నారు. మైనార్టీ సముదాయంలోని ముస్లింలు, క్రైస్తవులు, బౌద్ధులు, జైనులు, పార్శీల సంక్షేమం కోసం పాటుపడతానన్నారు. కమిషన్ పూర్తి స్థాయిలో ఏర్పాటైన అనంతరం కేసీఆర్ ఆదేశాల మేరకు పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.



'స్వచ్ఛత'పై సర్వే

రాష్ట్రంలో పర్యటించనున్న కేంద్ర బృందం

మున్సిపాలిటీల్లో స్వచ్ఛ భారత్ కింద చేపడుతున్న కార్యక్రమాల ఆధారంగా ర్యాంకులు ఇచ్చేందుకు కేంద్రం నిర్ణయించింది. మెరుగైన ర్యాంకు సాధిస్తే కేంద్రం చేపట్టిన 'స్వచ్ఛ సర్వేక్షణ్ పథకం'లో చోటు కల్పిస్తారు. జనవరి 4వ తేదీ నుంచి దేశంలోని అన్ని మున్సిపాలిటీలను కేంద్ర బృందాలు పరిశీలించి ర్యాంకులివ్వనున్నాయి. తెలంగాణలో పర్యటించనున్న బృందం 73 మున్సిపాలిటీల్లో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించనుంది.

- వికారాబాద్ నుంచి కొలను దివాకర్‌రెడ్డి

స్వచ్ఛత సాధిస్తే నిధులు..

స్వచ్ఛత సాధిస్తే మున్సిపాలిటీలకు దండిగా నిధులను విడుదల చేసేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలో జాతీయ స్థాయిలో గ్రేటర్ హైదరాబాద్ 18వ ర్యాంకు, వరంగల్ మున్సిపాలిటీ 33వ ర్యాంకు సాధించాయి. ఇదే విధంగా లక్షలోపు జనాభా ఉన్న మున్సిపాలిటీలను స్వచ్ఛ సర్వేక్షణకు ఎంపిక చేస్తారు. దీంతో ఆ మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య, స్వచ్ఛత పనులు, ప్లాస్టిక్ నిషేధం తదితర పనులను బట్టి ర్యాంకులను ప్రకటిస్తారు. అనంతరం నిధులను విడుదల చేస్తారు.

వచ్చేస్తోంది కేంద్ర బృందం..

గతంలో లక్ష జనాభాకుపైగా ఉన్న మున్సిపాలిటీలకే సర్వేక్షణ్ పథకాన్ని పరిమితం చేయాలని భావించారు. కానీ ప్రస్తుతం అన్ని మున్సిపాలిటీలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ జనవరి నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ అమలులోకి వచ్చింది. దేశంలో మొత్తం 4,041 మున్సిపాలిటీలను కేంద్ర అధికారుల బృందం పరిశీలించనుంది. తెలంగాణలో 73 మున్సిపాలిటీలను పరిశీలించనున్న నేపథ్యంలో పారిశుద్ధ్య పనులు జోరుగా సాగుతున్నాయి. పనితీరు మెరుగ్గా కన్పిస్తేనే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో చోటు లభించనుంది.

ఊపందుకున్న పనులు..

రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు పక్షం రోజులుగా స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. చెత్త తొలగింపుతోపాటు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సూచిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో మొత్తం 15 అంశాలను పరిగణనలోకి తీసుకుని మార్కులను కేటాయిస్తారు. ఒక్కో మున్సిపాలిటీకి 4000 మార్కులను కేటాయించారు. 1400 మార్కులు పారిశుద్ధ్యం, 1400 మార్కులు పౌర సేవలు, 1200 మార్కులు రికార్డుల నిర్వహణకు కేటాయించారు.

కేంద్రం పర్యటించే మున్సిపాలిటీలు

గ్రేటర్ హైదరాబాద్, ఆదిలాబాద్, భూపాలపల్లి, జనగామ, కాగజ్‌నగర్, కామారెడ్డి, మహబూబాబాద్, మెదక్, వరంగల్ అర్బన్, వనపర్తి, యాదాద్రి భువనగిరి మున్సిపాలిటీలతో పాటు గద్వాల జిల్లాలో రెండు, జగిత్యాలలో నాలుగు, కరీంనగర్ జిల్లాలో మూడు, ఖమ్మం జిల్లాలో మూడు, కొత్తగూడెం జిల్లాలో నాలుగు, మంచిర్యాలలో మూడు, మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు, మేడ్చల్‌లో మూడు, నిర్మల్‌లో రెండు, నాగర్‌కర్నూలు జిల్లాలో నాలుగు, నల్లగొండ జిల్లాలో మూడు, నిజామాబాద్ జిల్లాలో మూడు, పెద్దపల్లిలో రెండు, రంగారెడ్డి జిల్లాలో ఏడు, సిరిసిల్లలో రెండు, సిద్దిపేటలో నాలుగు, సంగారెడ్డిలో ఐదు, సూర్యాపేటలో మూడు, వికారాబాద్‌లో రెండు మున్సిపాలిటీలను కేంద్ర బృందం పరిశీలించనుంది.

పరిశీలించే అంశాలు..

మున్సిపాలిటీలలో తడి, పొడి చెత్త వేరు చేస్తున్నారా.., వాణిజ్య ప్రాంతాల నుంచి చెత్తను సేకరిస్తున్నారా.., చెత్త నుంచి కంపోస్టు తయారీపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారా.., పాఠశాలల్లో స్వచ్ఛత కమిటీల పరిస్థితి, బహిరంగ మల, మూత్ర విసర్జన వంటి అంశాలను కేంద్ర బృందం పరిశీలిస్తుంది. పరిశుభ్రత సందేశాల ఏర్పాటు, వ్యర్థాల శుద్ధి, ప్రతి 500 మీ.లకు డస్ట్‌బిన్‌ల ఏర్పాటు, పెట్రోల్ బంకుల్లో టాయిలెట్ల ఏర్పాటు తదితర అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటారు.

ఉపాధి 'కల్పన'




- ఎంప్లాయ్‌మెంట్ కార్డుపై నిరుద్యోగుల నిరాసక్తి
- యేటేటా తగ్గిపోతున్న రిజిస్ట్రేషన్ల సంఖ్య
- రెన్యూవల్ చేసుకోకపోవడంతో లక్షల్లో రిజిస్ట్రేషన్లు తొలగింపు
- ల్యాప్స్ కార్డుల పునరుద్ధరణకు ముగిసిన గడువు

ఆదిలాబాద్ నుంచి గొడిసెల కృష్ణకాంత్ గౌడ్ :


నోటిఫికేషన్లు లేవు.. కాల్ లెటర్లు రావు.. ఎంప్లాయ్‌మెంట్ కార్డుతో ప్రయోజనం లేదన్న నిరాసక్తత నిరుద్యోగుల్లో కనిపిస్తోంది. గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి. ఈ శాఖ 'ఉత్తదే' అన్న అభిప్రాయం నిరుద్యోగుల్లో నెలకొంది. కొత్తగా రిజిస్ట్రేషన్లు చేసుకునే వారి సంఖ్య రోజురోజుకు తగ్గుతోంది. రెన్యూవల్ చేసుకోకపోవడంతో ఇప్పటివరకు లక్షల్లో రిజిస్ట్రేషన్లను తొలగించారు. ప్రభుత్వం 2000 సంవత్సరం నుంచి ల్యాప్స్ అయిన కార్డుల పునరుద్ధరణకు గత నెల 31 వరకు అవకాశం ఇచ్చింది. అయినా చాలా మంది పునరుద్ధరించుకోలేదు. మొత్తంగా ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్ వ్యవస్థపై నమ్మకం సడలుతోంది.

జిల్లాకో ఉపాధి కల్పన శాఖ..

పాత జిల్లాల్లో ఒకట్రెండు ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలుండేవి. జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన శాఖ కార్యాలయంలో నిరుద్యోగుల సమాచారం నిక్షిప్తం చేసేవారు. ఏజెన్సీ, ఐటీడీఏ ప్రాంతాల్లో ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలు ఇప్పటికీ పని చేస్తున్నాయి. కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత ప్రతి జిల్లాకు ఒక కార్యాలయం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కొత్త రిజిస్ట్రేషన్లతో పాటు రెన్యూవల్స్ ప్రక్రియ జరుగుతోంది. రెండు, మూడేళ్ల కోర్సులు చేసినవారు జిల్లా శాఖలో, నాలుగేళ్లు పైబడి కోర్సులు చేసిన వారు హైదరాబాద్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేసుకోవాలి. సింగరేణి ఉద్యోగాల నియామకాలు, వారసత్వ ఉద్యోగాలకూ ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ కార్డును పరిగణనలోకి తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇతర ఉద్యోగాలకూ ఈ కార్డును ప్రామాణికంగా తీసుకుంటే తప్ప రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరిగే అవకాశం లేదు.



గత మూడేళ్లుగా లాప్స్ అయిన రిజిస్ట్రేషన్లు..



నామమాత్రంగా ప్లేస్‌మెంట్లు..

ఉపాధి కల్పన శాఖ ద్వారా ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో ప్లేస్‌మెంట్ల కోసం సెప్టెంబర్ వరకు 2107 నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఒక్క పోస్టుకు 1:20 చొప్పున 14,081 మంది నిరుద్యోగుల జాబితాను పంపించగా 158 మందికే ఉద్యోగావకాశాలు దక్కాయి. 2016లో 888 మందికి, 2015లో 503 మందికి ఉద్యోగాలొచ్చాయి. ఇంతకు ముందు 10వ తరగతి కాగానే ఎంప్లాయ్‌మెంట్ కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేవారు. ఆ తర్వాత విద్యార్హతలు పెరిగిన కొద్దీ ఆ కార్డులో నమోదు చేసుకోవడం, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గడువు ముగియక ముందే రెన్యూవల్ చేసుకోవడం జరిగేది. అప్పట్లో పలు ఉద్యోగాల నోటిఫికేషన్లు ఎంప్లాయ్‌మెంట్ శాఖ ద్వారానే వచ్చేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల సమాచారం, కాల్ లెటర్లు లేకపోవడంతో పరిస్థితులు మారిపోయాయి. మెరిట్ ఆధారంగా నియామకాలు జరుగుతుండడంతో ఈ ప్రక్రియను ఎవరూ పట్టించుకోవడం లేదు.



‘రుణం’ తీర్చుకోండి..

- రుణాలు చెల్లించాలని ధారూరులో మహిళల ఆందోళన
- తీసుకున్న రుణాలు చెల్లించినా తిరిగి ఇవ్వని బ్యాంకు
- రూ.5 లక్షల రుణాలు చెల్లిస్తే లక్ష ఇస్తామని వెల్లడి

తీసుకున్న రుణాలను సకాలంలో వాయిదాల ప్రకారం తిరిగి చెల్లించి రెండేళ్లు గడుస్తున్నా తిరిగి రుణాలు ఇవ్వకుండా రేపు, మాపంటూ 6 నెలల నుంచి బ్యాంకు అధికారులు తిప్పకుంటున్నారని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధారూరులోని ఎస్‌బీఐ అధికారి, సిబ్బందిపై మహిళలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తీసుకున్న రుణాలు తిరిగి చెల్లిస్తే ఇతర బ్యాంకుల్లో వెంటనే రుణాలు ఇస్తున్న ఇక్కడ మాత్రం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని వాపోయారు. ఇక తాండూరులోనైతే అర్హులైన మహిళల ఎంపిక కోసం నిర్వహించిన సమావేశం అభాసుపాలయ్యేలా జరిగింది. సౌకర్యాల లేమితో మహిళలు ఆందోళన చెంది బుధవారం ధర్నాకు దిగారు.

– ధారూరు (వికారాబాద్)/తాండూరు

సమస్య ఇదీ..

- ధారూరు మండలంలోని 53 మహిళ పొదుపు సంఘాలు ఉన్నాయి. 18 నెలల కిందట ఎస్‌బీఐ నుంచి తీసుకున్న రుణాలను చెల్లించారు.
- అప్పటి నుంచి తిరిగి రుణాలు ఇవ్వాలని మహిళ సంఘాల సభ్యులు కోరుతున్నారు.
- మొత్తం 53 సంఘాలకు ప్రస్తుతం రూ.2.18 కోట్ల రుణాలను ఇవ్వాలి. ఈ రుణాలు మంజూరు చేయాలని కోరుతూ తరచూ బ్యాంకు అధికారులను మహిళా సంఘాల సభ్యులు సంప్రదిస్తున్నారు.
- అయితే రేపు, ఎల్లుండి అంటూ బ్యాంకు చుట్టూ 18 నెలల నుంచి రేపు మాపు అంటూ తిప్పించుకుంటున్నారు.
- ఐకేపీ ఏపీఎం, సీసీలు, ఇతర సిబ్బంది రుణాలను ఇప్పించే మహిళ పొదుపు సంఘాల డాక్యుమెంట్లు తయారు చేసి బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్, సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. అయినా రుణాలను మాత్రం ఇవ్వకండా మొండికేస్తున్నారు.
- రుణాలు వెంటనే విడుదల చేయాలని ఆందోళన బాట పట్టారు. ఇది కేవలం ధారూరు మండలంలోనే కాదు మిగతా మండలాల్లో ఉందని తెలుస్తోంది.
- నిర్ణీత సంవత్సర లక్ష్యం పూర్తి చేయకుండా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని మహిళల ఆరోపణ.



ధారూరులో ఆందోళన చేస్తున్న అనంత పద్మనాభ మహిళ పొదుపు సంఘం

రుణాలు ఇచ్చేందుకు



మహిళ పొదుపు సంఘాలకు కొత్త రుణాలు ఇవ్వడానికి, తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి రెన్యూవల్ చేసే సంఘాలకు బ్యాంకు అధికారులు సతాయిస్తున్నారు. మేనేజర్ లేరనే సాకుతో రుణాలను ఇవ్వకండా 18 నెలల నుంచి కాలం వెళ్లదీస్తున్నారు. నెల, రెండు నెలలు కాకుండా రెండేళ్లుగా రుణాలు చెల్లించలేదు. ఈ ఆర్థిక సంవత్సరం రూ.7.16 కోట్లు మహిళ పొదుపు సంఘాలకు గ్రౌండింగ్ చేయించాలనే లక్ష్యం ఉన్నా బ్యాంకులు సహకరించడం లేదు. సంఘాలకు రుణాలు ఇప్పించేందుకు అన్ని పత్రాలు సిద్ధం చేసినా ఫలితం ఉండడం లేదు.

– దేవయ్య, ఏపీఎం, ధారూరు

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం..

మహిళా పొదుపు సంఘాలకు రుణాలు ఇచ్చే విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వారి ఆదేశాల మేరకు రుణాలను పంపిణీ చేస్తాం. మేనేజర్ లేక కొంత జాప్యం జరుగుతోంది. వాస్తవంగా రుణాలు ఇవ్వాలి. మార్చి వరకు అన్ని అర్హత కలిగిన సంఘాలకు రుణాలు ఇవ్వడానికి ప్రయత్నిస్తాం.

– జయపాల్, ఫీల్డ్ ఆఫీసర్, ఎస్‌బీఐ, ధారూరు



తాండూరు మున్సిపాలిటీలో నేలపై కూర్చున్న మహిళలు



మున్సిపల్ కార్యాలయంలో ఇరుకుగా కూర్చున్న మహిళలు

రుణ బాధలు

అధికారుల తీరుతో పొదుపు సంఘాల మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తాండూరులోని ఆంధ్రా బ్యాంకు పరిధిలోని పొదుపు సంఘాల మహిళలు, స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు అందించేందుకు అర్హుల ఎంపిక బుధవారం చేపట్టారు. తమ బ్యాంకు పరిధిలోని మహిళా సంఘాల సభ్యులకు తుది విచారణ చేసేందుకు అధికారులు తాండూరు మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. విచారణకు హాజరైన వారికే రుణాలు అందుతాయని హెచ్చరించడంతో మహిళ సంఘాల సభ్యులు వందల సంఖ్యలో వచ్చారు. మహిళా సంఘాలకు రుణాల ఎంపిక ప్రక్రియకు అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. కార్యాలయం ఎదుట, నేలపైనే కూర్చుని మహిళలు ఇబ్బందులు పడ్డారు. పలువురు మహిళలు పసిపిల్లలను ఎత్తుకొని వచ్చి ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నేలపైనే కూర్చున్నా రు. మెప్మ సిబ్బంది కాని మున్సిపల్ అధికారులు కాని మహిళలకు కనీస మర్యాద కరువైంది. దీంతో మహిళలు మున్సిపల్ చైర్‌పర్సన్ సునీత ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల ఇబ్బందులను చూసి మున్సిపల్ టీడీపీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ సుమిత్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమన్వయ లోపంతో ఈ పరిస్థితి ఏర్పడిందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

– తాండూరు:



మెప్మా సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కౌన్సిల్ ఫ్లోర్ లీడర్



కార్యాలయం ఎదుట మెట్లపై మహిళల పడిగాపులు



ప్రదర్శనలను తిలకిస్తున్న న్యాయ నిర్ణేతలు



తెలంగాణ సంస్కృతిపై నృత్యం



యువజనోత్సవంలో పాటలు పాడుతున్న యువకులు

ఆటాపాట అదుర్స్

- ఘనంగా జిల్లా స్థాయి యువజనోత్సవాలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- ప్రతిబింబించిన దేశ, తెలంగాణ సంస్కృతి
- అభినందించిన వికారాబాద్ ఎమ్మెల్యే సంజీవరావు, జిల్లా అధికారులు

వికారాబాద్ అర్బన్/ అనంతగిరి:

తెలంగాణ సాంస్కృతికి మన ప్రాంత నృత్యాలు అద్దం పట్టేలా ఉన్నాయని వికారాబాద్ ఎమ్మెల్యే సంజీవ రావు తెలిపారు. రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సాంస్కృతిక పోటీలు బుధవారం వికారాబాద్‌లోని అంబేడ్కర్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామీణ పిల్లలు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచి నైపుణ్యం ఉంటుందని. వారిలో దాగిఉన్న సాంస్కృతిక ప్రతిభను వెలకి తీసేందుకు యువజన వారోత్సవాలు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. ఉమ్మడి జిల్లాగా ఉన్న సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినా ఈ ప్రాంత కళాకారులు పెద్దగా పాల్గొనే వారు కాదన్నారు. ఈ పోటీలు జరుగుతున్నట్లు కూడా సమాచారం ఉండేది కాదన్నారు. కొత్త జిల్లా ఏర్పాటు గ్రామీణ ప్రాంత కళాకారులకు మంచి అవకాశం దక్కుతుందన్నారు. కళాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంత కళాకారుల్లో ఎంతో నైపుణ్యం ఉందన్నారు. ఇలాంటి ఉత్సవాలతో మన సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునేందుకు అవకాశం ఉంటుం దని తెలిపారు. జిల్లాలోని అన్నీ మండలాల నుంచి సుమారు 320 మంది కళాకారులు పోటీల్లో పాల్గొన్నారు. తెలంగాణ, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రదర్శనలు ఉన్నాయి. సుమారు 12 విభాగాల్లో సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. రెండేళ్లుగా జిల్లాస్థాయిలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి హన్మంత్ రావు తెలిపారు. నిర్వహించినట్లు తెలిపారు. న్యాయనిర్ణేతలుగా జ్వాలముఖి, రాధికలు నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ జిల్లా అధికారి పుష్పలత, డీడబ్ల్యూఓ జోత్స్న, ఎంపీపీ భాగ్యలక్ష్మీ, జెడ్పీటీసీ సభ్యుడు ముక్తార్ షరీఫ్, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గన్నారు.

విజేతల వివరాలు:

- వివిధ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన వారు వీరే..
- **హార్మోనియం:** శివకుమార్, యాదగిరి, తిరుమలేశ్
- **తబలా:** మహేశ్‌కుమార్, శివకుమార్, దేవయ్య
- **ఫ్లూట్:** యాదగిరి, అనిల్‌కుమార్
- **భరతనాట్యం:** భవాని, నేహ
- **కూచిపూడి:** పూజశ్రీ, శ్రావణి
- **జానదప నృత్యం:** బృందం (గ్రూపు) విభాగంలో నికిత బృందం, రమేశ్ బృందం, ఆశ్రమం బృందం
- **జానపద సంగీతం:** బృందం (గ్రూపు) విభాగంలో సలావుద్దీన్ బృందం, జనార్దన్ బృందం, అనిల్ బృందం
- **నాటిక:** దేవయ్య బృందం
- **వకృత్వం:** జయశ్రీ, అపర్ణ



ప్రజాప్రతినిధులు, అధికారులకు డప్పు దరువులతో కళాకారుల స్వాగతం



శాస్త్రీయ నృత్యం చేస్తున్న యువతి



విద్యార్థిని సంప్రదాయ ప్రదర్శన



కోయదొరల నృత్యం

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కావాలి



మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే నాయకులు

- మహిళా దినోత్సవంగా సావిత్రిబాయి పూలే జయంతిని జరపాలి
- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి: సంఘ సంస్కర్త, భారత మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాపూలే జయంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి కోరారు. ఈ విషయమై తాను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని తెలిపారు. సావిత్రి బాపూలే జయంతి సందర్భంగా బుధవారం పరిగి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరిగి, దోమ, పూడూరు మండలాల మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మహిళా సాధికారత అంశంపై ఎమ్మెల్యే మాట్లాడారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు ఉంటేనే నిజమైన సాధికారిత అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వం రాజ్యసభలో మహిళా బిల్లు పాస్ చేయించిందని గుర్తు చేశారు. ఇప్పుడు పూర్తి మెజార్టీ ఉన్న బీజేపీ మహిళా బిల్లు దిగువ సభలో కూడా ఆమోదించాలని కోరారు. తెలంగాణలో అయితే కనీసం మహిళా మంత్రే లేకపోవడం ప్రభుత్వం మహిళలపై చూపుతున్న వివక్షకు నిదర్శనమని విమర్శించారు. జాతీయ మహిళా దినోత్సవంగా సావిత్రిబాపూలే జయంతిని జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు లాల్‌కృష్ణప్రసాద్, నియోజకవర్గ అధ్యక్షుడు చిన్ననర్సింహులు, ఎంఈఓలు హరిశ్చందర్, అంజిలయ్య, పరిగి సర్పంచ్ విజయమాల, ఉప సర్పంచ్ పద్మ, మహిళా సంఘం అధ్యక్షురాలు అనూష, టీవీవీ మహిళా విభాగం నాయకులు విజయలక్ష్మి, లక్ష్మి, వివిధ సంఘాల నాయకులు చెర్క సత్యయ్య, రామ కృష్ణధనేశ్వర్, సిద్దార్థ్, శేఖర్, లఖ్నాపూర్ శ్రీను, రవికుమార్, నర్సింహులు, బిచ్చయ్య, రామాంజనేయులు, విజయ్ కుమార్, ఉస్మాన్, వెంకటయ్య, మోయిజ్ పాల్గొన్నారు.

జల విహార్‌లో 'వన' సుందరి





సాక్షి, హైదరాబాద్: మహిళలకు ఇష్టమైన ఫ్లేవర్స్‌లో వివిధ రకాల బాడీ, బాత్ ఉత్పత్తులను 'వన' సంస్థ నగరంలో అందు బాటులోకి తెచ్చింది. బుధవారం సాయంత్రం జలవిహార్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ ఉత్పత్తులను ఆస్ట్రేలియా మిస్ వరల్డ్ ఎస్మా వొలోడర్ మార్కెట్‌లోకి లాంచ్ చేశారు. తమ ఉత్పత్తులు సిటీ మహిళలకు ఎంతగానో నచ్చుతాయని వన సంస్థ ఫౌండర్ సైబా ఇస్మాయిల్, కో ఫౌండర్ వనజా ఇస్మాయిల్ తెలిపారు. ఇందులో 100కు పైగా ఫ్లేవర్స్ ఉన్నాయని, త్వరలో సిటీలో ఔట్‌లెట్ ప్రారంభిస్తామని చెప్పారు.

విరాళాలతో వేదిక నిర్మాణం



వేదికను ప్రారంభించిన అనంతరం ఉపాధ్యాయ బృందంతో ఎంపీపీ

బషీరాబాద్: మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పట్టుదలతో వేదికను నిర్మించారు. పాఠశాలలో ఇన్ని రోజులు వేదిక లేక ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. దీన్ని గమనించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఫైమూదబేగం ఉపాధ్యాయుల బృందం, ఎంపీపీ కరుణ, సర్పంచ్ జయమ్మ సహకారంతో విరాళాలు పోగు చేసి అందంగా వేదకను నిర్మించారు. బుధవారం ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీ నరేష్ చౌహాన్ చేతుల మీదుగా ప్రారంభించారు. పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయుల చేస్తున్న కృషిని వారు కొనియాడారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు రామానుజ, ఉమాదేవి, అరుణ, నర్మద, శ్రమణి, భేదేవి, నందన, పద్మ, రాజశ్రీ, పల్లవి వేధిక నిర్మాణానికి తమ వంతుగా సహకారం చేశారు. విద్యార్థులు వేదికకు బొమ్మలు గీసి రంగులు అద్దారు.

తాండూరులో కంది బోర్డు ఏర్పాటు చేయాలి

బీజేపీ జిల్లా కార్యదర్శి హన్మంతు



యాలాల: తాండూరులో కంది బోర్డు ఏర్పాటు చేసేలా ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా కార్యదర్శి, సంగెంకుర్దు సర్పంచ్ కోలుకుంది హన్మంతు బుధవారం డిమాండ్ చేశారు. ఇటీవల పట్టణంలో ఏర్పాటు చేసిన కంది కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అవకతవకలతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కూడా దళారులు వచ్చి కొనుగోలు చేస్తున్నారన్నారు. ఈ విషయంలో అటు మార్కెటింగ్ శాఖ కానీ ఇతర అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంలో అధికారులు దృష్టిసారించి రైతులకు మేలు కలిగేలా చూడాలన్నారు. తాండూరు ప్రాంతంలో కంది బోర్డు ఏర్పాటుకు స్థానిక మంత్రితో పాటు వివిధ పార్టీల నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ముందుకు రావాలని కోరారు. కంది బోర్డు ఏర్పాటుతో స్థానిక రైతులకు ఎంతో లాభం చేకూరే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

అడవుల చుట్టూ కందకాలు

ధారూరు ఫారెస్టు రేంజర్ వెంకటయ్యగౌడ్



కందకాలను పరిశీలిస్తున్న ఫారెస్టు రేంజర్ సీహెచ్ వెంకటయ్యగౌడ్

ధారూరు: జిల్లాలోని అడవులను రక్షించేందుకు చుట్టూ కందకాలను తవ్విస్తున్నట్లు ధారూరు ఫారెస్టు రేంజ్ రేంజర్ సీహెచ్ వెంకటయ్యగౌడ్ అన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని దోర్నాల్ అడవిలో తవ్వుతున్న కందకాలను పరిశీలించారు. రాష్ట్ర ఫారెస్టు సీసీఎఫ్ కుకురేటి, జిల్లా ఫారెస్టు అధికారి శ్రీలక్ష్మిల ఆదేశానుసారం జిల్లాలోని తాండూర్ ఫారెస్టులో 60 కిలోమీటర్లు, పరిగిలో 15 కిలోమీటర్లు, వికారాబాద్‌లో 12 కిలోమీటర్లు, ధారూరులో 90 కిలోమీటర్ల మేరకు అటవిశాక ద్వారా కందకాలను తవ్విస్తున్నటుల ఆయన వివరించారు. ధారూరు రేంజ్‌లోని దోర్నాల్, రాస్నం ఫారెస్టు బీట్లలో 90 కిలోమీటర్ల కందకాలను తవ్విస్తున్నట్లు ఆయన వివరిచంచారు. ఆయా గ్రామాల సర్పంచులు ఈ మేరకు ఫిర్యాదు చేశారని అన్నారు. అడవుల పక్కనే ఉన్న పొలాల్లోకి అడవి జంతువులు వచ్చి పంటలను పాడు చేస్తున్నట్లు వారు తమ దృష్టికి తీసుకవచ్చారని తెలిపారు. కందకాలను తవ్విస్తే అడవి జంతువులు రావని సర్పంచులు సూచించారన్నారు. అడవి జంతువులు బయటకు వెళ్లకండా, గ్రామాల్లోని మేకలు, గొర్రెలు, పశువులు అడవిలోకి రాకుండా ఈ కందకాలు ఉపయోగపడతాయని, రైతుల పంట పొలాలు నాశనం కావని ఆయన వివరించారు.

చేతిరాత.. మారెను భవిత

- అక్షరాలను అందంగా రాస్తున్న విద్యార్థులు
- ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులు



చేతిరాత సాధన చేస్తున్న విద్యార్థులు

కరన్‌కోట్:

చక్కని చేతిరాత ఎవరినైనా ఆకట్టుకుంటోంది. కరన్‌కోట్ ఉన్నత పాఠశాలకు చెందిన కొంతమంది విద్యార్థులు అందమైన చేతిరాతను రాయడం నేర్చుకుని మిగితావారిని సైతం రాసేలా ప్రోత్సహిస్తున్నారు. పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు సూచనలతో విద్యార్థులు చక్కటి చేతిరాతను సొంతం చేసుకున్నారు. విద్యార్థులందరికీ చేతిరాత ఉపయుక్తంగా మారింది. గతంలో అక్షరాలు అందంగా రాయని వారు సైతం ప్రస్తుతం అందంగా రాస్తున్నారు. ఉపాధ్యాయుల సహకారంతో సాధనతో విద్యార్థుల చేతిరాత మారటంతో రెట్టింపు ఉత్సాహంతో చదువులో రాణిస్తున్నారు. ఇదే ఉత్సాహంతో పదో తరగతిలో మంచి మార్కులు సొంతం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ముత్యాల్లాంటి అక్షరాలు సొంతం చేసుకున్న విద్యార్థుల వివరాలు వారి మాటల్లోనే.

పరీక్షల్లో మార్కులు పెంచుకున్నా



ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చేతి రాను మార్చుకున్నా. గతంలో చేతి రాత బాగా లేక పరీక్షలలో తక్కువ మార్కులు వచ్చాయి. చేతి రాత మెరుగవడంతో పరీక్షల్లో మార్కులు పెరిగాయి. పైగా చదువుపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నా. ఉన్నత చదువులలో మార్కులు తెచ్చుకోవడానికి చక్కని చేతిరాత ఎంతో దోహదపడుతోంది.

–సరిత, విద్యార్థిని, పదో తరగతి

ఉపాధ్యాయుల సహకారం మరువలేనిది



ఉపాధ్యాయులందరూ ప్రతి విద్యార్థి చేతిరాత చక్కగా ఉండేలా చూస్తున్నారు. మంచి రాత రాసేలా ప్రోత్సహిస్తున్నారు. గుండ్రని అక్షరాలు రాసేలా నిత్యం శిక్షణ అందిస్తున్నారు. రాత బాగుంటే తలరాత మారుతుందని చెప్పడంతో తెలుగు అంగ్లం, హిందీ అంశాలతో అక్షరాలన్నీ అందంగా రాస్తున్నా.

–మౌనిక, విద్యార్థిని, కరన్‌కోట్

చేతిరాత మెరుగుపడింది



ఉపాధ్యాయుల సహకారంతో చేతిరాత మెరుగుపడింది.అందంగా రాయడం అలవర్చుకున్నా. అక్షరాలు చక్కగా రాస్తుడటంతో పరీక్షలలో మార్కులు పెరుగుతున్నాయి. చేతిరాతతోనే మంచి మార్కులు సాధించడంలో సఫలీకృతం అయ్యా. తరగతిలో మొదటి స్థానం రావడానికి ప్రయత్నం చేస్తున్నా.

–నవనీత, విద్యార్థిని

నో ట్రాఫికర్!

- ప్రధాన రహదారులతో పాటు గల్లీలపైనా కెమెరా కన్ను
- ట్రాఫిక్ ఇబ్బందుల గుర్తింపునకు తొలి ప్రాధాన్యం
- ఇకపై రోజుకు 5 వేల ఈ–చలాన్ల జారీకి అవకాశం



ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్

సాక్షి, హైదరాబాద్: బషీర్‌బాగ్‌లోని నగర పోలీసు కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ కమాండ్ సెంటర్‌ను (టీసీసీ) రాష్ట్ర డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. దీంతో పాటు ఫేషియల్ రికగ్నైజేషన్, వీడియో ఎన్‌హ్యాన్స్‌మెంట్, ఎమర్జెన్సీ రెస్పాన్స్ యూనిట్‌లతో కూడిన టెక్నాలజీ ఫ్యూజన్ సెంటర్‌ను ఆయన ఆవిష్కరించారు. టీసీసీ ఏర్పాటుతో ట్రాఫిక్ ఇబ్బందులపై నిఘా పెరగటంతో పాటు ఉల్లంఘనలకూ సాంకేతికంగా చెక్ చెప్పడానికి ఆస్కారం ఏర్పడనుంది.

ట్రాఫిక్ జామ్స్ తక్షణం గుర్తింపు...

సిటీలోని ప్రధాన రహదారుల్లో ఎక్కడైనా ట్రాఫిక్ జామ్ అయితే... ఆ మార్గంలో వెనుక వచ్చే వాహనాలు సైతం ఆగిపోవాల్సిందే. టీసీసీతో ఈ సమస్యకు పరిష్కారం దొరకనుంది. నగరంలోని వివిధ జంక్షన్లలో ఉన్న 350 ట్రాఫిక్ వింగ్ సీసీ కెమెరాలతో పాటు కీలక మార్గాల్లో ఉన్న మరో 1500 సీసీ కెమెరాలను ఈ సెంటర్‌లో అనుసంధానించారు. ఇక్కడి సిబ్బంది అవసరాలకు తగ్గట్టు, ఎంపిక చేసుకున్న మార్గాలపై వీటి ద్వారా నిత్యం కన్నేసి ఉంచుతారు. ఎక్కడా ట్రాఫిక్ జామ్ ఏర్పడితే తక్షణం ఆ విషయాన్ని గుర్తించి క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేస్తారు. అవసరమైతే అదనపు సిబ్బందిని మోహరించాల్సిన ఆవశ్యకతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతారు.

ప్రస్తుతం నగర వ్యాప్తంగా 13 ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు వేరియబుల్ సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేశారు. ఇవన్నీ టీసీసీతో అనుసంధానించి ఉంటాయి. ఓ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడిన విషయాన్ని వీటి ద్వారా అదే మార్గంలోకి రావడానికి ముందే ఆ వైపుగా వస్తున్న వాహనచోదకులకు ఈ బోర్డుల ద్వారా సమాచారం ఇస్తారు. ట్రాఫిక్ జామ్‌ను తప్పించుకుని వెళ్ళడానికి అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ మార్గాలనూ సూచిస్తారు. టీసీసీలోని సిబ్బంది సైనేజ్ బోర్డులతో పాటు ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లోనూ ఈ విషయాలను అప్‌డేటెడ్‌గా పొందుపరుస్తూ ఉంటారు. అవసరమైన సందర్భాల్లో టీసీసీ నుంచే నగరంలోని జంక్షన్లలో ఉన్న సిగ్నల్స్‌ను సైతం నిర్వహించే అవకాశం ఉంది.

రోజుకు 5 వేల ఈ–చలాన్లు...

నగర వ్యాప్తంగా కొన్నేళ్ళుగా నాన్–కాంటాక్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విధానం అమలవుతోంది. దీని ప్రకారం ఉల్లంఘనులకు స్పాట్ చలాన్లు, ఈ–చలాన్లు జారీ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఉండే సిబ్బంది తన చేతిలో ఉండే కెమెరాలతో తీసిన ఉల్లంఘనుల ఫొటోల ఆధారంగా ట్రాఫిక్ కమిషనరేట్ నుంచి ఈ– చలాన్లు జారీ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ విధానంలో జారీ అవుతున్న ఈ–చలాన్ల సంఖ్య రోజుకు గరిష్టంగా 2 వేలు ఉంటోంది. ఇకపై టీసీసీలో అధికారులూ తమ దృష్టికి వచ్చిన ఉల్లంఘనల్ని గుర్తించి, నేరుగా ఈ–చలాన్లు జారీ చేసే ఆస్కారం ఏర్పడింది. దీంతో ప్రతి రోజూ గరిష్టంగా 5 వేల చలాన్లు జారీ చేయవచ్చు.

ప్రమాదకర ఉల్లంఘనలే...

టీసీసీలో విధులు నిర్వర్తించే సిబ్బంది తాము కోరుకున్న జంక్షన్, రహదారిని సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించవచ్చు. ఇలా చేస్తున్న సందర్భంలో ఏదైనా ఉల్లంఘన దృష్టికి వస్తే.. అక్కడ నుంచే వాహనం నెంబర్ క్యాప్చర్ చేసి ఈ–చలాన్ పంపి చేస్తారు. అయితే టీసీసీని ప్రధానంగా ట్రాఫిక్ నియంత్రణకే వినియోగించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు.

అత్యవసర స్పందన కోసం...

అత్యవసర సమయాల్లో స్పందించడానికి ఎమర్జెన్సీ రెస్పాన్స్ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. డయల్ 100, 112లకు వచ్చే కాల్స్ ఇక్కడి సిబ్బందికి చేరతాయి. ఈ యూనిట్‌లో ఉండే వీడియో వాల్‌పై సిటీలోని గస్తీ వాహనాలు ఎక్కడ ఉన్నాయనేది జీపీఎస్ పరిజ్ఞానం ఆధారంగా కనిపిస్తూ ఉంటుంది. దీంతో కాల్ చేసిన వ్యక్తికి సమీపంలో ఉన్న గస్తీ వాహనాలను గుర్తించే సిబ్బంది కాల్‌ను వారికే డైవర్ట్ చేస్తారు. టీసీసీలో అంతర్భాగంగా ఏర్పాటైన సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఫేస్‌బుక్, ట్విటర్, వాట్సాప్ తదితరాల ద్వారా వచ్చే ఫిర్యాదుల్ని పర్యవేక్షిస్తుంటుంది. ఇందులో ప్రజలు అడిగే వివిధ రకాలైన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం, సందేహాలను నివృత్తి చేయడం వంటి బాధ్యతలు చేపడుతుంది.

స్వచ్ఛతపై కేంద్ర బృందం పరిశీలన

- నేడు ఢిల్లీ నుంచి అధికారుల బృందం రాక
- హడావుడి పనులు చేసిన వికారాబాద్ మున్సిపల్ అధికారులు

వికారాబాద్ అర్బన్:

స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా నెల రోజులుగా సిబ్బంది చేపట్టిన పనులు ఎంతో అభినందనీయమని వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ అన్నారు. వికారాబాద్‌లోని 12వ వార్డు వెంకటపూర్ తండాలో బుధవారం పారిశుద్ధ్యంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్, స్థానిక నాయకులు కిషన్‌నాయక్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా నెల రోజులుగా పలు కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు కూడా సహకరించాలని కోరారు. తడి, పొడి చెత్తను వేరు చేసి చెత్త సేకరణ బండికి ఇవ్వాలని సూచించారు. అనంతరం 12వ వార్డులోని పలు వీధుల్లో తిరిగి సమస్యలను పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి పారిశుద్ధ్యంపై సిబ్బంది అవగాహన కల్పించారు. మున్సిపల్ యాప్ స్టిక్కర్లను తలుపులకు అతికించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి, శానిటేషన్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ ఏసుదాసు, జవాన్లు చిన్నయ్య, వినోద్, ఈశ్వర్ తదితరులు ఉన్నారు.


మున్సిపల్ సిబ్బందికి బహుమతులు ఇచ్చి అభినందిస్తున్న చైర్మన్

దుకాణాదారులకు 2,500 జరిమానా

మున్సిపల్ సిబ్బంది బుధవారం వికారాబాద్‌లోని పలు కిరాణ దుకాణాలపై తనిఖీలు చేశారు. దీంతో పలు దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు లభించాయి. నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న వ్యాపారులకు జరిమానాలు వేశారు. బుధవారం సుమారు రూ.2,500 జరిమానాలు విధించారు. వ్యాపారులు తమ హెచ్చరికలను పట్టించుకోకుండా ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు డిల్లీ బృదం రాక

స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా వికారాబాద్ మున్సిపల్‌లో సుమారు 34 విభాగాల్లో సేవలను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వ బృందం నేడు బుధవారం రానుంది. మున్సిపల్ అధికారులతో కాకుండా ఈ బృందం సభ్యులను నేరుగా కాలనీలకు వెళ్లి ఆయా అంశాలపై, మున్సిపల్ సేవలపై ప్రజలను అడిగి తెలుసుకుంటారు. ప్రధానంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మొక్కల పెంపకం, చెత్త సేకరణ, డ్వాక్రా సంఘాల పనితీరుపై కూడా ఆరా తీస్తారు. స్థానిక ప్రజలు చెప్పే దానిపైనే మున్సిపల్‌కు కేంద్ర అధికారులు మార్కులు కేటాయించనున్నారు. అధికారుల పర్యవేక్షణను ఢిల్లీ నుంచి మరో బృందం ఆన్‌లైన్‌లో పర్యవేక్షించనుంది.


పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ సిబ్బంది

అతితక్కువ ఖర్చుతో ఎల్ఈడీ

నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ హీరోషీ అమానో


మాట్లాడుతున్న హీరోషీ అమానో, చిత్రంలో హెచ్‌సీయూ వీసీ అప్పారావు

హైదరాబాద్: ఎల్ఈడీ లైట్లు అతి తక్కువ ఖర్చుతో అత్యుత్తమ సాంకేతిక పద్ధతిలో తయారవుతాయని 2014 నోబెల్ గ్రహీత (ఫిజిక్స్) ప్రొఫెసర్ హీరోషీ అమానో పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ' బ్లూ లెడ్స్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఎలక్ట్రానిక్స్ ఫర్ డెవలపింగ్ సస్టేనాబుల్ స్మార్ట్ సొసైటీ ' అనే అంశం పై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ హీరోషీ అమానో మాట్లాడుతూ ..భౌతిక శాస్త్రంలో 2014 సంవత్సరంలో అక్కసాకీ, నకమురాలతో కలిసి నోబెల్ బహుమతిని పొందామన్నారు. 21వ శతాబ్దం లైటింగ్ మన చుట్టూ ఉన్న నగరాల్లోని ప్రతి వీధిలో ఎల్ఈడీ బల్బులే దర్శనమిచ్చేలా ప్రణాళికలతో ముందు కెళ్తున్నారని పేర్కొన్నారు.

'బీజేపీ పాలనలో దాడులు'

హైదరాబాద్: కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి బడుగు బలహీన వర్గాలను అణగదొక్కుతూ అగ్రకులాల పెత్తనం నడుస్తుందని మాజీ ఎంపీ హనుమంతరావు అన్నారు. వీహెచ్ మాట్లాడుతూ.. పూలే,అంబేద్కర్ జాతర, చైతన్య ప్రచార రథాన్ని బుధవారం లోయర్‌ట్యాంకుబండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీహెచ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, ప్రజాయుద్ధ నౌక గద్దర్‌లు మాట్లాడారు. అన్ని కులాలకు స్థలాలు కేటాయించి, భవనాలు నిర్మిస్తున్న ముఖ్యమంత్రి అంబేద్కర్,పూలే భవనాలు ఎందుకు నిర్మించడం లేదని ప్రశ్నించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై,మైనార్టీలపై దాడులు పెరిగాయన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఇంటి పార్టీ అధ్యక్షుడు చెరుకు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పుత్ర కామేష్టి యాగం పూర్తి

నర్సాపూర్: మెదక్‌జిల్లా నర్సాపూర్‌లోని సువిజ్ఞాన ఆశ్రమంలో బుధవారం వ్యవస్థాపకులు ఆచార్య సత్యవీర్‌స్వామీజీ ఆధ్వర్యంలో పుత్ర కామేష్టి యాగం నిర్వహించారు. పుష్యమాసంలో పుష్యమీ నక్షత్రంనాడు ఈ యాగం చేస్తే, యాగంలో వాడే ఔష ధాలు మంచి ఫలితాలను ఇస్తాయని ఆయ న పేర్కొన్నారు. అందుకే ఈ రోజు యాగం చేశామన్నారు. ఇందులో 45 మంది దంపతులు పాల్గొన్నారని చెప్పారు. అనంతరం వారికి యోగాసనా లు, ప్రాణాయామం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. యాగం నిర్వహణలో స్వామీజీతోపాటు, యోగా సిద్ధిరాములు పాల్గొన్నారు. ఇంకా వివరా లు తెలుసుకోవాలనుకుంటున్నవారు 9248828666 నంబరులో సంప్రదించవచ్చని సూచించారు. యాగం మళ్లీ ఈ నెల 31న జరుగుతుందన్నారు.


యాగం చేయిస్తున్న ఆచార్య సత్యవీర్‌స్వామిజీ


యాగంలో పాల్గొన్న దంపతులు

'బెస్టాఫ్ త్రీ'లో పంజగుట్ట!

జాతీయ స్థాయిలో ఎంపికైన సిటీ ఠాణా

సాక్షి, హైదరాబాద్:

లైంగిక ఆరోపణ కేసులో ప్రముఖ గజల్ గాయకుడు కేసిరాజు శ్రీనివాస్‌ను అరెస్టు చేయడంతో తెలుగు రాష్ట్రాల్లో పంజగుట్ట ఠాణా పేరు మారుమోగింది. ఈ మోడల్ పోలీసుస్టేషన్ పేరు మరో మూడు రోజుల్లో దేశవ్యాప్తంగానూ వినిపించనుంది. కేంద్రం ఆధీనంలోని హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ) ఈ పోలీసుస్టేషన్‌ను దేశంలోనే 'బెస్టాఫ్ త్రీ'ల్లో ఒకటిగా ఎంపిక చేయడమే దీనికి కారణం. శనివారం నుంచి మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ప్రారంభంకానున్న 52వ వార్షిక డీజీపీలు, ఐజీపీల సదస్సులో కేంద్రం పంజగుట్ట పోలీసులకు అవార్డు అందించనుంది. 51వ డీజీపీల సదస్సు 2016లో హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీసు అకాడమీలో జరిగింది. అప్పుడు 'ఉత్తమ పోలీసు స్టేషన్ల' గుర్తింపును తీర్మానంగా చేశారు. మౌళిక వసతులు, పనితీరు, ప్రజల మన్నన తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటూ దేశంలోనే ఉత్తమంగా నిలిచే పది ఠాణాలను గుర్తించాలని, వాటిలో మూడింటిని బెస్టాఫ్ త్రీగా ఎంపిక చేసి అవార్డులు ఇవ్వాలని ఆ సదస్సులో నిర్ణయించారు. 2017 డిసెంబర్‌లో జరగాల్సిన 52వ వార్షిక సదస్సు ఈ నెలకు వాయిదా పడింది. మధ్యప్రదేశ్ గ్వాలియర్‌లోని టెక్కెన్‌పూర్‌లో ఉన్న బీఎస్ఎఫ్ అకాడెమీలో శనివారం నుంచి మూడు రోజుల పాటు ఈ సదస్సు జరుగనుంది.

నెలన్నర అధ్యయనం తర్వాత ఎంపిక...

దేశ వ్యాప్తంగా పది ఉత్తమ పోలీసుస్టేషన్లను ఎంపిక చేయాల్సిన బాధ్యతల్ని ఎంహెచ్ఏ క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియాకు అప్పగించింది.

కేంద్రం ఆధీనంలోని ఈ విభాగం 2017లో దేశంలోన్ని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఎంట్రీలను ఆహ్వానించింది. మొత్తమ్మీద 140 పోలీసుస్టేషన్లు పోటీపడగా... అత్యధికంగా మహారాష్ట్రలోని పుణే కమిషనరేట్ నుంచి 16 ఎంట్రీలు వచ్చాయి. ఏపీ నుంచి రెండు పోలీసుస్టేషన్లు, తెలంగాణ నుంచి హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్, పంజగుట్ట ఠాణాలకు సంబంధించిన ఎంట్రీలు వెళ్ళాయి. 140 ఎంట్రీలను పరిగణలోకి తీసుకున్న ఈ విభాగం కొన్నింటిని షార్ట్ లిస్ట్ చేసింది. వాటిలో జూబ్లీహిల్స్, పంజగుట్ట కూడా ఉన్నాయి. క్వాలిటీ కంట్రోల్‌కు చెందిన ఓ ప్రత్యేక బృందం గతేడాది హైదరాబాద్ చేరుకుని దాదాపు నెలన్నర పాటు రహస్యంగా ఈ రెండు ఠాణాల పనితీరు, వాటిలోని మౌలిక సదుపాయాలు తదితర అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసింది.

ఒక్కో పోలీసుస్టేషన్ పరిధి నుంచి 100 మందిని ఎంపిక చేసుకుని వారి అభిప్రాయాలు తీసుకుంది. వీరిలో ఠాణాకు వచ్చిన బాధితులు, దాని చుట్టుపక్కల నివసించే వారు, పోలీసుస్టేషన్ పరిధిలోని విద్య, వ్యాపార సంస్థలతో పాటు స్వచ్ఛంద సంస్థల నుంచి వివరాలు సేకరించింది.

అత్యంత క్లిష్టమైన ఎంపిక విధానం...

క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియా ఎంపిక విధానం అత్యంత క్లిష్టంగా ఉంటుంది. తొలుత అభిప్రాయాలు సేకరించినప్పుడు కనీసం 80 శాతం మంది పోలీసుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేయాల్సి ఉంటుంది. ఇది పూర్తయిన తర్వాత క్వాలిటీ కంట్రోల్ విభాగానికి చెందిన బృందం ఆ ఠాణాకు సంబంధించి ఇతర అంశాలను పరిశీలిస్తుంది.

ఆకస్మికంగా ఆ పోలీసుస్టేషన్‌ను సందర్శించే బృంద సభ్యులు మౌలిక వసతులు, వాటి నాణ్యతా ప్రమాణాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తారు. కేసుల దర్యాప్తు తీరుతెన్నులు, నేరగాళ్ళకు శిక్షలు పడుతున్న శాతం, రికవరీలతో పాటు ఠాణా పరిశుభ్రత, పచ్చదనంతో అక్కడి పోలీసుల ప్రవర్తన, విధి నిర్వహణ తీరు, ఫైళ్ళ నిర్వహణలను పరిగణనలోకి తీసుకుంటారు.

'టాప్ 1' తెలిసేది ఆ రోజే...

ప్రత్యేక ప్రామాణికాల ఆధారంగా పదింటి నుంచి తొలుత 'బెస్టాఫ్ త్రీ'గా దేశంలోనే ఉత్తమమైన మూడు పోలీసుస్టేషన్లను ఎంపిక చేస్తారు. ఈ జాబితాను ఓ నిపుణుల కమిటీకి హెచ్ఎంఏ అందిస్తుంది. వీరు చేసే మదింపు తర్వాత ఉత్తమ పోలీసుస్టేషన్‌ను ఎంపిక చేసి, దేశంలోని ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు దాన్ని రోల్‌మోడల్‌గా ప్రకటిస్తారు. 2017కు సంబంధించి పంజగుట్ట పోలీసుస్టేషన్ 'బెస్టాఫ్ త్రీ'లో స్థానం సంపాదించింది. ఈ మేరకు ఎంహెచ్ఏ నుంచి రాష్ట్ర పోలీసు విభాగానికి వర్తమానం అందింది. గ్వాలియర్‌లో జరిగే సదస్సు నేపథ్యంలో శనివారమే మిగిలిన రెండు ఠాణాలు ఏంటి? ఈ మూడింటిలో మొదటి స్థానంలో నిలిచింది ఏది? అనే అంశాలు వెల్లడికానున్నాయి.

మన వికారాబాద్
సాక్షి వికారాబాద్
గురువారం | జనవరి | 4 | 2018



వెండితెర



హలో: ఏషియన్ శైలజ :
(వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
ఎంసీప : సినీమాక్స్
(వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
ఎంసీప :శాంత్‌మహల్
(తాండూరు)
11.00, 2.00, 6.00, 9.00



సూర్యాస్తమయం కనులవిందు

ధారూరు: ఆకాశంలో అస్తమిస్తున్న సమయంలో సూర్య భగవానుడు ఎర్రటి రూపం మేఘాలకు బాయ్ బాయ్ చెబుతూ మెల్లమెల్లగా జారుకుంటున్న దృశ్యం ధారూరులో చూపరులను ఆకట్టుకుంది. బుధవారం సాయంత్రం ధారూరులో ఈ దృశ్యం కనిపించింది.

టీఆర్ఎస్ పాలనపై ప్రజల అసంతృప్తి



చీమలదరి గ్రామ పార్టీ కార్యవర్గం

మోమిన్‌పేట: టీఆర్ఎస్ పాలనపై ప్రజలు విరక్తి చెందారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని చీమలదరి, బాల్‌రెడ్డిగూడ గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సీఎం కేసీఆర్ విఫలమయ్యారని ఆరోపించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇంతవరకు ఏ ఒక్క గ్రామంలో నిర్మించిన దాఖలు లేవని ఆరోపించారు. మైనార్టీలు, ఎస్టీలకు ప్రత్యేకంగా 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానన్న హామీ నేటికి పత్తా లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తామన్న హామి ఇంతవరకు కార్యరూపం దాల్చడం లేదన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలను ఎప్పుడు వచ్చిన ఎదుర్కొనేలా ప్రతి గ్రామంలో కమిటీలను, బూత్ కమిటీలను వేస్తున్నట్లు తెలిపారు.

చీమలదరి గ్రామ కమిటీ

అధ్యక్షుడిగా చెన్నారెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షుడిగా నర్సిములు, బీసీ సెల్ అధ్యక్షుడిగా శివరాములు, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా సంతోశ్, రైతు కమిటీ అధ్యక్షుడిగా నర్సింహ్మారెడ్డిలను ఎన్నుకున్నారు.

బాల్‌రెడ్డిగూడ గ్రామకమిటీ కార్యవర్గం

అధ్యక్షుడిగా గోపాల్‌రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షుడిగా దేవేందర్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడిగా రాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బందయ్య, యూత్ అధ్యక్షుడిగా ప్రతాప్‌రెడ్డి, రైతు కమిటీ అధ్యక్షుడిగా మల్లారెడ్డిలను ఎన్నుకున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి ప్రకటించారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ విడుదల



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సుజాత

బంట్వారం: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని ఎంపీపీ సుజాత తెలిపారు. మండల కేంద్రంలో పీఆర్‌టీయూ 2018 క్యాలెండర్‌ను బుధవారం ఆమె సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడుల్లో విద్య అందుతోందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కేజీటూపీజీ ఉచిత విద్య త్వరలోనే ప్రారంభిస్తుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, కనీస మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపైనే ఆధారపడి ఉందని బాధ్యతగా బోధన చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ చంద్రప్ప, సంఘం మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

'బీమా కోరేగావ్ ఘటన బాధాకరం'

అనంతగిరి: మహారాష్ట్రలోని భీమా కోరేగావ్‌లో బహుజనులు ఏర్పాటు చేసిన సంస్మరణ సభను అగ్రవర్ణాలు ధ్వంసం చేసి బహుజనులపై దాడులు చేయడం బాధాకరమని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది అంజయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ విజయవంతం కావడాన్ని జీర్ణించుకోలేని దుండగులు ఇలాంటి దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే దాడికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

విలీన గ్రామాల్లో ఆందోళన



మరికల్‌లో విద్యార్థుల మానవహారం

కుల్కచర్ల: తమ గ్రామాలను కుల్కచర్ల మండలంలోనే ఉంచాలని కోరుతూ 15 రోజులుగా ప్రజలు ఆందోళన చేస్తున్నారు. కుల్కచర్ల మండం నుంచి 5 గ్రామాలను విడదీసి మహబూబ్‌నగర్ జిల్లాలో కలపడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని మరికల్, మల్కాపూర్, కల్మన్‌కల్వ, కొత్తపల్లి, చాకల్‌పల్లి వాసులు చెప్పారు. ఈ మేరకు మరికల్ చౌరస్తలో మానవహారం నిర్వహిఒచారు. పాండురంగయ్య తదితరులు ఉన్నారు.

ఇంటర్వ్యూ

సత్యనారాయణరెడ్డి

వికారాబాద్ మున్సిపల్ కమిషనర్



అంశం: స్వచ్ఛ సర్వేవేక్షన్

ప్రశ్న: స్వచ్ఛ సర్వేక్షన్ పనుల తనిఖీకి ఢిల్లీ బృందం ఎప్పుడు వస్తోంది?

జవాబు: 4వ తేదీన బుధవారం ఢిల్లీ బృందం వికారాబాద్‌కు వస్తోంది.

ప్రశ్న: ఆ బృందం వికారాబాద్‌లో పరిశీలించే అంశాలు ఏమిటి?

జవాబు: ఫలానా అని చెప్పలేం. వాళ్ల కార్యాచరణ వారికి ఉంటుంది.

ప్రశ్న: స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ఎన్ని రోజులుగా వికారాబాద్‌లో ప్రత్యేక కార్యచరణతో అమలు చేస్తున్నారు?

జవాబు: నెల రోజులుగా ప్రత్యేకంగా పనులు చేస్తున్నాం. మంచి ర్యాంకు పొందే అవకాశం ఉంది.

ప్రశ్న: ప్రత్యేకంగా ఎలాంటి పనులపై దృష్టి సారించారు?

జవాబు: పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాం. తడి, పొడిచెత్తను వేరు చేయడం, వర్మీ కంపోస్ట్ తయారు చేశాం.

ప్రశ్న: ఏయే విభాగం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు?

జవాబు: పారిశుద్ధ్య విభాగంతో పాటు కార్యాలయంలో పనిచేసే ఇతర సిబ్బందిని కూడా ఉపయోగించాం. సుమారు 200 మంది సిబ్బంది నెల రోజులుగా పని చేశారు.

ప్రశ్న: మంచి మార్కులు పొందడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

జవాబు: ఒక్కో వార్డుకు సుమారు 8 మంది సిబ్బందితో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి పనులు చేయించాం. ఒక్కొక్కరికి ఒక్కో పని అప్పగించాం.

ప్రశ్న: స్వచ్ఛ సర్వేక్షన్‌కు ప్రత్యేకంగా నిధులు ఏమైనా వచ్చాయా?

జవాబు: ఎలాంటి నిధులు రాలేదు. మున్సిపల్ నిధులతోనే కార్యక్రమాలు చేపట్టాం.

ప్రశ్న: ఢిల్లీ బృందం సంతృప్తి చెందే అవకాశం ఉందా?

జవాబు: మంచి మార్కులు పొందాలనే లక్ష్యంతో సిబ్బంది, పాలకవర్గ సభ్యులు, చైర్మన్ సహకారంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. దీనికి ఫలితం ఉండొచ్చు.

- వికారాబాద్ అర్బన్

విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలి



కోట్‌పల్లిలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



బంట్వారంలో విడుదల చేస్తున్న నాయకులు

బంట్వారం: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని తహసీల్దార్ బుచ్చయ్య తెలిపారు. బుధవారం కోట్‌పల్లి కేజీబీవీలో టీయూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆయన సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని స్పష్టం చేశారు. ఉద్యోగులు హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు విఠల్, సర్పంచ్ నిర్మల, ఎంఈఓ చంద్రప్ప, టీఆర్ఎస్ నాయకులు మల్లేశం, నాయకులు శ్రీనివాస్, ఆంజనేయులు, అర్చన, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

బంట్వారంలో..

టీయూటీఎఫ్ క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుజాత, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, ఎంఈఓ చంద్రప్ప, సర్పంచ్ చంద్రకళ, ఎంపీటీసీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు విఠల్, మండల అధ్యక్షుడు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అనంతగిరి: గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ప్రేమ్‌చంద్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం వికారాబాద్ సీఐటీయూ కార్యాలయంలో జిల్లా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 500 జనాభా కలిగి ఉన్న తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘురాం రాథోడ్, రాష్ట్ర యువసేన అధ్యక్షుడు సుభాష్ నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్‌నాయక్, జిల్లా ఇంచార్జి ప్రతాప్‌సింగ్, జిల్లా అధ్యక్షుడు శంకర్, రవీనాయక్, పరుశురాం నాయక్, విజయ్‌నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

‘ఉమ్మెత్త’ను జంతువులు ఎందుకు తినవు?



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్

10th Class Special
బయాలజీ (తె.మీ.)


విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్టశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని ‘హైలస్’ అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని ‘వల్కలం’అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని ‘దవ్వ’ అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని ‘గ్లామెరూలస్’ అంటారు. గ్లామెరూలస్‌లో అధివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని



మూత్రం తయారీ విధానం

హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను ‘యురేమియ’ అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే ‘హిమోడయాలసిస్’ అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో ‘స్కోపాలమైన్’ అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. ***అనుబంధ విసర్జకావయవాలు***
i) ***ఊపిరితిత్తులు:*** CO_2, నీటి ఆవిరి
ii) ***చర్మం:*** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) ***కాలేయం:*** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) ***పెద్దపేగు:*** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.


కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.


5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి



జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపొడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

'పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధం'



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

తెలుగు మెథడాలజీ

తెలుగు స్కూల్ అసిస్టెంట్స్ (ఎస్ఏ), లాంగ్వేజ్ పండిట్స్ (ఎల్‌పీ)కి మెథడాలజీ (బోధనాశాస్త్రం) కీలకమైంది. పరీక్షలో ఎక్కువ మార్కులు సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా చదవాలి. తెలుగు కంటెంట్ కంటే మెథడాలజీ కష్టమైన అంశం. ఈ సిలబస్‌లో ఆరు అధ్యాయాలు ఉన్నాయి. వాటిని ఏ విధంగా చదవాలి అనే అంశాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలిద్దాం.

1. భాష-వివిధ భావనలు

ఇది సుదీర్ఘమైన అధ్యాయం. దీనిలో అతి ముఖ్యమైన అంశం ప్రథమ భాషగా తెలుగు బోధనోద్దేశాలు, లక్ష్యాలు, స్పష్టీకరణలతోపాటు కనీస అభ్యసన స్థాయికి సంబంధించిన అంశాలు చదవాలి. ద్వితీయ భాషగా తెలుగును ఎలా బోధించాలో శ్రద్ధగా చదవాలి. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుంది.

ఉదా: స్వతస్సిద్ధ వాదాన్ని ప్రతిపాదించిన భాషావేత్త ఎవరు?
1) యాస్కాచార్యుడు
2) మాక్స్ ముల్లర్
3) నోమ్ చామ్‌స్కీ 4) బి.ఎఫ్. స్కిన్నర్

సమాధానం: (3) నోమ్ చామ్‌స్కీ

ఉదా: తెలుగును ద్వితీయ భాషగా బోధిస్తున్నప్పుడు మొదట సాధించాల్సిన విలువలు ఏవి?
1) అగణిత విలువలు
2) హృదయ గత విలువలు
3) పరిమిత విలువలు
4) పరోక్ష విలువలు

సమాధానం: (3) పరిమిత విలువులు

2. భాషా నైపుణ్యాలు

ఈ అధ్యాయంలో వ్యక్తిత్వ వికాస సోపానాలైన శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం అనే నాలుగు నైపుణ్యాలను శ్రద్ధగా చదవాలి. వీటి అంతర్గత సంబంధాలను ప్రత్యేకంగా పరిశీలించాలి. దీనిలో 'భాషణం'లో భాగంగా వాగుత్పత్తి, వాగింద్రియ నిర్మాణం, వర్ణోచ్చారణ స్థానాలు (స్థాన-కరణ, ప్రయత్నాలు), వాటి నివారణోపాయాలను చదవాలి.

3. ప్రణాళిక రచన-పాఠ్యగ్రంథాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా వర్గీకరించి చదవాలి. మొదటి భాగంలో 'విద్యా ప్రణాళిక, మౌలిక విద్యా ప్రణాళిక, పాఠ్య విషయ ప్రణాళిక, వార్షిక ప్రణాళిక, యూనిట్ ప్రణాళికతో పాటు పాఠ్యభాగ పథకాన్ని చదవాలి. రెండో భాగంలో పాఠ్య పుస్తకలైన ప్రధాన వాచకం, నిర్మాణ సూత్రాలు, పాఠ్య పుస్తకాల జాతీయీకరణ, ఉపవాచకం, కృషి పుస్తకం, (Workbook), ఆధ్యాత్మిక దర్శిని లాంటి అంశాలను శ్రద్ధతో అధ్యయనం చేయాలి. ఈ అధ్యాయం నుంచి పాఠ్యాంశాల అన్వయ ప్రశ్నలు అడిగే అవకాశం తక్కువగా ఉంటుంది.

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ - తెలుగు
ప్రత్యేకం

4. విద్యా సాంకేతిక శాస్త్రం-సహ పాఠ్య కార్యక్రమాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా విభజించి చదవాలి. మొదటి భాగంలో బోధనోపకరణాల్లో రకాలైన శ్రవ్య, దృశ్యం, దృశ్య-శ్రవ్య బోధనోపకరణాలను పరిశీలనా దృష్టితో చదవాలి. కొన్నిసార్లు ఈ విభాగం నుంచి అత్యంత కఠినమైన ప్రశ్నలు అడుగుతుంటారు.

రెండో భాగమైన సహ పాఠ్య కార్యక్రమాల్లో భాగంగా భాషా క్రీడలు, వక్తృత్వం, ఉక్త రచన, వ్యాస రచన, పత్రిక నిర్వహణ, భాషా విహార యాత్రలు, సారస్వత సంఘాలు, గ్రంథాలు, పఠనాలయాలు, పరామర్శ గ్రంథాలు, మూల గ్రంథాలకు సంబంధించిన అంశాల గురించి స్థూలమైన అవగాహనతో చదవాలి.

5. సాహిత్య ప్రక్రియలు-బోధనా పద్ధతులు

ఇది మెథడాలజీ సిలబస్‌లో కీలకమైన అధ్యాయం. విస్తృతమైంది. ఎక్కువగా అన్వయ ప్రశ్నలకు అవకాశం ఉన్న అధ్యాయమిది. ఇందులో పద్య బోధన, గద్యబోధన, వ్యాకరణ బోధన, ఉపవాచక బోధన, కథా బోధన, నాటక బోధనలకు సంబంధించి క్షుణ్నంగా అధ్యయనం చేయాలి.

ఆధునిక ధోరణులైన క్రీడా, కిండర్ గార్టెన్, మాంటిస్సోరి, ప్రాజెక్టు, డాల్టన్, కృత్యాధార, నాటకీకరణ పద్ధతులను సూక్ష్మదృష్టితో చదవాలి. ఇందులో భాగంగా కార్యక్రమయుత బోధన, బృంద బోధన, సూక్ష్మ బోధనల గురించి అధ్యయనం చేయాలి. వీటిపై అన్వయాత్మక ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు రావడానికి వీలుంది.

6. మూల్యాంకనం

ఒక పనిని పూర్తి చేసిన తర్వాత అది ఎంతమేరకు ఫలప్రదమైందో తెలుసుకునేందుకు దోహదపడే అంశం మూల్యాంకనం (Evaluation). ఇందులో నికష, పరీక్ష, పరిగణన, మదింపు, మూల్యాంకనం అనే భావనలు, వాటి తారతమ్యాల గురించి సూక్ష్మ దృష్టితో చదవాలి.

నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)లో భాగంగా నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలను అధ్యయనం చేయాలి. వ్యాసరూప, లఘూత్తర, అతి లఘూత్తర, లక్ష్యాత్మక ప్రశ్నలపై దృష్టి సారించాలి.

పాటించాల్సిన సూచనలు

- ఆరు అధ్యాయాల సిలబస్‌లో 1, 5 అధ్యాయాలు కీలకమైనవి. వీటి నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.
- గత డీఎస్సీ, టెట్ ప్రశ్నాపత్రాల్లోని మెథడాలజీ ప్రశ్నలను చదవాలి.
- మెథడాలజీ నుంచి డీఎస్సీకి 32 ప్రశ్నలు వస్తాయి. వాటికి 16 మార్కులు. టెట్‌కు 6 ప్రశ్నలుంటాయి. వాటికి 6 మార్కులు. సిలబస్ దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి నోట్స్ తయారు చేసుకోవాలి.
- తెలుగు అకాడమీ డీఎడ్, బీఎడ్ మెథడాలజీ గ్రంథాలు చదవాలి.
- కంటెంట్‌తో అనుసంధానం చేసుకుంటూ మెథడాలజీని చదవాలి.
- పాఠ్య పుస్తక నిర్మాణ సూత్రాలను చదివేటప్పుడు పాఠ్య పుస్తక ఇతివృత్తాలతో అనుసంధానం చేసుకోవాలి.
- ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- మూల్యాంకనంలో వస్తున్న నిత్యనూతన మార్పులను అవగాహన చేసుకుని చదవాలి.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. వక్తృత్వ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో పెంపొందే నైపుణ్యం ఏది? (టెట్-2014)
   1) శ్రవణం 2) భాషణం
   3) పఠనం 4) లేఖనం
2. భాషా ఉద్దేశాలు ఆరంభాలైతే, అంత్య ఫలితాలు ఏవి? (టెట్-2012)
   1) ప్రయోజనాలు 2) పఠన పాటవాలు
   3) అభ్యసనం 4) అనువర్తనాలు
3. వాచిక చర్యకు ముఖ్య ఆధారం? (టెట్-2012)
   1) అభిప్రాయావళి 2) వైఖరీ నిక్షప
   3) పరిపృచ్ఛ 4) ప్రశ్నావళి
4. సాధారణంగా ఉక్త లేఖనాంశాన్ని మూడు సార్లు చెప్పాలి. అలా మొదటిసారి చెప్పినప్పుడు విద్యార్థి చేయవలసింది ఏది? (టెట్-2011)
   1) తప్పులు సరిచూసుకోవాలి
   2) ఏకాగ్రతతో వినాలి
   3) వినాలి - రాయాలి 4) రాయాలి
5. పఠన లేఖనాంశాల్లో పఠనాన్ని 'స్వభాంశం' అంటారు. మరి లేఖనాన్ని ఏమంటారు? (టెట్-2011)
   1) ప్రేరణాంశం 2) శబ్దాంశం
   3) కారకాంశం 4) లక్షణాంశం
6. తరగతి గదిలో విద్యార్థుల శ్రవణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపాధ్యాయుడు దృష్టిసారించాల్సిన ఒక అంశం ఏది? (టెట్-2012)
   1) క్షుణ్నంగా పఠనం చేయాలి
   2) కఠిన పదాలను పరిచయం చేయడం
   3) పాఠాలను బాహ్యంగా చదివించడం
   4) పాఠాలను మౌనంగా చదివించడం
7. 'ధ్వని, భావం మధ్య అనురూపమైన సంబంధం ఉంటుందని, ప్రకృతి అంతా లయాత్మకమని, ప్రతి పదార్థం ప్రకంపనలను కలిగి ఉంటుందని, ఆ ప్రకంపనలకు అనుగుణంగానే వక్త నోట శబ్దాలు వెలువడుతాయి' అని చెప్పే వాదం ఏది? (టెట్-2012)
   1) బౌ-వౌ వాదం
   2) డింగ్‌డాంగ్ వాదం
   3) ధాతు వాదం 4) స్వతస్సిద్ధ వాదం
8. శిక్షణ బదలాయింపు సూత్రాన్ని అనుసరించి ప్రధాన వాచక అధ్యయనం దేనికి తోడ్పడుతుంది? (టెట్-2012)
   1) భాషా లక్ష్యాల సాధన ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం
   2) మాతృభాష ద్వారా సాధించిన భాషా నైపుణ్యాలను ఇతర భాషల అధ్యయనానికి వినియోగించడం
   3) భాషా నైపుణ్యాల అభివృద్ధి ద్వారా భాషా లక్ష్యాలను సాధించడం
   4) భాషాభిరుచిని పెంపొందించడం ద్వారా విరామ కాలాన్ని సద్వినియోగం చేయడం
9. 'భాషకు మూలం కొన్ని ధాతువులే' అని ప్రతిపాదించినవారు?
   1) గార్డి 2) ఎలెన్ గార్డినర్
   3) యాస్కాచార్యుడు 4) కాత్యాయనుడు

సమాధానాలు

1) 2 2) 1 3) 4 4) 2 5) 3
6) 1 7) 2 8) 2 9) 3

మాదిరి ప్రశ్నలు

1. భాషను 'మేథస్సు ప్రసరించే కాంతి'గా వర్ణించిన భాషావేత్త ఎవరు?
   1) బెంజిమెన్ వార్ఫ్
   2) ఎడ్వర్డ్ సఫైర్ 3) జాన్ స్టువర్ట్‌మిల్
   4) ప్రొఫెసర్ విట్నీ
2. భాషను 'బహుముఖ వ్యవస్థ'గా వర్ణించిన వారెవరు?
   1) ఎడ్వర్డ్ సఫైర్ 2) ఫిర్త్
   3) విలియం జేమ్స్ 4) హాకెట్
3. 'ఉన్నత సంక్లిష్ట సూత్రజాలావలయం భాష' అని ఏ గ్రంథంలో పేర్కొన్నారు?
   1) లింగ్విస్టిక్ చేంజ్
   2) మోడరన్ లింగ్విస్టిక్స్
   3) లాంగ్వేజ్ ఈజ్ ది మోడరన్ వరల్డ్
   4) ది సైన్స్ ఆఫ్ లాంగ్వేజ్
4. 'ఏ గూటి చిలుక ఆ గూటి పలుకులు పలుకుతుంది' అని తెలిపే భాషావాదం ఏది?
   1) యోహెహో వాదం
   2) డింగ్‌డాంగ్ వాదం
   3) స్వతస్సిద్ధ వాదం 4) అనుభవ వాదం
5. ఆధునిక భాషా శాస్త్రవేత్తలు సైతం అంగీకరిస్తున్న భాషోత్పత్తివాదం ఏది?
   1) భగవద్దత్త వాదం
   2) ధాతు వాదం 3) ప్రకంపనా వాదం
   4) టట్‌టట్ వాదం
6. 'డింగ్‌డాంగ్ వాదానికి' మరో పేరు?
   1) పూపూ వాదం 2) స్వతస్సిద్ధ వాదం
   3) ప్రకంపనా వాదం
   4) సంపాదనా వాదం
7. కింది వాటిలో సరికానిది ఏది?
   1) డింగ్‌డాంగ్ వాదం - మాక్స్ ముల్లర్
   2) ధాతు వాదం - యాస్కాచార్యుడు
   3) స్వతస్సిద్ధ వాదం - లిబ్నిజ్
   4) పూపూ వాదం - కొండెకిల్
8. 'మాతృభాష తల్లి పాలలాంటిది. పరభాష దాది పాలలాంటిది' అని పేర్కొన్న వారెవరు?
   1) మహాత్మాగాంధీ
   2) కొమర్రాజు లక్ష్మణరావు
   3) రవీంద్రనాథ్ ఠాగూర్
   4) గొడవర్తి సూర్యనారాయణ
9. 'పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధంలాంటిది' అని తెలిపిన వారెవరు?
   1) రైబర్న్
   2) వావిలాల గోపాలకృష్ణయ్య
   3) రవీంద్రనాథ్ ఠాగూర్
   4) గొడవర్తి సూర్యనారాయణ
10. మాతృభాషకు ఉన్న పేర్లు?
    1) ప్రాంతీయ భాష
    2) దేశీయ భాష - స్థానిక భాష
    3) ప్రథమ భాష - అధికార భాష
    4) పైవన్నీ
11. 'శిశువు సౌందర్య దృష్టినీ, ఆనందానుభూతినీ వ్యక్తం చేయడానికి ఉపయోగపడేది మాతృభాష' అని నిర్వచించినవారు?
    1) మహాత్మా గాంధీ
    2) వావిలాల గోపాలకృష్ణయ్య
    3) గొడవర్తి సూర్యనారాయణ
    4) రైబర్న్
12. ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా స్వీకరించడానికి ఆయా రాష్ట్రాలకు అధికారం కల్పించిన రాజ్యాంగ అధికరణ ఏది?
    1) 342 2) 345
    3) 343 4) 346
13. అధికార భాషా సంఘం ఏ తేదీన ఏర్పడింది?
    1) 1968 మార్చి 19
    2) 1966 మార్చి 19
    3) 1964 ఏప్రిల్ 10
    4) 1966 ఏప్రిల్ 1
14. అధికార భాషా సంఘం తొలి అధ్యక్షుడు ఎవరు?
    1) అయ్యదేవర కాళేశ్వరరావు
    2) వావిలాల గోపాల కృష్ణయ్య
    3) వందేమాతరం రామచంద్రరావు
    4) నండూరి రామకృష్ణమాచార్యులు
15. కింది వారిలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు కాని వారెవరు?
    1) ఆచార్య పి. యశోదారెడ్డి
    2) ఆచార్య సి. నారాయణరెడ్డి
    3) ఆచార్య నాయని కృష్ణకుమారి
    4) గజ్జెల మల్లారెడ్డి
16. తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఎవరు?
    1) డాక్టర్ ఎన్. గోపి
    2) బి.ఎస్. రాములు
    3) కాలువ మల్లయ్య
    4) దేవులపల్లి ప్రభాకరరావు
17. కింది వాటిలో త్రిభాషా సూత్రంలో ద్వితీయ భాషగా హిందీని వ్యతిరేకించిన రాష్ట్రం ఏది?
    1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక
    3) తమిళనాడు 4) కేరళ
18. తెలంగాణ రాష్ట్రంలో ద్వితీయ అధికార భాష ఏది?
    1) హిందీ 2) ఉర్దూ
    3) మరాఠీ 4) కన్నడ
19. ప్రథమ భాషగా తెలుగు బోధనలో ప్రధాన ఉద్దేశం?
    1) అర్థ గ్రహణం 2) అభివ్యక్తి
    3) గుణ వివేచన 4) పైవన్నీ
20. తెలుగును ద్వితీయ భాషగా ఏయే మాతృభాషల వారు అభ్యసిస్తున్నారు?
    1) హిందీ, ఉర్దూ
    2) తమిళం, కన్నడం
    3) గుజరాతీ, ఒరియా, మరాఠీ
    4) పైవన్నీ
21. ద్వితీయ భాషగా తెలుగు బోధన ఉద్దేశం?
    1) తెలుగు భాష సంస్కృతిని తెలియజేయడం
    2) దైనందిన కార్యక్రమాల్లో తెలుగును ఉపయోగించే నైపుణ్యాన్ని పెంపొందించడం
    3) తమ భాషల్లోని భావాలను తెలుగులోకి, తెలుగులోని భావాలను తమ భాషల్లోకి పరివర్తన చేసే పరిజ్ఞానం పెంపొందించడం
    4) పైవన్నీ

సమాధానాలు

1) 3 2) 2 3) 3 4) 4 5) 2
6) 3 7) 3 8) 2 9) 3 10) 4
11) 1 12) 2 13) 1 14) 2 15) 3
16) 4 17) 3 18) 2 19) 4 20) 4
21) 4

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.


10 సెం.మీ.ల వానపాముని 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి






కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి










ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.


దారి కనుక్కోండి



F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL
SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE

పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!



ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

జాతీయ స్థాయిలో తన్విగౌడ్ ప్రతిభ




జ్ఞాపిక అందజేస్తున్న నిర్వాహకులు, నృత్యం చేస్తున్న తన్విగౌడ్

అనంతగిరి(వికారాబాద్): వికారాబాద్ పట్టణంలోని సిద్ధార్థ హైస్కూల్‌లో ఐదో తరగతి చదువుతున్న తన్విగౌడ్ ఢిల్లీలోని సాంస్కృతిక కళా వికాస్ కేంద్రం నిర్వహించిన స్మృతి సంకలన్–2018లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చింది. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి ఎంపిక చేసిన విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా జూనియర్ కేటగిరిలో తన్విగౌడ్ క్లాసికల్ నృత్యం ప్రదర్శించి మూడోస్థానం దక్కించుకుంది. బాలికను పాఠశాల డైరక్టర్ బద్రినాథ్, కరస్పాండెంట్ వేణుగోపాల్, సీఏఓ సత్యనారాయణ, ప్రిన్సిపల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

15వరకు సరుకులు తీసుకోవచ్చు

అనంతగిరి(వికారాబాద్):ఆహార భద్రతకార్డు ఉన్న లబ్ధిదారులు ఈనెల 15వరకు నిత్యావసవర సరుకులు తీసుకోవచ్చని జిల్లా పౌర సరఫరాల అధికారి సి.పద్మజ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రేషన్ డీలర్లు ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, తిరిగి సాయంత్రం 4నుంచి దుకాణాలు తెరిచి ఉంచాలని సూచించారు. సక్రమంగా రేషన్ సరుకులు పంపిణీ చేయని రేషన్ డీలర్లపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

విద్యార్థిని అభినందించిన డీఈఓ



విద్యార్థిని అభినందిస్తున్న డీఈఓ రేణుకాదేవి

అనంతగిరి(వికారాబాద్):జాతీయ సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైన వికారాబాద్ మండలం పులుసుమామిడి జడ్పీహెచ్ఎస్ విద్యార్థి శశివర్ధన్‌రెడ్డిని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి బుధవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి విశ్వేశ్వర్ తదితరులు ఉన్నారు.

నేడు డా.ఎన్.గోపికి పురస్కారం ప్రదానం

సాక్షి, హైదరాబాద్: సినీకవి వీటూరి జయంతి సందర్భంగా గురువారం సాయంత్రం రాగరాగిణి ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి డా.ఎన్.గోపికి విశిష్ట సాహితీ పురస్కారం ప్రదానం చేయనున్నారు. శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదికలో జరిగే ఈ వేడుకలో ప్రముఖ పాత్రికేయులు డా.పొత్తూరి వెంకటేశ్వరరావు, బైసా దేవదాసు తదితరులు పాల్గొంటారని సంస్థ ప్రధాన కార్యదర్శి ఎం.వి.సుబ్బలక్ష్మి తెలిపారు.

రేపు పీర్స్ టెక్నాలజీస్‌లో జాబ్‌మేళా

సాక్షి, హైదరాబాద్: అమీర్‌పేట మైత్రీవనం భవనంలోని పీర్స్ టెక్నాలజీస్‌లో ఈనెల 5న క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్లు టీవీజీకే ప్రసాదరావు, గంగాధర్ తెలిపారు. జావా డెవలపర్స్ కోసం శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు జరిగే జాబ్ మేళాకు ఆర్కిన్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ప్రతినిధులు అభ్యర్థులను ఎంపిక చేస్తారన్నారు. 2014, 15, 16, 17 విద్యా సంవత్సరాల్లో ఉత్తీర్ణులైనవారు మేళాకు హాజరు కావచ్చన్నారు. వివరాలకు 73862 49468, 4031 0000 నంబర్లలో సంప్రదించాలన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్‌రెడ్డి



పాఠకులతో మాట్లాడుతున్న కొండల్‌రెడ్డి



పాడైన తలుపులను పరిశీలిస్తున్న దృశ్యం

మర్పల్లి(వికారాబాద్):

గ్రంథాలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్‌రెడ్డి పేర్కొన్నారు. పదవీబాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన మొదటిసారిగా బుధవారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమస్యలపై పాఠకులతో పాటు ఇన్‌చార్జి గ్రంథపాలకుడు నర్సింలుతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో ఉన్న గదుల సంఖ్య, పుస్తక నిక్షేపాల వివరాలు, ఫర్నీచర్ సదుపాయాలు, తాగునీటి వసతి తదితరాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తాను ఇదే మండలవాసిని కావడంతో మర్పల్లి గ్రంథాలయాన్ని ఆదర్శ గ్రంథాలయంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నట్లు వివరించారు. అయితే, శిథిలావస్థకు చెందిన గ్రంథాలయాలను పూర్తిగా కూల్చివేయాలా..? లేదా మరమ్మతులు చేయాలా.. అనే వివరాలను త్వరలో ఇంజినీర్లతో సర్వే చేయించి నివేదికలు తెప్పించుకుంటామని తెలిపారు. మర్పల్లి శాఖ గ్రంథాలయంలో మార్చిలోపు పూర్తిస్థాయి గ్రంథపాలకుడిని నియమిస్తామని పేర్కొన్నారు. స్థానికంగా శిథిలావస్థకు చేరుకున్న గదిని తొలిగించి కొత్త భవనం నిర్మించేందుకు కృషి చేస్తామని అన్నారు. పాఠకుల సౌకర్యార్థం త్వరలో కొత్తగా బోరు వేయించి మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. గ్రంథాలయం మరమ్మతుల కోసం ముందుగా ప్రత్యేక నిధులు కేటాయించి, ప్రహరీ మరమ్మత్తులు, ప్రధాన గేట్, విరిగిన కిటికీలకు మరమ్మతులు చేయిస్తామని వివరించారు. పోటీ పరీక్షలకు అవసరమున్న పుస్తకాలు, స్టడీ మెటీరియల్ త్వరలో అందజేస్తామని చెప్పారు. తన సొంత ట్రస్టు ఎస్‌కేఆర్ ద్వారా ఇప్పటికే వికారాబాద్ జిల్లా గ్రంథాలయంలో గ్రూప్–2 పోటీ పరీక్షలు, స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే 200 మంది విద్యార్థులు శిక్షణ తరగతులకు హాజరవుతున్నారన్నారు. నవాబుపేట మండలంలోని గ్రంథాలయం భవనం నిధులు లేక నిర్మాణం పనులు ఆగిపోవడంతో జెడ్పీ నుంచి రూ. 10 లక్షలు, ఎమ్మెల్సీ నిధుల నుంచి మరో రూ. 5 లక్షలు కేటాయించినట్లు కొండల్‌రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన మర్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా చొరవ తీసుకుంటానని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంజయ్యగౌడ్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ రామేశ్వర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేష్, నాయకులు పాండురంగారెడ్డి, దేవదాస్, యాద య్య, యాదవరెడ్డి, మశ్చందర్, అశోక్, మజార్, జాఫర్, రవీందర్‌రెడ్డి, ఖాజా, ఆగమయ్య తదితరులు ఉన్నారు.

ముగిసిన పారాయణ సప్తాహం

- గీతా సత్సంగ సమితికి స్థలం కేటాయిస్తా
- రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి

తాండూరు:

దైవచింతనతోనే జీవితానికి పరమార్థమని గంగాపురం స్వామిజీ శ్రీశ్రీశ్రీ నిత్యానందస్వామిజీ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్యవైశ్య ఓపెన్ ఆడిటోరియంలో గీతాసత్సంగ సమితి, యంగ్ లీడర్స్ సంయుక్త ఆధ్వర్యంలో 138వ విష్ణుసహస్ర నామ పారాయణ సప్తాహం, 1151 విష్ణు సహస్ర నామ యజ్ఞాలు 7 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ప్రముఖ మహర్షులు, వక్తలు హాజరయ్యారు. ముగింపు సందర్భంగా బుధవారం సుప్రభాత సేవ, మేలుకొలుపు, భగవద్గీత పారాయణం, అఖండ పారాయణాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు స్వామిజీలు మాట్లాడుతూ.. అందరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలని చెప్పారు. దైవచింతన ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్వామిజీలు శ్రీశ్రీశ్రీ పరమాత్మానంద స్వామిజీ, శంకరానందగిరి స్వామిజీ, శ్రీశ్రీశ్రీ గాయత్రీఉదాసిని మాతాజీ తెలుగు ఉపన్యాసకులు సాంబశివశర్మ, తాండూరు మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కొత్రిక విజయలక్ష్మి, గీతా సత్సంగ్ సమితి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆలంపల్లి సిద్ధన్న, సభ్యులు ఆకారం శివకుమార్, రాములు, రమేష్, చల్లా నారాయణ ఉన్నారు.

మంత్రి మహేందర్‌రెడ్డికి ఆశీస్సులు

విష్ణుసహస్ర నామ అఖండ పారాయణ సప్తాహము ముగింపు కార్యక్రమానికి రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రికి స్వామిజీలు ఆశీస్సులు అందజేశారు.



స్వామిజీ ఆశీస్సులు తీసుకుంటున్న మంత్రి

'అంగన్‌వాడీ'ల భర్తీకి నోటిఫికేషన్

సీడీపీఓ మల్లేశ్వరమ్మ

నవాబుపేట(వికారాబాద్):

వికారాబాద్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పలు గ్రామాల్లో అంగన్‌వాడీ టీచర్లు, ఆయా పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని ప్రాజెక్టు సీడీపీఓ మల్లేశ్వరమ్మ తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో మొత్తం 18 ఆయా పోస్టులు, రెండు టీచర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆమె చెప్పారు. వికారాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో పోస్టుల ఖాళీలు ఇలా ఉన్నాయి. మదన్‌పల్లిలో ఆయా పోస్టు(రిజర్వేషన్ జనరల్), వికారాబాద్‌లోని 29 వార్డు ఆయాకు(జనరల్), రాళ్లచిట్టెంపల్లి ఆయా(ఎస్సీ), పీలారం ఆయా(బీసీ–సీ), వికారాబాద్‌లోని 17వార్డులో ఆయా(జనరల్), మైలార్‌దేవరంపల్లిలో ఆయా(ఎస్సీ), పూడూరు మండలంలోని కడుమూరు ఆయా(ఎస్సీ), ఎనికెపల్లి ఆయా(ఎస్‌టీ), చన్‌గోముల్ ఆయా(ఎస్సీ), తిరుమలాపూర్ ఆయా(ఎస్‌టీ), పూడూరు ఆయా(ఎస్‌టీ), కుత్బుల్లాపూర్ ఆయా(జనరల్), పూడూరు ఆయా 2 (బీసీ–సీ), నిజాంపేట్‌మేడిపల్లి ఆయా(జనరల్), పూడూరు ఆయా 1(బీసీ–సీ), నవాబుపేట మండలం అక్నాపూర్ ఆయా (జనరల్ వికలాంగులు), ధారూరు మండలం నాగసమందర్ ఆయా(జనరల్), మైలారం ఆయా(జనరల్) కేటాంచినట్లు తెలిపారు. దీంతోపాటు రెండు టీచర్ పోస్టులకు పూడూరు మండలంలోని గట్టుపల్లి(ఎస్సీ), వికారాబాద్ మండలంలోని మదన్‌పల్లి , చెంచుపల్లి(ఎస్టీ) టీచర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన వారు ఈనెల 11వరకు ఆన్‌లైన్‌లో http// www. wdcw.tg.nic.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

7న 'రన్ ఫర్ గర్ల్ చైల్డ్'

రాయదుర్గం:

యూత్ ఫర్ సేవ, సేవాభారతి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 7న 'రన్ ఫర్ గర్ల్ చైల్డ్' పేరిట ప్రత్యేక పరుగు ఏర్పాటు చేశారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియం వద్ద ఉదయం 6 గంటలకు రన్ ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. ఇందులో 5కే, 10కే, 21కే విభాగాలు ఉన్నాయన్నారు. బాలికల సాధికారత, మురికివాడల్లోని బాలికలకు చేయూత అందించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ఔత్సాహికులు శుక్ర, శనివారల్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.వివరాలకు 8008119985 నంబర్లలో సంప్రదించవచ్చు.





కొడంగల్ రూరల్: జిల్లా మారినా మండల పరిధిలోని హస్నాబాద్ ప్రాథమిక పాఠశాల బోర్డు మారలేదు. మహబూబ్‌నగర్ జిల్లాగానే రాసి ఉంది. కొడంగల్ మండలం జిల్లాలోకి మారి ఏడాదిదాటినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఫొటో పంపినవారు: దశరథ్, హస్నాబాద్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9494018280

చెలిమ నీళ్లే దిక్కు!

- మరమ్మతుకు గురైన బోరుమోటారు
- నిత్యం అరకిలోమీటర్ వెళ్తున్న గ్రామస్తులు
- ధర్మాపూర్‌లో కన్నీటి కష్టాలు


చెలిమ నుంచి నీళ్లు తీసుకుంటున్న గ్రామస్తులు

కొడంగల్ రూరల్: ఆ ఊరిలో ఉన్న ఒక్క బోరు మోటార్ మరమ్మతులకు గురైంది. దీంతో అరకిలోమీటర్ దూరంలో ఉన్న చెలిమ వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. మండల పరిధిలోని అంగడిరాయిచూర్ అనుబంధ ధర్మాపూర్‌వాసులు తాగునీటి కోసం కన్నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. చెలిమలో ఊరే కొద్దిపాటి నీరే వారికి దిక్కు. రోజూ అరకిలోమీటర్ దూరంలో ఉన్న చెలిమ వద్దకు వెళ్లి గంటల తరబడి పడిగాపులు కాచి నెమ్మదిగా ఊరే కొద్దిపాటి నీటిని బిందెల్లో పట్టుకొని వస్తున్నారు. చిన్నారుల కోసం వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకునే నాథుడే లేరని ధర్మాపూర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని వాటర్ ట్యాంకుకు సరఫరా చేసే పైప్‌లైన్‌కు లీకేజీలు అవుతున్నాయని, దీంతోపాటు బోరునీరు ఉప్పగా ఉంటుందని చెబుతున్నారు. ఆ నీళ్లు ఇతర అవసరాలకు మాత్రమే ఉపయోగపడుతుందని చెప్పారు. అయితే, ప్రస్తుతం బోరుమోటారు సైతం మరమ్మతులకు గురవడంతో పరిస్థితి దారుణంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ధర్మాపూర్ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే, గ్రామ శివారులోని గండ్ల ప్రాంతంలో ని ప్రభుత్వ భూమిలో బోరును వేసి ట్యాంకుకు నీటిని సరఫరా చేస్తే సమస్య పరిష్కారమవుతుందని చెబుతున్నారు.

మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి



గ్రామానికి అర కిలోమీటరు దూరంలో ఉన్న చెలిమకి బలపంరాళ్ల బాటలో నుంచి వెళ్లడం చాలా ఇబ్బందిగా మారింది. ఎన్నికలప్పుడు నాయకులు వస్తారు.. అది చేస్తాం.. ఇది చేస్తామని చెప్పి వెళ్తారు.. ఆ తర్వాత తిరిగి ముఖం కూడా చూపించరు. మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి. –శాణమ్మ, ధర్మాపూర్

కొత్త బోరు వేయాలి



గ్రామానికి సమీపంలో గండ్ల ప్రాంతంలో కొత్తగా బోరును వేసి తాగునీటిని అందించాలి. బోరుమోటారు చెడిపోవడంతో ఉదయం, సాయంత్రం చెలిమ వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకోవడం ఓ పనిగా మారింది. చెలిమలో ఊరే నీటిని గ్లాసుతో బిందెలో పోసుకుంటున్నాం. తాగు నీటి కోసం నానా కష్టాలు పడుతున్నాం. –నారాయణరెడ్డి, ధర్మాపూర్

న్యూస్ బాక్స్

రాంరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ


రాంరెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ

కొడంగల్: టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గోడల రాంరెడ్డిని బుధవారం ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి పరామర్శించారు. రాంరెడ్డి తల్లి మూడు రోజుల క్రితం చనిపోయారు. ఈనేపథ్యంలో బుధవారం ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి రాంరెడ్డి స్వగ్రామం అంగడిరాయిచూర్ వెళ్లి ఆయన కుటుంబీకులను ఓదార్చి పరామర్శించారు. మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మాజీ జెడ్పీటీసీ ఏన్గుల భాస్కర్, మధుయాదవ్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ ముందంజలో ఉందని ఆ సంఘం మండల అధ్యక్షుడు ఆనంద్‌రావు తెలిపారు. బుధవారం మండలంలోని దుద్యాలలో సంఘం ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, పాఠశాలల సమస్యలపై పీఆర్టీయూ రాజీలేని పోరాటం చేస్తుందని చెప్పారు. అనంతరం నాయకులు క్యాలెండర్లను ఆవిష్కరించి ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో దుద్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నెహ్రూ చవాన్, నాయకులు మీరాజ్, జలంధర్‌రెడ్డి, మల్లప్ప, ఉపాధ్యాయులు కిష్ట య్య, రాధాబాయి, అఖిల, విశ్రాంత ఉపాధ్యాయుడు రాధాకష్ణ ఉన్నారు.


శ్రీవారి ఆలయంలో భక్తుల సందడి


ఆశీర్వాదం తీసుకుంటున్న భక్తులు


తిరుప్పావై వింటున్న భక్తులు

కొడంగల్: పేదల తిరుపతిగా పేరుగాంచిన స్థానిక పద్మావతి సమేత శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం పూజలను ఆగమశాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటున్నారు. బుధవారం ఉదయం భక్తులకు ధరూర్ శ్రీనివాసాచార్యులు తిరుప్పాయి పారాయణం వినిపించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కొడంగల్‌లో ధనుర్మాసం పూజలు చేయడం ఆనవాయితీగా కొనసాగుతోంది. భక్తులు దేవేరులు సమేత మలయప్ప స్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

చదువులో రాణించాలి


మాట్లాడుతున్న ఎంపీపీ మంగమ్మ

బొంరాస్‌పేట: గిరిజన బాలికలు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంపీపీ మేర్గు మంగమ్మ ఆకాంక్షించారు. బుధవారం మండల పరిధిలోని బోట్లోని తండా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గిరిజన సంక్షేమ శాఖ నుంచి సరఫరా దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. గిరిజన బాలికల కోసం ప్రత్యేకంగా ఆశ్రమ, కస్తూర్బా పాఠశాలను నిర్వహిస్తుందన్నారు. పాఠశాలలో 280 మంది విద్యార్థినులకు మొదటి దశలో భాగంగా దుప్పట్లు అందాయని హెచ్‌ఎం జయరాణి అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేశ్యానాయక్, ఎంపీటీసీ మోతీబాయి, సర్పంచ్ లక్ష్మి, నాయకులు మేర్గు వెంకటయ్య, ఉపాధ్యాయులు శరణప్ప, సురేశ్, అంజలీదేవి పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

బావిని పూడ్చేయాలి



కొడంగల్ రూరల్: మండల పరిధిలో చిట్లపల్లిలోని కుమ్మరివాడలో ఇళ్ల పక్కనే పాడుబడిన బావి ప్రమాదకరంగా మారింది. రహదారి పక్కనే ఉండడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే పాడుబడిన బావిని పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలి.

-ముత్యప్ప, చిట్లపల్లి

ప్రహరీ నిర్మించాలి



కొడంగల్ మండల పరిధి కస్తూర్‌పల్లిలో రహదారి పక్కనే పాఠశాల ఉంది. పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో ఇబ్బందిగా మారింది. విద్యార్థులు ఆడుకునే సమయంలో ప్రమాదాలు జరిగే ప్రమాదముంది. అధికారులు పాఠశాలకు ప్రహరీ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలి. ఈవిషయంలో అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

-వెంకటయ్య, కస్తూర్‌పల్లి

న్యూస్ బాక్స్

విహారయాత్రలతో విజ్ఞానం



విహారయాత్రలో విద్యార్థులు

కొడంగల్ రూరల్: విహారయాత్రలతో విద్యార్థులు విజ్ఞానాన్ని ఆర్జించవచ్చని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. బుధవారం మండల పరిధి రుద్రారంలోని ఆదర్శ విద్యాలయం విద్యార్థులు జిల్లాలోని కోట్‌పల్లి, అనంతపద్మనాభస్వామి ఆలయం, కోట్‌పల్లి ప్రాజెక్టు తదితర ప్రాంతాలను సందర్శించారు. పాఠశాల సిబ్బంది సంగమేశ్వర్, బిచ్చయ్య, శేఖర్ ఉన్నారు.

మసీద్ మతపెద్దలకు వేతనం ఇవ్వండి

కొడంగల్: పట్టణంలోని ఇబ్రహీం మసీద్‌కు చెందిన ఇమాం, మౌజంకు ప్రభుత్వం గౌరవ వేతనం మంజూరు చేయలేదని మజీద్ కమిటీ అధ్యక్షుడు ఏకే యూసూఫ్ ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. టీఆర్ఎస్ ప్రభుత్వం ఇబ్రహీం మజీద్‌పై వివక్ష చూపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మజీద్‌కు చెందిన మతపెద్దలకు ఎందుకు గౌరవ వేతనం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం మహమూద్ అలీకి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈవిషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని కోరారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కుల్కచర్ల: ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తెలంగాణ రైతులు ఎప్పటికీ మరిచిపోరని ఎంపీపీ అరుణ, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయడంతో బుధవారం బండవెల్కిచర్ల గ్రామంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బోరుపంపు దగ్గర చిత్రపటం ఉంచి రైతులు, నాయకులు అభిషేకం నిర్వహించారు. దేశంలో ఎక్కడ కూడా రైతుల గురించి ఇంతగా ఆలోచించిన నాయకుడు ఎవరూ లేరని అన్నారు. రుణాల మాఫీతో పాటు, ఎకరాకు నాల్గు వేల రూపాయలు ఇవ్వడం దేశంలో ఎక్కడా లేదని అన్నారు. గతంలో వ్యవసాయానికి నీరు సక్రమంగా అందక రాత్రి వేళల్లో నానా అవస్థలు పడేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని తెలిపారు. ఇకపై రైతులు పగలే పంటలకు నీరు పారించి రాత్రి వేళలో హాయిగా నిద్ర పోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బండవెల్కిచర్ల సర్పంచ్ రామలింగం, ఎంపీటీసీ రాములు, పాంబండ దేవాలయ చైర్మన్ బాల్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజప్ప, నాగరాజు, పులి రాములు, సాయన్న, రాములు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

తప్పని ట్రాఫిక్ ఇబ్బందులు



కొడంగల్ రూరల్: పట్టణంలోని వినాయక చౌరస్తా, అంగడిబజార్ రోడ్డులో నిత్యం వాహనదారులు, పాదచారులు ట్రాఫిక్‌తో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంగడిబజార్‌లో సంత ఉన్న రోజున రోడ్డుపై ద్విచక్రవాహనాలు నిలపడంతో ఇక్కట్లకు గురవుతున్నారు. ఈవిషయంలో అధికారులు స్పందించి సమీపంలో ఉన్న విశాల ప్రాంతంలో వాహనాలను నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

టీజేఏసీ గ్రామ కమిటీ ఏర్పాటు

బొంరాస్‌పేట: సామాన్యులను చైతన్యం చేయడమే టీజేఏసీ లక్ష్యమని, దీని కోసం గ్రామగ్రామాన కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని ఆ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి అంగడిరైచూర్ కిష్టప్ప తెలిపారు. ఈమేరకు బుధవారం మండలంలోని చిల్మల్‌మైలారంలో టీజేఏసీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ఆత్మబలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో అందరికీ న్యా యం జరిగేందుకు పోరాటం చేస్తున్నామని తెలిపారు. అనంతరం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ చైర్మన్‌గా రాంచందర్, చైర్మన్‌గా రాములు, కన్వీనర్‌గా అనంతరాములు, కోఆర్డినేటర్ సాయిలు, అధికార ప్రతినిధి బాలప్ప, కోచైర్మన్లుగా వెంకటయ్య, రాజు, హన్మంతు, ప్రవీణ్, సురేశ్, కో కన్వీనర్లుగా యాదగిరి, దస్తప్ప, నర్సింలు, మల్లేశ్, వెంకటయ్య, అంజిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టీజేఏసీ మండల చైర్మన్ శైలేందర్‌సింగ్‌ఠాకూర్, కన్వీనర్ గౌరారం గోపాల్, సమన్వయకర్త ప్రవీణ్ ఉన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



కొడంగల్ : ఎస్సీ గురుకుల పాఠశాలలో సన్మానం



కొడంగల్ రూరల్ : చిట్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో..



కొడంగల్ రూరల్ : బీసీ గురుకుల పాఠశాలలో..

కొడంగల్: దేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మొదటి మహిళా రచయిత్రి సావిత్రి బాయి పూలే 187వ జయంతిని బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చౌరస్తాలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ గురుకుల పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణంరాజు, కాశీనాథ్, బస్వరాజ్, రాములు పాల్గొన్నారు.

కొడంగల్ రూరల్: మండల పరిధిలోని చిట్లపల్లి ప్రాథమికోన్నత, మండల కేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాలల్లో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆమె 52 పాఠశాలలను స్థాపించి ఉచిత విద్యను అందజేశారని కొనియాడారు. ఆ రోజుల్లోనే సొంత డబ్బులతో మధ్యాహ్న భోజన వసతులు కల్పించి విద్యకు ప్రాధాన్యం అందించారని చెప్పారు. అంబేడ్కర్ చౌరస్తాలో పలు పాఠశాలల విద్యార్థులతో యువజన కాంగ్రెస్ నాయకులు కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేశారు. చిట్లపల్లిలో పాఠశాల హెచ్‌ఎం బసప్ప, ఉపాధ్యాయులు చంద్రకళ, శ్రీలత, నర్సింలు, వీరేశం, బీసీ గురుకులలో ప్రిన్సిపాల్ రవిప్రకాష్, ఉపాధ్యాయులు రమాకాంత్, యాదగిరి, శ్రీనివాస్, అక్కి శ్రీనివాసమూర్తి, రమేష్‌నాయుడు, అనంతరాములు, యువజన కాంగ్రెస్ నాయకులు అశోక్, వెంకటయ్య, శంకర్‌నాయక్, రాజూనాయక్ తదితరులు ఉన్నారు.

బొంరాస్‌పేట: ఉపాధ్యాయ సంఘాలు, తెలంగాణ విద్యావంతుల వేదిక, టీజేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలేను మహిళా టీచర్లు ఆదర్శంగా తీసుకొని బాలికావిద్యను ప్రోత్సహించాలని సూచించారు. రేగడిమైలారం ఎంపీహెచ్‌ఎస్, చిల్మల్‌మైలారం ప్రాథమికోన్నత పాఠశాలల్లో కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు సావిత్రిబాయి జీవిత విశేషాలను వివరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు చంద్రశేఖర్, వెంకటేశ్, ఉపాధ్యాయులు మల్లికార్జున్, శ్రీప్రియ, ఉమాదేవి, నాగజ్యోతి, జలంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బొంరాస్‌పేట : రేగడిమైలారంలో..

రోడ్డు పనులు పూర్తిచేయండి

ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి పాదయాత్ర

పరిగి: పరిగి– వికారాబాద్ రోడ్డు విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే టీ.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పరిగి– వికారాబాద్ రోడ్డును ఆయన బుధవారం సందర్శించారు. ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి రోడ్డుపై పాదయాత్ర చేశారు. అధికారుల తీరుపై మండిపడ్డారు. ప్రభుత్వం చేపడుతున్న ఏ పనులు చూసినా నత్తనడకనే కొనసాగుతున్నాయని తెలిపారు. పరిగి– వికారాబాద్ రోడ్డు పనులు ప్రారంభించి రెండేళ్లు దాటినా పూర్తి కావటంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడికి వచ్చిన ఆర్‌అండ్‌బీ డీఈ ప్రభాకర్ రెండు నెలల్లో రోడ్డు పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు నారాయణ్‌రెడ్డి, టీ.వెంకటేశ్, చిన్ననర్సింహులు, ఆనెం ఆంజనేయులు, సర్వర్, జగన్, అశోక్, వెంకటయ్య, షాహెద్ పాల్గొన్నారు.



పరిగి-నస్కల్ రోడ్డుపై పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

రూ.56 లక్షలతో పరిగి బస్టాండ్ అభివృద్ధి

పరిగి బస్‌స్టాండును రూ.56 లక్షలతో ఆధునీకరిస్తామని ఎమెల్యే టీ.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బస్టాండు అభివృద్ధి కోసం కేటాయించిన నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను విద్యార్థులు, ప్రయాణీకుల సమక్షంలో బుధవారం డిపో మేనేజర్ మోహన్ రావ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు, నాయకులు

కుల్కచర్ల: ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తెలంగాణ రైతులు ఎప్పటికీ మరిచిపోరని ఎంపీపీ అరుణ, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయడంతో బుధవారం బండవెల్కిచర్ల గ్రామంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బోరుపంపు దగ్గర చిత్రపటం ఉంచి రైతులు, నాయకులు అభిషేకం నిర్వహించారు. దేశంలో ఎక్కడ కూడా రైతుల గురించి ఇంతగా ఆలోచించిన నాయకుడు ఎవరూ లేరని అన్నారు. రుణాల మాఫీతో పాటు, ఎకరాకు నాల్గు వేల రూపాయలు ఇవ్వడం దేశంలో ఎక్కడా లేదని అన్నారు. గతంలో వ్యవసాయానికి నీరు సక్రమంగా అందక రాత్రి వేళల్లో నానా అవస్థలు పడేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని తెలిపారు. ఇకపై రైతులు పగలే పంటలకు నీరు పారించి రాత్రి వేళలో హాయిగా నిద్ర పోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బండవెల్కిచర్ల సర్పంచ్ రామలింగం, ఎంపీటీసీ రాములు, పాంబండ దేవాలయ చైర్మన్ బాల్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజప్ప, నాగరాజు, పులి రాములు, సాయన్న, రాములు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

పరిగి పట్టణంలో..



పరిగి: వ్యవసాయం కోసం 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ అందిస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం చారిత్రక నిర్ణయమని టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొప్పుల మహేశ్‌రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల శ్యాంసుందర్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పరిగిలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం హర్షణీయమని, రైతులు నీటిని వృథా చేసుకోకుండా పథకం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో 7 గంటల కరంటు కూడా వదలని స్థాయి నుంచి రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ కనివిని ఎరగని రీతిలో 24 గంటల నిరంతర ఉచిత కరంటు ఇచ్చే స్థాయికి తీసుకు వచ్చారని తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అశోక్ రెడ్డి, హరికృష్ణ, నారాయణ్‌రెడ్డి, రవికుమార్, అనూష, చుక్కయ్య, ముకుందశేఖర్,రాజు,బషీర్,హాజీ హమీరొద్దీన్,తదితరులుపాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తిచేయండి



పరిగి-నస్కల్ రోడ్డుపై పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే



డీఎంకు నిధుల ప్రొసిడింగ్ అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి: పరిగి– వికారాబాద్ రోడ్డు విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పరిగి– వికారాబాద్ రోడ్డును ఆయన బుధవారం సందర్శించారు. ఆర్అండ్‌బీ అధికారులతో కలిసి రోడ్డుపై పాదయాత్ర చేశారు. అధికారుల తీరుపై మండిపడ్డారు. ప్రభుత్వం చేపడుతున్న ఏ పనులు చూసినా నత్తనడకనే కొనసాగుతున్నాయని తెలిపారు. పరిగి– వికారాబాద్ రోడ్డు పనులు ప్రారంభించి రెండేళ్లు దాటినా పూర్తి కావటంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడికి వచ్చిన ఆర్అండ్‌బీ డీఈ ప్రభాకర్ రెండు నెలల్లో రోడ్డు పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు నారాయణ్‌రెడ్డి, టి.వెంకటేష్, చిన్ననర్సింహులు, ఆనెం ఆంజనేయులు, సర్వర్, జగన్, అశోక్, వెంకటయ్య, షాహెద్ తదితరులు పాల్గొన్నారు.

రూ.56 లక్షలతో పరిగి బస్టాండ్ అభివృద్ధి

పరిగి బస్టాండును రూ.56 లక్షలతో ఆధునీకరిస్తామని ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బస్టాండు అభివృద్ధి కోసం కేటాయించిన నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను బుధవారం డిపో మేనేజర్ మోహన్‌రావ్‌కు అందజేశారు.

పాఠశాలల నిర్వహణలో ఎస్ఎంసీలు కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి హరిశ్చందర్

దోమ: పాఠశాలల పనితీరు నిర్వహణ పరిశీలనలకు ఎస్ఎంసీకి పూర్తి బాధ్యతలు ఉన్నాయని ఎంపీపీ వెంకటయ్య, ఎంపీడీఓ నాగ్రప్రత్యూష, ఎంఈఓ హరిశ్చందర్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలో మండలంలోని ఎస్ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలకు ప్రభుత్వం ఎంత నిధులు మంజూరు చేస్తోంది. వీటిని ఎలా ఖర్చు చేస్తున్నారనే విషయాలు తమ ఆధీనంలో ఉంటాయన్నారు. ప్రతి పాఠశాలలో ఎస్ఎంసీ సభ్యులు మధ్యాహ్న భోజనం, విద్యార్థుల అభ్యాసం ఉపాధ్యాయుల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు. బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించేల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు హరిలాల్, సీఆర్‌పీలు సతీష్, రెడ్యానాయక్, రఘుసింగ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

పూడూరు: ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ అండుబాటులో ఉంటామని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాకంచర్ల ఆలయంలో సంఘం 2018 క్యాలెండర్‌ను విడుదల చేశారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్, రాఘవేందర్‌రెడ్డి, నర్సిలు, కిష్టయ్య, అంజిలయ్య, శ్రీమన్నారాయణ, బుచ్చిబాబు,బాల్‌రాజ్,అనీల్,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విలీన గ్రామాల్లో ఆందోళన



మరికల్‌లో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

కుల్కచర్ల: తమ గ్రామాలను కుల్కచర్ల మండలంలోనే ఉంచాలని కోరుతూ 15 రోజులుగా ప్రజలు ఆందోళన చేస్తున్నారు. కుల్కచర్ల మండం నుంచి 5 గ్రామాలను విడదీసి మహబూబ్‌నగర్ జిల్లాలో కలపడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని మరికల్, మల్కాపూర్, కల్మన్‌కల్వ, కొత్తపల్లి, చాకల్‌పల్లి వాసులు చెప్పారు. ఈ మేరకు మరికల్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. పాండురంగయ్య తదితరులు ఉన్నారు.

టీఆర్ఎస్‌కు రోజులు దగ్గరపడ్డాయి

దోమ: తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ ఇచ్చిన మాటలను విస్మరించి రాష్ట్రం కోసం పాటు పడిన వ్యక్తులను అరెస్టులు చేయడం సరికాదని తెలంగాణ ఇంటి పార్టీ జిల్లా అధ్యక్షుడు రామన్న పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ అరెస్టును ఖండిస్తూ బుధవారం గుండాల్‌లో అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరహార దీక్ష చేపట్టారు. పోలీసులు చేరుకొని దీక్షను భగ్నం చేశారు. ఎంఆర్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వెండితెర



హలో: సాయికృష్ణ 70 ఎంఎం (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30

ఇ..ఈ: భవానీ 70 ఎంఎం(పరిగి) 11.15, 2.15, 6.30, 9.30

ఎంసీఏ:

శారద 70 ఎంఎం ఏ/సీ డీలక్స్ (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30 సెల్ 9666949797



కుల్కచర్లలో సావిత్రి బాయి పూలే జయంతిలో పాల్గొన్న నాయకులు



వీరాపూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో పూలే జయంతి

సావిత్రిబాయి పూలే ఆదర్శనీయురాలు

కుల్కచర్ల:

మండలంలో బుధవారం సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్తగా, భారత దేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా అమె చేసిన సేవలను కొనియాడారు. నేటి మహిళలకు సావిత్రి బాయి పూలే ఆదర్శమని అన్నారు. వీరాపూర్‌లో ప్రాథమిక పాఠశాలలో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పూలే చరిత్ర గురించి వివరించారు. కుల్కచర్ల సర్పంచ్ జానకీరాం, కుల్కచర్ల ఎంపీటీసీ మాలే కృష్ణగౌడ్, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ రాజు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకుడు పీఈటీ రాములు, కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు భరత్‌కుమార్, యువజన సంఘాల నాయకులు వీరాపూర్‌లో మండల వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు వెంకటేష్ ఉన్నారు.

సేవలు చిరస్మరణీయం

దోమ: నిమ్నవర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని పలు ప్రజా సంఘాల నాయకులు అన్నారు. బుధవారం సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో టీమాస్ ఆధ్వర్యంలో, దిర్సంపల్లి గ్రామంలో స్వేరోస్, అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఐనాపూర్ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళా హ క్కుల కోసం పోరాటం చేసిన తొలి మహిళ అని కొనియాడారు. విద్యాఅభివృద్ధికి ఆమె ఎన్నో సేవలందించారని అన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి హరిశ్చందర్, రామకృష్ణధనేశ్వర్, టీమాస్ నాయకులు మోగులయ్య, వెంకట్‌రాములు, వెంకటయ్య శ్రీనివాస్,మొగులయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

తుంకలగడ్డలో..

పరిగి: వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యాన బుధవారం సావిత్రిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పరిగి మండల పరిధిలోని తుంకలగడ్డలో వ్యవసాయ కూలీల సమక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సావిత్రిబాపూలే జయంతి వేడుకలు నిర్వహించారు.



దోమలో టీ మాస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు



ఐనాపూర్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్న ఉపాధ్యాయులు..

న్యూస్ బాక్స్

యువజన ఉత్సవాల్లో 'ఆశ్రమ' బాలికలు



కుల్కచర్ల(పరిగి): మండల పరిధిలోని బండవెల్కిచర్ల గిరిజన ఆశ్రమ పాఠశాల బాలికలు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న యువజన ఉత్సవాల్లో బుధవారం పాల్గొన్నారు. బాలికలు గిరిజన సంప్రాదాయ దుస్తులు ధరించి పలు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ బాలవరలక్ష్మి పాల్గొన్నారు.

శబరిమలకు తరలిన స్వాములు

పూడూరు: మండల పరిధిలోని ఎన్కేపల్లి సన్నిధానంలో బుధవారం అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం ప్రాంగణంలో అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములు శబరిమలకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దయాకర్, ఎంపీటీసీ సురేందర్, రాకంచర్ల ఆలయకమిటీ చైర్మన్ నర్సింలు, గురుమూర్తిస్వామి, శ్రీనివాస్‌స్వామి, అయ్యప్పస్వామి, రాఘవేందర్‌స్వామి, విక్రంస్వామి, స్వాములు పాల్గొన్నారు.

రేపు దివ్యాంగులకు బస్‌పాస్‌లు

పూడూరు: మండల పరిధిలోని దివ్యాంగులు ఉచిత బస్సుపాస్‌లు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం కొమురయ్య తెలిపారు. ఈ నెల 5న మండల కేంద్రంలో ఆర్టీసీ, ఐకేపీ ఆధ్వర్యంలో రాయితీ బస్సుపాస్‌లు పంపిణీ చేస్తామని తెలిపారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

కుల్కచర్ల: ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని ఎంపీడీఓ తారీక్ అన్వర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు సాల్వీడ్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్లు, కస్తూర్బా గాంధీ స్కూళ్లను సందర్శించారు. సాల్వీడ్‌లో సీసీ రోడ్డు పనులను పర్యవేక్షణించారు. పనులలో నాణ్యత కొరవడకుండ చేయాలని తెలిపారు. పీఆర్ఏఈ మణికుమార్, పంచాయతీ కార్యదర్శ మురళి, గ్రామస్తులు కొండయ్య, నర్సింలు తదితరులు ఉన్నారు.



సాల్వీడ్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

ఎస్ఎంసీ చైర్మన్లు, హెచ్ఎంలకు శిక్షణ

కుల్కచర్ల: పాఠశాలల అభివృద్ధిలో ఎస్ఎంసీలు కీలక పాత్ర పోషించాలని ఎంపీపీ అరుణ, ఎంఈఓ అబీబ్‌అహ్మద్ అన్నారు. మండల పరిధిలోని హెచ్ఎంలు, ఎస్ఎంసీ చైర్మన్లకు బుధవారం ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చెర్మెన్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ



సావిత్రిబాయి సేవలు చిరస్మరణీయం

- విద్యతోనే మహిళాభివృద్ధి అని చాటిన మహనీయురాలు
- ఘనంగా పూలే జయంతి వేడుకలు

తాండూరు టౌన్: విద్యతోనే మహిళాభివృద్ధి సాధ్యమని యావత్ లోకానికి చాటి చెప్పిన ఆదర్శ మహిళ సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు బుధవారం తాండూరు పట్టణంలో ఘనంగా జరిగాయి. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని చైతన్య జూనియర్ కళాశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్, కౌన్సిలర్ సుమిత్‌గౌడ్‌లు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అన్యాయాలు, అక్రమాలను అరికట్టాలంటే మహిళలు చదువుకోవాలని సావిత్రి బాయి పూలే స్వతహాగా తాను చదువు నేర్చుకుని, పాఠశాలలను స్థాపించి ఎందరో మహిళలకు విద్యను నేర్పించిందన్నారు. సతీసహగమనంను వ్యతిరేకించడం, వితంతు వివాహాలను ప్రోత్సహించడం, మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధిపరచడమే లక్ష్యంగా భర్త మహాత్మా జ్యోతిబా పూలే సహకారంతో ఆమె చేసిన సేవలు అందరికీ ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో వివేక్ యువజన సంఘం వ్యవస్థాపకులు బీడే వీరభద్రప్ప, అబ్బని బసయ్య, భద్రేశ్వర్, బొప్పి సురేష్, షుకూర్ తదితరులు పాల్గొన్నారు.

పూలే జీవితం ఆదర్శనీయం

యాలాల: సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. విప్లవాలకు పూలే జీవితం ఆదర్శమన్నారు. కులవ్యవస్థను ప్రతిఘటించిన మహిళ పూలె అని కొనియాడారు. సావిత్రి బాయి మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు కావడం దేశానికి ఆదర్శమన్నారు. స్త్రీ విద్య, స్త్రీ సమానత్వం కోసం పోరాడిన మహిళగా పూలే నిలుస్తారన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్‌ల సంఘం అధ్యక్షుడు హన్మంతు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గప్ప, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్కయ్య, యాదవ సంఘం మండల కార్యదర్శి నర్సింహులు, నాయకులు మంజుల, అనుసూయమ్మ తదితరులు ఉన్నారు.



తాండూరు పట్టణంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు



యాలాల: సావిత్రి బాయి చిత్రపటం వద్ద నివాళులు



తాండూరు రూరల్: చెంగోల్లో సావిత్రిబాయి జయంతి కార్యక్రమం

స్త్రీలలో చైతన్యం ఆమె ఘనతే..

తాండూరు రూరల్: సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్యపర్చిన మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిభాయ్‌పూలె అని టీమాస్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ అన్నారు. సావిత్రిభాయ్ పూలే జయంతి సందర్భంగా బుధవారం చెంగోల్ గ్రామంలో నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. సావిత్రిభాయ్‌పూలే స్త్రీల సాధికారిత కోసం ఎంతగానో కృషిచేశారు. బాల్య వివాహాలను, మూఢనమ్మకాలు, సతీసహగమనానికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపారాని పేర్కొన్నారు. 1848లో పూణెలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో టీమాస్ జిల్లా నాయకులు బసన్న,మండల చైర్మన్ న్యాయవాధి సుధకర్, కన్వీనర్ జైపాలు ఉన్నారు.

టీమాస్ నూతన కమిటీ

మండల పరిధిలోని చెంగోల్ గ్రామంలో టీమాస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ చైర్మన్‌గా చాకలి వీరప్ప, కన్వీనర్ బాలప్ప, కో–కన్వీనర్ రమేష్,గోరెప్ప,యాదప్ప,కమిటీ సభ్యులు బాలప్ప, బసప్ప ,ఎల్లప్ప, ఆశయ్య, బాలప్ప,రాములు, గోపాల్, రవి, శ్రీనివాస్‌లు ఉన్నారు.

న్యూస్ బాక్స్

సెల్‌టవర్ ఏర్పాటును ఆపండి

యాలాల: తిమ్మాయిపల్లిలో ఏర్పాటు చేస్తున్న ప్రైవేటు సెల్‌టవర్ ఏర్పాటును నిలిపివేయాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్ అశోక్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర హన్మంతు మాట్లాడుతూ..సెల్ టవర్ ఏర్పాటుతో మూగజీవాలు, పక్షులు మృత్యువాత పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విచ్చలవిడిగా టవర్ల ఏర్పాటుతో వెలువడే సిగ్నల్స్‌తో ఆరోగ్యానికి హానికలిగే అవకాశం ఉందన్నారు.రెవెన్యూ అధికారులు స్పందించే గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సెల్‌టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నర్సింహులు, కాశప్ప, రామప్ప, ఉమేష్ ఉన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

హెచ్‌డీఎఫ్‌సీ డీజీ ధన్‌యాత్ర ప్రారంభం

తాండూరు: స్థానిక హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఆధ్వర్యంలో బుధవారం డీజీ ధన్ యాత్ర ప్రారంభించారు. బ్యాంకు మేనేజర్ సాంబశివరావు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు ఉత్తమ సేవలను అందిస్తామన్నారు. డిజిటల్ సేవలపై ప్రతి ఒక్కరూ అవగహన పెంచుకోవాలన్నారు గ్రామాలలో డిజిటల్ బ్యాంకింగ్‌పై అవగహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ రఘువేందర్‌గౌడ్, ప్రసాద్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



డీజీ యాత్రను ప్రారంభిస్తున్న మేనేజర్

సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.4.5 కోట్లు

- ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- 'నిరంతరం కరెంట్' టీఆర్ఎస్ ఘనతే
- బషీరాబాద్ ఎంపీపీ కరుణ

బషీరాబాద్: మండలంలోని అన్ని గ్రామాలు, తండాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.4.5కోట్ల ఉపాధి హామీ, సీడీపీ నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు ఎంపీపీ కరుణ తెలిపారు. బుధవారం ఆమె మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాబోయే రోజుల్లో మండలంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరగనున్నాయని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు ఇవ్వనన్ని నిధులను గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని అన్నారు. రవాణా మంత్రి మహేందర్‌రెడ్డి, జడ్పీ అధ్యక్షురాలు సునీతారెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయన్నారు. జిల్లా పరిషత్ నిధులతో అన్ని గ్రామాలలో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పారు. త్వరలో మరిన్నీ జడ్పీ నిధులు కూడా మంజూరు కానున్నట్లు ఎంపీపీ తెలిపారు.



మాట్లాడుతున్న ఎంపీపీ కరుణ

రైతుల్లో సంబురం

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడకముందు కోతలతో నిత్యం రోడ్లపై ధర్నాలు చేసే రైతులు ఇప్పుడు 24గంటల ఉచిత కరెంట్‌తో సంబర పడిపోతున్నారని అన్నారు. దేశంలోనే టీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన ఘనత అని అన్నారు. ఈ సందర్భంగా రైతుల పక్షాల ఎంపీపీ కరుణ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమాదేవి ఉన్నారు.

ప్రాజెక్టు కాల్వలను పరిశీలించిన డీఈ

యాలాల: జుంటుపల్లి ప్రాజెక్టు కాల్వలను బుధవారం తాండూరు ఇరిగేషన్ డీఈ నీరజ పరిశీలించారు. వారం రోజులుగా అక్కంపల్లి గ్రామానికి చెందిన రైతులు తాండూరులోని ఇరిగేషన్ కార్యాలయం ఎదుట సాగునీటి విషయమై ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా కాల్వల నుంచి దిగువకు పారే నీటి విషయమై డీఈ అక్కంపల్లి రైతులతో చర్చించారు. కాల్వల పనులను పూర్తిస్థాయిలో చేపడితే నీరు దిగువకు పారే అవకాశం ఉందా లేదా అనే అంశాలను పరిశీలించారు. సమస్య పరిష్కారానికిగాను ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయాలను స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. సాగునీటి విషయమై రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని డీఈ హామీ ఇచ్చారు. డీఈ వెంట జేఈ ధర్మకుమార్, ఆయకట్టురైతులు ఉన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఇరిగేషన్ డీఈ

లోకల్ వాయిస్


ఉద్యోగాలు కల్పించాలి



తాండూరు మండలం సంగెంకాలన్, మల్కాపూర్ గ్రామాల్లో ఉన్న సిమెంట్ ఫ్యాక్టరీల్లో స్థానిక యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ఎంతో మంది నిరుద్యోగులు ఐటీఐ, డిప్లొమా పూర్తి చేసి ఖాళీగా ఉన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు కల్పించుకోని స్థానిక నిరుద్యోగులకు ఫ్యాక్టరీల్లో ఉద్యోగాలు కల్పించాలి.

- కాళ్ల సంజీవ్‌రెడ్డి, సంగెంకాలన్ గ్రామం

అంబులెన్స్ రావడంలేదు



తాండూరు మండలం మైసమ్మ తండాకు రోడ్డు సౌకర్యం లేదు. దీంతో అత్యవసర సమయంలోనూ అంబులెన్స్ రావడంలేదు. దీంతో తండావాసులు వైద్యంకోసం చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం కల్పించుకోని మా తండాకు రోడ్డవేయాలి. అంబులెన్స్ వచ్చేలా చర్యలు తీసుకోవాలి.

-వినోద్, రైతు, మైసమ్మతండా

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



హలో: శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00

టైగర్ జిందాహే: శ్రీలక్ష్మీమహల్
11.30, 2.30, 6.30, 9.30

ఎంసీఏ: చంద్ర 11.00, 2.00, 6, 9.00

ఇఈ: శ్రీనివాస: 11.00, 2.00, 6.00, 9.00

నెపోలియన్: శివశక్తి:
11.00, 2.00, 6.00, 9.00

కంపును భరించలేం



తాండూరు మండల పరిధిలోని కోత్లాపూర్‌లో కాల్వల్లో మురుగు పేరుకుపోయింది. దీంతో వీధులన్నీ కంపుకొడుతున్నాయి. కొన్ని సంవత్సరాల నుంచి మురుగు తొలగించడంలేదు. కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు కల్పించుకుని మురుగు తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

– తాండూరు రూరల్

న్యూస్ బాక్స్

శబరిమలకు అయ్యప్ప మాలధారుల పయనం



తాండూరు: అయ్యప్ప స్వామి శరణుఘోషతో మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములు ఇరుముడిలతో శబరిగిరికి బుధవారం బయలుదేరి వెళ్లారు. తాండూరు పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం, వెంకటేశ్వర దేవాలయాలలో మండల దీక్ష ధారణ ముగియడంతో ఇరుముడులను కట్టుకున్నారు. ఈ సందర్భంగా గురుస్వాముల ఆద్వర్యంలో ఇరుముడి పూజలు చేశారు. అనంతరం మాలాధారణ చేసిన స్వాములు భజనలు చేశారు. మాలధారణ చేసిన స్వాముల కుటుంబికులు చేరుకొని శబరిగిరికి యాత్రాకు పంపించారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన నాయకులు



కరన్‌కోట్: తాండూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ అశోక్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన పలువురు నాయకులు బుధవారం కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షాలు తెలపడంతో పాటు కరన్‌కోట్‌లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఆహ్వానించారు. కాగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సమష్టిగా పోరాడి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా నాయుకలందరూ కృషిచేయాలని రేవెంత్‌రెడ్డి పేర్కొనట్టు నాయకులు తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

- బషీరాబాద్ ఎంపీపీ కరుణ
- పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, తదితరులు

బషీరాబాద్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని బషీరాబాద్ ఎంపీపీ కరుణ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల పీఆర్‌టీయూ శాఖ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సర్పంచ్ జయమ్మ, ఉపాధ్యాయ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో మంచి ఫలితాలు తీసుకువచ్చేలా ప్రతీ ఉపాధ్యాయుడు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. సర్పంచ్ జయమ్మ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కుదిరేల విద్యాబోధన చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు నాగేంద్రయ్య, నరేష్ చౌహాన్, పీఏసీఎస్ డైరెక్టర్ అజయ్‌ప్రసాద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ యూసుప్ ఖాన్, ఇంచార్జీ ఎంపీడీఓ ఉమాదేవి, ఎంఈఓ నర్సింగ్‌రావు, పీఆర్టీయు మండల అధ్యక్ష కార్యదర్శులు రవికాంత్,నర్సింహారెడ్డి, సంఘం నాయకులు ఫైమూదాబేగం, మహేష్, ముసవీర్, నాగరాజు, విజయ్‌కుమార్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలోనూ సేవా కార్యక్రమాలు

- సిటీ కేబుల్ ఏండీ నర్సింహారెడ్డి వెల్లడి
- తల్లి గోటిగ వెంకటమ్మ స్మారకార్థం అంగన్‌వాడీ పిల్లలకు దుస్తుల పంపిణీ



గాజీపూర్‌లో అంగన్‌వాడీ పిల్లలకు దుస్తులు పంపిణీ చేస్తున్న నర్సింహారెడ్డి

పెద్దేముల్: ప్రతి గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తాండూరులోని శ్రీసాయి సిటీకేబుల్ ఏండీ, మాజీ హోంమంత్రి సబితారెడ్డి సోదరుడు నర్సింహారెడ్డి (బాబు)అన్నారు. బుధవారం పెద్దేముల్ మండలం గాజీపూర్‌లో అంగన్‌వాడీ పిల్లలకు ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. పేదలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. తల్లిదండ్రులు మాజీ ఎంపీపీ గోటిగ మహిపాల్‌రెడ్డి, గోటిగ వెంకటమ్మ పేరుమీదగా ప్రతి పాఠశాలల్లో పేద విద్యార్థులను ఆదుకుంటానని తెలిపారు. అదేవిధంగా పెద్దేముల్ మండల కేంద్రాంలో బస్టాండ్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. గాజీపూర్‌లోని పాఠశాలకు వాటర్ ఫిల్టర్‌ప్లాంట్, విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ చేస్తానని నర్సింహారెడ్డి తెలిపారు.కష్టపడి చదివి తల్లిదండ్రులతో పాటు ఊరికి మంచిపేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర కన్వీనర్ రియాజ్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్‌చారీ, గ్రామ సర్పంచు ఆనందలక్ష్మీ, గ్రామపెద్దలు శ్రీనివాస్‌రెడ్డి, యువజన సంఘం నాయకులు వడ్ల సంగమేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, పీఆర్టీయూ నాయకులు నాగప్ప, అంగన్‌వాడీ టీచర్ జహంగీర్‌బేగం, కేబుల్ ఆపరేటర్లు నసీర్, మహేష్, పరమేష్‌లు ఉన్నారు.

Zone Guide

వీధుల్లో ఫ్లెక్సీలు నిషేధం

తాండూరు: మున్సిపల్ పరిధిలో ఫ్లెక్సీల ఏర్పాటును నిషేధించినట్టు తాండూరు మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు బుధవారం తెలిపారు. పట్టణంలోని రోడ్లపై, వీధులలో, ప్రధాన చౌరస్తాలపై ఎక్కడా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయరాదన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం తాండూరు పట్టణంలో ప్లాస్టిక్ నిషేధించామన్నారు. ప్లాస్టిక్ కవర్లు 50 మైక్రోన్ కంటే తక్కువ ఉన్న కవర్లను, ప్లాస్టిక్ వస్తువులను సీజ్ చేయడంతో పాటు జరిమానాలను విధిస్తామన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా తాండూరు పట్టణంలో పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు తడి చెత్తను, పొడి చెత్తను వేర్వేరుగా చేసి మున్సిపల్‌కు పారిశుద్ధ్య వాహనదారులకు అందించాలన్నారు.

నేడు మాజీ హోంమంత్రి సబితారెడ్డి రాక

తాండూరు రూరల్: మండల పరిధిలోని కోటబాసుపల్లి గ్రామానికి మాజీ హోంమంత్రి సబితారెడ్డి రానున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సబితారెడ్డి తల్లి స్వర్గీయ గోటిగ వెంకటమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం గురువారం స్వగ్రామం కోటబాసుపల్లిలో నిర్వహించనున్నారు.

నేడు ఉద్యోగ విరమణ సభ

తాండూరు రూరల్: మండల పరిధిలోని అల్లాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మయ్య పదవీ విరమణ సభ నిర్వహించనున్నట్లు పీఆర్టీయూ మండల శాఖ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం మధ్యహ్నం 12 గంటలకు పట్టణంలోని ఆర్యవైశ్య ఓపెన్ ఆడిటోరియంలో నిర్వహిస్తామన్నారు. ముఖ్య అతిథిగా మంత్రి మహేందర్‌రెడ్డి పాల్గొంటారని వారు తెలిపారు.

10న మండల సర్వసభ్య సమావేశం

పెద్దేముల్: మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 10న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పి. మహేందర్‌రెడ్డి రానున్నట్లు వారు తెలిపారు.కావున ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొనాలని సూచించారు.

బాల్యవివాహాలు చేస్తే చర్యలు

పెద్దేముల్: బాల్యవివాహాలు చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని పెద్దేముల్ ఎంపీడీఓ రామప్రసన్న అన్నారు. బుధవారం పెద్దేముల్ బాలికల పాఠశాల్లో 1098 చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాంలోని బాలికలు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని సూచించారు. చదువుకోవడం వలనే బాల్య వివాహాలను నిర్మూలించవచ్చని అన్నారు. కార్యక్రమంలో చైల్డ్‌లైన్ ప్రతినిధి నర్సిహులు, ఎస్ఎంసీ చైర్మన్ పెంటప్ప, ఉపాధ్యాయులు ఉన్నారు.

కార్యకర్తల సమావేశానికి తరలిరండి

తాండూరు రూరల్: టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి తాండూరు మండలంలోని టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆ పార్టీ మండలాధ్యక్షులు గుర్రంపల్లి రాందాస్ ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం మధ్యహ్నం 12 గంటలకు పట్టణంలోని ఎంపీటీ ఫంక్షన్‌హాల్లో కార్యకర్తల సమావేశం ఉంటుందన్నారు. సమావేశానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పి. మహేందర్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు.



సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

తొలి మహిళా ఉపాధ్యాయురాలి సేవలు కొనియాడిన రాజకీయ, వివిధ సంఘాల నాయకులు

నవాబుపేట: తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయిపూలే చేసిన సేవలు ఎనలేనివని స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు శేఖర్ పేర్కొన్నారు. ఆమె జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కోరారు. సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా నవాబుపేటలోని కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్వేరోస్ జనాయకులు పరమేశ్వర్, రాములు, శివకుమార్, టీజీపీఏ నాయకులు జాన్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ధారూరు: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కుమ్మరి వెంకట్, హెచ్‌ఎం వరలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు బాబాఖాన్, సీఆర్‌పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నెల్లి జనార్దన్, టీమాస్ ఫోరం నాయకులు మహిపాల్, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల నివాళి

అనంతగిరి: సతీసహగమనానికి స్వస్తి పలికిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోళ్ల యాదయ్య కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వికారాబాద్‌లో పూలే చిత్రపటానికి పూలమాలలు ఘనంగా జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారని కొనియాడారు. కార్యక్రమంలో మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు రజిని, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, జిల్లా కార్యదర్శులు రాజునాయక్, రమేశ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వసంత్‌కుమార్, సేవాదళ్ అధ్యక్షుడు మేనాజ్, బంట్వారం మండల అధ్యక్షుడు రాచిరెడ్డి, వికారాబాద్ మండల అధ్యక్షుడు గోవర్దన్‌రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు రవికుమార్, నాయకులు అనిల్, నాగేశ్ ఉన్నారు.



అనంతగిరి: సావిత్రబాపూలేకు వైఎస్సార్‌సీపీ నాయకులు



కోట్‌పల్లిలో.. నాయకుల నివాళి

టీమాస్ ఆధ్వర్యంలో..

వికారాబాద్‌లోని అర్‌అండ్‌బీ అతిథి గృహంలో సావిత్రిబాయి చిత్రపటానికి టీమాస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీమాస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సాధు సత్యనాథన్, కార్యదర్శి మల్లేశం, నాయకులు వెంకట్రాములు, ఆనంద్, అంజయ్య, అశోక్, మైపాల్ పాల్గొన్నారు.

బంట్వారం: సావిత్రిబాయ్ పూలే జయంతి వేడుకలు బుధవారం కోట్‌పల్లి, బంట్వారం మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పలువురు నాయకులు ఘన నివాళులర్పించారు. ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం, నాయకులు కొండయ్య, ప్రభాకర్, పతంగి పాండు, చైల్డ్ ప్రతినిధి శ్రీనివాస్, శ్రీశైలం పాల్గొన్నారు.

మోమిన్‌పేట్: మండల పరిధిలోని ఎన్కతల, మోమిన్‌పేట్ గ్రామాల్లో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. జ్యోతిబా పూలే చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మోమిన్‌పేట్ సర్పంచ్ చంద్రయ్య, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వెంకట్, జై భీం మండల అధ్యక్షుడు నర్సిములు, నాయకులు మంగలి రాజు, లక్ష్మణ్, రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



ధారూరు: పాఠశాలలో మాట్లాడుతున్న హెచ్‌ఎం



మోమిన్‌పేట్: నివాళులర్పిస్తున్న నాయకులు



బంట్వారంలో సావిత్రిబాయ్ చిత్రపటానికి నివాళులు



అనంతగిరి: టీమాస్ నాయకుల నివాళి



వికారాబాద్ అర్బన్: పట్టణంలోని ఆలంపల్లి సమీపంలో రోడ్డు గుంతలుగా మారింది. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి గుంతలను పూడ్చివేయాలని వాహనదారులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

న్యూస్ బాక్స్

మందకృష్ణను వెంటనే విడుదల చేయాలి

అనంతగిరి: మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని మాదిగ విద్యార్థి సమాఖ్య (ఎంఎస్‌ఎఫ్) జిల్లా ఇన్‌చార్జి ఆనంద్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ అరెస్టు ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేన్నారు. 23 ఏళ్లుగా ఉద్యమం చేస్తున్న తాము ఏనాడు హింసకు తావులేకుండా శాంతియుతంగా ఉద్యమించామని గుర్తుచేశారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం కుట్రపూరితంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని కోరారు. వెంటనే సీఎం కేసీఆర్ అధ్యక్షతన అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

రూపే కిసాన్ కార్డులు వినియోగించుకోవాలి



రూపే కార్డులపై అవగాహన కల్పిస్తున్న పీఏసీఎస్ చైర్‌పర్సన్

నవాబుపేట: బ్యాంకులు జారీ చేసిన రూపే కిసాన్ కార్డులను రైతులు వినియోగించుకోవాలని పీఏసీఎస్ చైర్ పర్సన్ ప్రమూక సూచించారు. మండల కేంద్రంలోని సహకార బ్యాంకులో బుధవారం రైతులకు గో డిజిటల్ అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మారుతున్న పరిస్థితితులకు అనుగుణంగా రైతులు మారాలని చెప్పారు. చేతిలో నగదు లేకపోయినా కార్డుల ద్వారా లావాదేవీలు నిర్వహించవచ్చునని తెలిపారు. రూపే కార్డులతో బహు ప్రయోజనాలు ఉన్నాయని, ఏటీఎంల ద్వారానే చెల్లింపులు జరిగేలా అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏజీఎం సతీశ్‌రెడ్డి, సీఈఓ పర్మారెడ్డి, సిబ్బంది అచ్యుత్, శిరీష తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలను అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్సీ యాదవరెడ్డి

నవాబుపేట: త్వరలోనే మండల కేంద్రంలో గ్రంథాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరి గోడ నిర్మిస్తామని ఎమ్మెల్సీ యాదవరెడ్డి హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయ భవన నిర్మాణం ఏళ్లుగా అసంపూర్తిగా మిగిలిందని, జూనియర్ కళాశాలకు ప్రహారి లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. కళాశాల ఆవరణలో హరితహారంలో పెంచిన మొక్కలు పెరగడం లేదని వాటిని సంరక్షించాలని సూచించారు. కళాశాల మైదానం సక్రమంగా లేదని, అభివృద్ధి పనులకు నిధులు ఇచ్చి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఆయన వెంట డీఈ రాజ్‌మోహన్, ఏఈ లక్ష్మయ్య, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మాణిక్‌రెడ్డి, రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ వెంకటయ్య, ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు ఘన సన్మానం



కొండల్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

మర్పల్లి: జిల్లా గ్రంథాలయం చైర్మన్ కొండల్‌రెడ్డిని మర్పల్లి సహకార సంఘం చైర్మన్ ఎస్ ప్రభాకర్‌గుప్తా తన కార్యాలయంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌గుప్తా మాట్లాడుతూ.. మండలానికి చెందిన కొండల్‌రెడ్డి జిల్లా గ్రంథాలయం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి మొదటి సారిగా మర్పల్లి మండలానికి వచ్చారు. కార్యక్రమంలో సహకార సంఘం సీఈఓ రవేందర్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డీనేటర్ రామేశ్వర్, వైస్ ఎంపీపీ అంజయ్యగౌడ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేశ్, టీఆర్ఎస్ నాయకులు అనంత్‌రెడ్డి, పాండురంగారెడ్డి, యాదయ్య, అబ్రహం, రవీందర్‌రెడ్డి, రాజిరెడ్డి, జాఫర్, మజార్ ఉన్నారు.

12
మన వికారాబాద్
సాక్షి వికారాబాద్
గురువారం | జనవరి | 4 | 2018

వెండితెర



హలో: ఏషియన్ శైలజ :
(వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
ఎంసీప : సినీమాక్స్
(వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
ఎంసీప :శాంత్‌మహల్
(తాండూరు)
11.00, 2.00, 6.00, 9.00



సూర్యాస్తమయం కనులవిందు

ధారూరు: ఆకాశంలో అస్తమిస్తున్న సమయంలో సూర్య భగవానుడు ఎర్రటి రూపం మేఘాలకు బాయ్ బాయ్ చెబుతూ మెల్లమెల్లగా జారుకుంటున్న దృశ్యం ధారూరులో చూపరులను ఆకట్టుకుంది. బుధవారం సాయంత్రం ధారూరులో ఈ దృశ్యం కనిపించింది.

న్యూస్ బాక్స్

'బీమా కోరేగావ్ ఘటన బాధాకరం'

అనంతగిరి: మహారాష్ట్రలోని భీమా కోరేగావ్‌లో బహుజనులు ఏర్పాటు చేసిన సంస్మరణ సభను అగ్రవర్ణాలు ధ్వంసం చేసి బహుజనులపై దాడులు చేయడం బాధాకరమని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది అంజయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ విజయవంతం కావడాన్ని జీర్ణించుకోలేని దుండగులు ఇలాంటి దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే దాడికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

విలీన గ్రామాల్లో ఆందోళన



మరికల్‌లో విద్యార్థుల మానవహారం

కుల్కచర్ల: తమ గ్రామాలను కుల్కచర్ల మండలంలోనే ఉంచాలని కోరుతూ 15 రోజులుగా ప్రజలు ఆందోళన చేస్తున్నారు. కుల్కచర్ల మండం నుంచి 5 గ్రామాలను విడదీసి మహబూబ్‌నగర్ జిల్లాలో కలపడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని మరికల్, మల్కా పూర్, కల్మన్‌కల్వ, కొత్తపల్లి, చాకల్‌పల్లి వాసులు చెప్పారు. ఈ మేరకు మరికల్ చౌరస్తలో మానవహారం నిర్వహి ంచారు. పాండురంగయ్య తదితరులు ఉన్నారు.

టీఆర్‌ఎస్ పాలనపై ప్రజల అసంతృప్తి



చీమలదరి గ్రామ పార్టీ కార్యవర్గం

మోమిన్‌పేట: టీఆర్‌ఎస్ పాలనపై ప్రజలు విరక్తి చెందారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని చీమలదరి, బాల్‌రెడ్డిగూడ గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సీఎం కేసీఆర్ విఫలమయ్యారని ఆరోపించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇంతవరకు ఏ ఒక్క గ్రామంలో నిర్మించిన దాఖలు లేవని ఆరోపించారు. మైనార్టీలు, ఎస్టీలకు ప్రత్యేకంగా 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానన్న హామీ నేటికి పత్తా లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తామన్న హామి ఇంతవరకు కార్యరూపం దాల్చడం లేదన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలను ఎప్పుడు వచ్చిన ఎదుర్కొనేలా ప్రతి గ్రామంలో కమిటీలను, బూత్ కమిటీలను వేస్తున్నట్లు తెలిపారు.

చీమలదరి గ్రామ కమిటీ

అధ్యక్షుడిగా చెన్నారెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షుడిగా నర్సిములు, బీసీ సెల్ అధ్యక్షుడిగా శివరాములు, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా సంతోశ్, రైతు కమిటీ అధ్యక్షుడిగా నర్సింహ్మారెడ్డిలను ఎన్నుకున్నారు.

బాల్‌రెడ్డిగూడ గ్రామకమిటీ కార్యవర్గం

అధ్యక్షుడిగా గోపాల్‌రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షుడిగా దేవేందర్‌రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడిగా రాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బందయ్య, యూత్ అధ్యక్షుడిగా ప్రతాప్‌రెడ్డి, రైతు కమిటీ అధ్యక్షుడిగా మల్లారెడ్డిలను ఎన్నుకున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి ప్రకటించారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ విడుదల



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సుజాత

బంట్వారం: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని ఎంపీపీ సుజాత తెలిపారు. మండల కేంద్రంలో పీఆర్‌టీయూ 2018 క్యాలెండర్‌ను బుధవారం ఆమె సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడుల్లో విద్య అందుతోందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కేజీటూపీజీ ఉచిత విద్య త్వరలోనే ప్రారంభిస్తుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, కనీస మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపైనే ఆధారపడి ఉందని బాధ్యతగా బోధన చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ చంద్రప్ప, సంఘం మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

సత్యనారాయణరెడ్డి



వికారాబాద్ మున్సిపల్ కమిషనర్

అంశం: స్వచ్ఛ సర్వేవేక్షన్

ప్రశ్న: స్వచ్ఛ సర్వేక్షన్ పనుల తనిఖీకి ఢిల్లీ బృందం ఎప్పుడు వస్తోంది?
జవాబు: 4వ తేదీన బుధవారం ఢిల్లీ బృందం వికారాబాద్‌కు వస్తోంది.
ప్రశ్న: ఆ బృందం వికారాబాద్‌లో పరిశీలించే అంశాలు ఏమిటి?
జవాబు: పలనా అని చెప్పలేం. వాళ్ల కార్యాచరణ వారికి ఉంటుంది.
ప్రశ్న: స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ఎన్ని రోజులుగా వికారాబాద్‌లో ప్రత్యేక కార్యచరణతో అమలు చేస్తున్నారు?
జవాబు: నెల రోజులుగా ప్రత్యేకంగా పనులు చేస్తున్నాం. మంచి ర్యాంకు పొందే అవకాశం ఉంది.
ప్రశ్న: ప్రత్యేకంగా ఎలాంటి పనులపై దృష్టి సారించారు?
జవాబు: పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాం. తడి, పొడిచెత్తను వేరు చేయడం, వర్మీ కంపోస్ట్ తయారు చేశాం.
ప్రశ్న: ఏయే విభాగం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు?
జవాబు: పారిశుద్ధ్య విభాగంతో పాటు కార్యాలయంలో పనిచేసే ఇతర సిబ్బందిని కూడా ఉపయోగించాం. సుమారు 200 మంది సిబ్బంది నెల రోజులుగా పని చేశారు.
ప్రశ్న: మంచి మార్కులు పొందడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు?
జవాబు: ఒక్కో వార్డుకు సుమారు 8 మంది సిబ్బందితో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి పనులు చేయించాం. ఒక్కొక్కరికి ఒక్కో పని అప్పగించాం.
ప్రశ్న: స్వచ్ఛ సర్వేక్షన్‌కు ప్రత్యేకంగా నిధులు ఏమైనా వచ్చాయా?
జవాబు: ఎలాంటి నిధులు రాలేదు. మున్సిపల్ నిధులతోనే కార్యక్రమాలు చేపట్టాం.
ప్రశ్న: ఢిల్లీ బృందం సంతృప్తి చెందే అవకాశం ఉందా?
జవాబు: మంచి మార్కులు పొందాలనే లక్ష్యంతో సిబ్బంది, పాలకవర్గ సభ్యులు, చైర్మన్ సహకారంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. దీనికి ఫలితం ఉండొచ్చు.

- వికారాబాద్ అర్బన్

విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలి



కోట్‌పల్లిలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



బంట్వారంలో విడుదల చేస్తున్న నాయకులు

బంట్వారం: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని తహసీల్దార్ బుచ్చయ్య తెలిపారు. బుధవారం కోట్‌పల్లి కేజీబీవీలో టీయూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆయన సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని స్పష్టం చేశారు. ఉద్యోగులు హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు విఠల్, సర్పంచ్ నిర్మల, ఎంఈఓ చంద్రప్ప, టీఆర్‌ఎస్ నాయకులు మల్లేశం, నాయకులు శ్రీనివాస్, ఆంజనేయులు, అర్చన, భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు.

బంట్వారంలో..

టీయూటీఎఫ్ క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుజాత, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, ఎంఈఓ చంద్రప్ప, సర్పంచ్ చంద్రకళ, ఎంపీటీసీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు విఠల్, మండల అధ్యక్షుడు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అనంతగిరి: గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ప్రేమ్‌చంద్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం వికారాబాద్ సీఐటీయూ కార్యాలయంలో జిల్లా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 500 జనాభా కలిగి ఉన్న తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘురాం రాథోడ్, రాష్ట్ర యువసేన అధ్యక్షుడు సుభాష్ నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్‌నాయక్, జిల్లా ఇంచార్జి ప్రతాప్‌సింగ్, జిల్లా అధ్యక్షుడు శంకర్, రవీనాయక్, పరుశురాం నాయక్, విజయ్‌నాయక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.